**సచివాలయం, జనవరి5, ప్రభాతవార్త:** పరిపాలనా రాజధాని విశాఖ కేంద్రంగా చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం సన్నాహాలు కొనసాగిస్తుందని తేటతెల్లమవుతుంది. బడ్జెట్ సమావేశాలు అనంతరం ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి విశాఖ నుంచి పరిపాలన కొనసాగిస్తారని ఉత్తరాంధ్ర మంత్రులు బొత్స సత్యనారాయణ, గుడివాడ అమర్‌నాథ్ ఇప్పటికే స్పష్టం చేస్తున్నారు. ఈ విషయంపై రాష్ట్ర ఉన్నతాధికారులకు ఏర్పాటు చేయనున్నట్టు సూచనలు చేస్తున్నట్టు ప్రభుత్వ పెద్దల ద్వారా సమాచారం. గత మూడేళ్లుగా ఏకైక రాజధానిగా అమరావతినే కొనసాగించాలని ప్రభుత్వ తీరుకు వ్యతిరేకంగా రాజధాని రైతులు ధర్నాలు, దీక్షలు చేస్తున్నారు. ఇదే సందర్భంలో రాష్ట్ర ప్రభుత్వం కూడా అన్ని ప్రాంతాల అభివృద్ధి సమానంగా జరగాలంటే మూడు రాజధానులు ఏర్పాటు చేయాల్సిందేనని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. గతంలో ఒకే రాజధానిగా హైదరాబాదును అభివృద్ధి చేయడం ప్రభుత్వం ఎంతో ఆర్థిక నష్టాన్ని మూటగట్టుకుందని ఇలాంటి సందర్భాల్లో వ్యతిరేకించడం ప్రతిపక్షాల తీరు సరికాదని అన్నారు. అన్ని ప్రాంతాలు అభివృద్ధే ధ్యేయంగా అమరావతిని శాసన రాజధానిగా విశాఖను పరిపాలన రాజధానిగా కర్నూలును న్యాయ రాజధానిగా అభివృద్ధి చేయడం ద్వారా అన్ని ప్రాంతాలకు న్యాయం జరుగుతుందని వైఎస్సార్సీ ప్రభుత్వం స్పష్టం చేస్తుంది. దీనికి సంబంధించి ఉన్న సాంకేతిక ఇబ్బందులను తొలగించుకుని పరిపాలన కొనసాగించేందుకు రాష్ట్ర ప్రభుత్వం కూడా మూడేళ్లుగా ప్రయత్నిస్తుంది.
గతంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఒక ప్రాంతానికే అభివృద్ధి కట్టబెట్టాలని ప్రయత్నించినందునే అన్ని ప్రాంతాల ప్రజలు తిరస్కరించారని ఆ కారణంగానే మూడు రాజధానులపై అధికార వైఎస్సార్సీ ప్రభుత్వం ముందుకెళ్లాలని నిర్ణయించుకుందని ప్రభుత్వంలోని ముఖ్య సలహాదారులు పలుమార్లు స్పష్టం చేశారు. అయితే రాష్ట్ర పరిపాలనా విభాగంలోని అధికారులు రానున్న బడ్జెట్ సమావేశాల అనంతరం విశాఖకు వెళ్లాలంటే అన్ని శాఖలకు సాధ్యం కాదనేది స్పష్టంతా తెలుస్తున్నప్పటికీ ప్రస్తుతానికి సీఎం క్యాంపు కార్యాలయాన్ని మాత్రమే తరలించనున్నట్టు సమాచారం.

# జిల్లా అభివృద్ధిపై అనంత వెంకటరెడ్డి ముద్ర ప్రత్యేకమైనది

## సాగునీటి సాధనకు చేసిన కృషి మరువలేనిది
## సీమనేత ఆశయాలను కొనసాగిస్తాం
## ఘనంగా అనంత వెంకటరెడ్డి 23వ వర్ధంతి

**అనంతపురం, జనవరి 5 ప్రభాతవార్త బ్యూరో:** అనంతపురం జిల్లా సమగ్రాభివృద్ధిలో దివంగత నేత అనంత వెంకటరెడ్డి చెరగనిముద్ర వేశారని పలువురు నేతలు కొనియాడారు. దివంగత నాయకుడు అనంత వెంకటరెడ్డి 23వ వర్ధంతిని పురస్కరించుకుని నగరంలోని ప్రభుత్వ ఆసుపత్రి వద్ద ఉన్న అనంత వెంకటరెడ్డి విగ్రహానికి, రోటరీ పురం వద్ద ఉన్న అనంత వెంకటరెడ్డి ఘాట్ వద్ద పలువురు ప్రజా ప్రతినిధులు ఘన నివాళులు అర్పించారు. నగరంలోని అనంత వెంకటరెడ్డి విగ్రహం వద్ద పార్లమెంట్ సభ్యులు తలారి రంగయ్య, గోరంట్ల మాధవ్, అనంత వెంకటరెడ్డి తనయుడు అర్బన్ ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి, రాప్తాడు, తాడిపత్రి ఎమ్మెల్యేలు తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి, పెద్దారెడ్డి, జడ్పి చైర్మన్ బోయ గిరిజమ్మ, ఎడిసిసి బ్యాంకు చైర్మన్ లిఖిత, నగర మేయర్ వసీం, వైసీపీ జిల్లా అధ్యక్షులు పైలా నరసింహయ్య పలువురు నేతలు నివాళులు అర్పించారు. అదే విధంగా రోటరీ పురం వద్ద ఉన్న అనంత వెంకటరెడ్డి ఘాట్ వద్ద శాసనసభ్యులు కేతిరెడ్డి పెద్దారెడ్డి, అనంత వెంకటరామిరెడ్డి కుటుంబీకులతోపాటు అనంతపురం నగరంతోపాటు పలు ప్రాంతాల నుంచి విచ్చేసిన అనంత వెంకటరెడ్డి శ్రేయోభిలాషులు, బంధు మిత్రులు తరలివచ్చి నివాళులు అర్పించారు.
అర్బన్ ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి మాట్లాడుతూ.. దివంగత నేత అనంత వెంకటరెడ్డి తనయుడు కావడం తన అదృష్టంగా భావిస్తున్నానన్నారు. జిల్లాలో సాగునీటి రంగ అభివృద్ధికి తన తండ్రి చేసిన సేవలను గుర్తించి దివంగత నేత వైఎస్ఆర్ హంద్రీనీవా సుజల స్రవంతి పథకానికి అనంత వెంకటరెడ్డి హంద్రీనీవా సుజల స్రవంతి పథకంగా నామకరణం చేశారని, అయితే మహానేత వైఎస్ఆర్ మరణానంతరం అనంతరం అధికారంలోకి వచ్చిన టిడిపి నేతలు కుట్రతో హంద్రీనీవా పథకానికి తమ తండ్రి పేరును తొలగించారన్నారు. అయితే ముఖ్య మంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అధికారంలోకి రాగానే తిరగి ఆ పథకానికి అనంత వెంకటరామిరెడ్డి హంద్రీనీవా సుజల స్రవంతి పథకంగా మార్పు చేస్తూ జీవో జారీ చేశారన్నారు. ఎంపి తలారి రంగయ్య మాట్లాడుతూ.. రాయలసీమలో ఎమ్మెల్యే, ఎంపి, ఎమ్మెల్సీగా మూడు పదవులు నిర్వహించిన ఏకైక నాయకుడు దివంగత నేత అనంత వెంకరెడ్డి మాత్రమే అన్నారు. ఎంపి గోరంట్ల మాధవ్ మాట్లాడుతూ.. దివంగత నేత అనంత వెంకటరెడ్డి రాజకీయ జీవితంలో కొనసాగుతున్న సమయంలో జిల్లాలో ఫ్యాక్షన్ తీవ్రత అధికంగా ఉండేదన్నారు. అయినప్పటికీ ఫ్యాక్షన్ రాజకీయాలు చేయకుండా నేరచరిత్రను ప్రోత్సహించకుండా దివంగత నేత అనంత వెంకటరెడ్డి శాంతి స్థాపన దిశగా రాజకీయాలు చేశారన్నారు. రాప్తాడు ఎమ్మెల్యే ప్రకాష్‌రెడ్డి మాట్లాడుతూ.. దివంగత నేత అనంత వెంకటరెడ్డి తమ కుటుంబానికి ఎంతో ఆప్తులని గుర్తు చేశారు. హంద్రీ నీవా సాధనలో ఆయన చేసిన కృషి మరువలేనిదన్నారు. వివాదాలకు దూరంగా ఉంటూ రాజకీయాలుచేశారని, జిల్లాకు పెద్ద మనిషిగా అనంత వెంకటరెడ్డి కొనసాగారని కొనియాడారు. డిప్యూటీ మేయర్లు కొగటం విజయభాస్కం రెడ్డి, వాసంతి సాహిత్య, మార్కెట్‌యార్డు చైర్మన్ ఎకెఎస్ ఫయాజ్‌తోపాటు పలువురు వైకాపా సీనియర్ నేతలు, కార్పోరేటర్లు, వివిధ కార్పొరేషన్ల డైరెక్టర్లు పాల్గొని వెంకటరెడ్డి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.



# చీకటి జీవో నెంబర్ 1 రద్దు చేయాలి

### ఇండియన్ ప్రజా కాంగ్రెస్ పార్టీ జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి ఎం మారెప్ప

**విజయవాడ, జనవరి 5, ప్రభాతవార్త :** ఇండియన్ ప్రజా కాంగ్రెస్ పార్టీ జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి ఎం మారెప్ప విజయవాడ ప్రెస్ క్లబ్‌లో గురువారం జరిగిన రాష్ట్ర స్థాయి సమావేశంలో మాట్లాడుతూ ఈవిఎంని వెంటనే రద్దు చేయాలని, ఏ రాజకీయ పార్టీ ఎదగనివ్వకుండా తీసుకొచ్చిన చీకటి జీవో నెంబర్ రద్దు చేయాలని లేని పక్షంలో చంద్రబాబుని, పవన్ కళ్యాణ్‌ని, కమ్యూనిస్టుల్ని, కాంగ్రెస్ పార్టీని కలుపుకొని రాష్ట్రంలో పెద్ద ఎత్తున కార్యచరణ రూపొందిస్తామని అన్నారు. అనంతరం పార్టీ రాష్ట్ర అద్యక్షులు దేవరపల్లి మహేష్ మాట్లాడుతూ రాష్ట్రంలో దళితులు, గిరిజనులు, బిసిలు, అల్పసంఖ్యాకులైన మైనారిటీలు అన్ని రంగాల్లో అణచివేయబడి తరతరాల నుండి వివక్షతకు గురవుతున్నారని ఫిబ్రవరి 14న కాంగ్రెస్ వాదులైన సోషలిస్టు మేదావులతో రాష్ట్ర సదస్సు నిర్వహిస్తున్నామని తెలిపారు. మారిలో అణగారిన ప్రజలతో బహిరంగ సభ నిర్వహిస్తున్నామని, రాబోయే 2024 ఎన్నికల్లో అన్ని రాజకీయ పార్టీలతో పోటీ చేస్తామని తెలిపారు.
ఏ పార్టీతో మద్దతు సాగుతామో త్వరలో విజయవాడలో జరుగనున్న ఐపిసి బహిరంగ సభలో తెలియచేస్తామన్నారు. అనంతరం పార్టీలో పలువురు వ్యక్తులు ప్రసంగిస్తూ మహిళలకు డాక్టర్ బిఆర్ అంబేద్కర్ రాజ్యాంగం ద్వారా కల్పించిన హక్కులను వెంటనే అమలు చేయాలని, వ్యవసాయ కూలీలు, కార్మికులు రైతులు చట్టసభల్లో ప్రవేశించాలని, భూస్వామి కులాలైన ధనవంతుల పిల్లలు రాజ్యమేలుతున్నారని వీరికి కార్పోరేట్ వ్యక్తులు అండగా నిలుస్తున్నారన్నారు. అణగారిన కులాలు అభివృద్ధి చెందాలంటే ప్రభుత్వ సంస్థలతో పాటు ప్రైయివేటు సంస్థలలో కూడా రిజర్వేషన్లు కల్పించాలన్నారు.

## బిల్డింగ్‌పై నుంచి దూకి జెఎన్‌టియు విద్యార్థి ఆత్మహత్య

**అనంతపురం, జనవరి 5 ప్రభాతవార్త బ్యూరో :** జెఎన్‌టియులో ఇసిఇ చదువుతున్న విద్యార్థి నందారెడ్డి కళాశాల హాస్టల్ భవనం పై నుంచి దూకి ఆత్మహత్యకు పాల్పడ్డారు. కళాశాల సిబ్బంది పోలీసులు తెలిపిన వివరాల మేరకు జెఎన్‌టియు కళాశాలలో ఇసిఇ చదువుతున్న నందారెడ్డి జెఎన్‌టియు ప్రాంగణంలోని కళాశాల హాస్టల్‌లో ఉంటున్నాడు.
బుధవారం రాత్రి స్నేహితులతో గడిపిన నందారెడ్డి గురువారం తెల్లవారు జామున తోటి విద్యార్థికి బై అంటే మెసేజ్ పంపించి తెల్లవారు జామున 5 గంటల ప్రాంతంలో బిల్డింగ్‌పై నుంచి దూకి ఆత్మహత్యకు పాల్పడ్డాడు. కొద్ది సేపటి తర్వాత గుర్తించిన విద్యార్థులు, హాస్టల్ సిబ్బంది కళాశాల సిబ్బందితోపాటు పోలీసులకు సమాచారం అందించారు.
కళాశాలకు చేరుకున్న పోలీసులు వివరాలు సేకరించి శవాన్ని పోస్టు మార్టం నిమిత్తం ప్రభుత్వాసుపత్రికి తరలించి మృతుని కుటుంబ సభ్యులకు సమాచారం అందించారు. తండ్రి రమణారెడ్డి తమ కుమారుడు ఎందుకు ఆత్మహత్య చేసుకున్నాడో తమకు తెలియదని మీరే విచారణ చేయించి వాస్తవాలు వెల్లడించాలని ఫిర్యాదు చేసినట్లు సిఐ రవిశంకర్‌రెడ్డి పేర్కొన్నారు. కాగా విద్యలో మంచి మెరిట్ విద్యార్థి అయిన నందారెడ్డి మరణం బాధాకరమని ప్రిన్సిపాల్ సుజాత పేర్కొన్నారు. విద్యార్థి మృతితో జెఎన్‌టియులో విషాధ ఛాయలు నెలకొన్నాయి.

## వైఎస్సార్సీ సోషల్‌మీడియా సహ సమన్వయకర్తగా సజ్జల భార్గవ్‌రెడ్డి

**విజయవాడ,జనవరి5,ప్రభాతవార్తప్రతినిధి:** వైఎస్సాఆర్ కాంగ్రెస్ పలు పార్టీ పదవుల్లో కొత్త వారిని నియమించింది. వైఎస్సార్సీ సోషల్ మీడియా సహ సమన్వయకర్తగా సజ్జల భార్గవ్‌రెడ్డి నియమితులయ్యారు.ఆయన ప్రభుత్వ సలహాదారులు సజ్జల రామకృష్ణారెడ్డి కుమారుడు. తాడేపల్లిలోని వైఎస్సార్సీ పార్టీ కార్యాలయ ఇన్‌చార్జి బాధ్యతలను పార్టీ ఎంఎల్‌సీ లేళ్ళ అప్పిరెడ్డికి అప్పగించారు.ఎన్టీఆర్ జిల్లా వైకాంగ్రెస్ పార్టీ యువజన విభాగం అధ్యక్షుడుగా కొరివి చైతన్యను నియమించారు. ఇదే విధంగా పలు అనుబంధ విభాగాలకు అధ్యక్షులను నియమించింది. ఈ వివరాలు పూర్తి వెల్లడించాల్సి వుంది.రాష్ట్ర పార్టీ కార్యవర్గంలో పలువురికి బాధ్యతలను అప్పగించే దిశలో ఆ పార్టీ అధిష్టానం చర్యలు ప్రారంభించింది.

# పెరుగుతున్న ముక్కంటీశుని ఆదాయం



హుండీలనులెక్కిస్తున్న దృశ్యం

**శ్రీకాళహస్తి, జనవరి 5 ప్రభాతవార్త:** తిరుపతిజిల్లా శ్రీకాళహస్తీశ్వరాలయంలో యువ నాయకత్వంలో పలు సంస్కరణలు, మార్పులు చేర్పులు, అభివృద్ధి కలగలిపి ముక్కంటీశుని ఆదాయాలు గణనీయంగా పెరుగుతుంది. ఓ వైపు దళారులు తమ జేబులు నింపుకుంది పోగా స్వామి వారి ఆదాయాలు, హుండీ ఆదాయాలు బాగా పెగుతున్నాయి. ఏడాది క్రితం హుండీలు లెక్కిస్తే నెలకు రూ.కోటి లోపల వచ్చేది. అంటే రోజుకు సరాసరి రూ.3లక్షలు హుండీల ద్వారా వచ్చేది. అలాంటిది ప్రస్తుతం ఈ ఆదాయాలు గణనీయంగా పెరిగాయి.గురువారం 21 రోజుల రాబడిని లెక్కించగా రూ.1.98 కోట్లు వచ్చింది అంటే రోజుకు రూ.6లక్షలు వచ్చింది. అంటే ఏడాదిలో ముక్కంటీశుని హుండీ రాబడి రెట్టింపు అయ్యింది.అంతేకాక హుండీల్లో విదేశీ కరెన్సీ కూడా గణనీయంగ వచ్చింది. అంటే విదేశీ భక్తులు కూడా స్వామి అమ్మవార్ల సేవలో పాల్గొంటున్నారు. యుయస్‌ఐకు చెందదిన 63, సింగపూర్‌కు సంబందించిన 119,మలేషియాకు సంబంధించి 20 ఓమాన్‌కు సంబంధించిన 15 కరెన్సీ నోట్లు వచ్చాయి.

**సంస్కరణలు సత్ఫలితాలు:**
శ్రీకాళహస్తీశ్వరాలయానికి సంబందించి గతమార్చి 1న ప్రభుత్వం, స్థానిక శాసనసభ్యుడు బియ్యపు మధుసూధనరెడ్డి చొరవతో యువకుడైన అంజూరు తారక శ్రీనివాసులును ధర్మకర్తల మండలి చైర్మెన్‌గా నామినేట్ చేసారు. ధార్మికత పట్ల ప్రవేశం, ఆలయానికి సంబంధించి అవగాహన, భక్తి భావం కల్గిన శ్రీనివాసులు తాము బాధ్యతలు చేపట్టిన శివరాత్రిని విజయవంతంగా మిగిలిన ఉత్సవాలను నిర్వహించారు. తరువాత మాస్టర్‌ప్లాన్‌కు సంబంధించి వివాదంలో ఉన్న భవన యజమానులతో చర్చించి అడ్డుగా ఉన్న భవనాలను తొలగింపజేసారు. ఇక ఆలయం దళారుల అడ్డాగా మారటంతో సాహసించి అడ్డుకట్ట వేయటానికి పూను కున్నారు. ఇక భక్తులను నిలువు దోపిడికి గురి చేస్తున్న కల్తి నేయి దీపాల వ్యాపారాలపై అలాగే భక్తులను అడ్డగించి అనవసరమైన పూజా సామగ్రి విక్రయిస్తున్న వ్యాపారుల ఆటకట్టించారు. అంతేకాక విఐపిల ముసుగులో సాగుతున్నా శివయ్యకు శఠగోపం పెట్టె విధానాలకు స్వస్తి పలకటానికి విఐపిలతో పాటు ఎవరు వచ్చినా 'తప్పని సరి టిక్కెట్లు కొనుగోలు' నిబంధనను తీసుకొచ్చారు. అలాగే తట్టల వివాదాలతో ఆలయానికి చెడ్డపేరు వస్తుందని రాహుఃకేతుదోష నివారణ పూజల మందిరాల్లో 'సంభావనల అక్రమ వసూళ్లకు' బ్రేక్ వేసారు.సిసి కెమెరాలను ఏర్పాటు చేసుకొని సంస్కరించారు. ఇలా ఎన్నో సంస్కరణలతో శివయ్య రాబడిని పెంచుటకు చైర్మెన్ శ్రీనివాసులు శాసనసభ్యుని సహాకారంతో చర్యలు చేపట్టారు. అయితే గత నెల దేవాదాయశాఖ ఓ ఉత్తర్వులు జారి చేస్తూ ఆలయంలో ప్రోటోకాల్ విఐపి తప్ప వారితో ఎవ్వరు వచ్చినా టిక్కెట్లు కొనాల్సిందేనని ఆయా శాఖలు ఈ మేరకు స్పందించాలని అధికా రికంగా ఆదేశించింది. దాంతో బాగా కట్టడి చేసారు. అన్ సిజన్‌లో 21 రోజులకు శివయ్య హుండీ ఆదాయం రూ.1కోటి 98 లక్షల 43వేల,982లు వచ్చింది. బంగారం ఆభరణా ద్వారా మొక్కుబడి చెల్లించిన వారు 0.305.800 గ్రాములు, వెండి నాగపడగల రూపంలో 338.490 గ్రాములు వచ్చింది.

**ఇఓ సహకారం:**
శ్రీకాళహస్తీశ్వరాలయంలో యువపాలకమండలి చైర్మెన్ అంజూరు తారక శ్రీనివాసులు, శాసన సభ్యుడు బియ్యపు మధుసూధనరెడ్డి చేపట్టే సంస్కరణల అమలులో ఆర్‌జెసి వికె సాగర్‌బాబు సహాకరించారు. వారి సంస్కరణలను అమలు చేయటంలో కాదు, కూడదని అమలు చేసారు. సత్ఫలితాలను సాధించారు. అంతేకాక ఇక్కడి ఆలయానికి విరాళాలు కూడా గణనీయంగా పెరిగాయి. కారణం వచ్చిన అతిధులను చైర్మెన్, ఇఓ రిసీవ్‌చేసుకుంటున్న తీరుతో గతంలో ఆలయా నికి ఎన్నడూ లేని విధంగా విరాళాలు వస్తున్నాయి. శివయ్యఆదాయాలు పెరుగుతున్నాయి.

# కరోనాతో ప్రాణాలు కోల్పోయిన పోలీసు కుటుంబాలకు ఆర్థిక చేయూత

## రూ.5.79 కోట్లు చెక్కు అందజేయనున్న మ్యాన్‌కైండ్ ఫార్మా



బాధిత కుటుంబాలకు చెక్కు అందజేస్తున్న ఫార్మా సంస్థ ప్రతినిధులు, డిజిపి రాజేంద్రనాథ్ రెడ్డి

**సచివాలయం, జనవరి5, ప్రభాతవార్త:** కరోనా సమయంలో విధుల్లో భాగంగా ప్రాణాలో కోల్పోయిన పోలీసు కుటుంబాలకు ప్రముఖ ఫార్మా కంపెనీ ఆర్థికంగా ఆదుకునేందుకు ముందుకు వచ్చింది. ఇందులో భాగంగా గురువారం రాష్ట్ర డీజీపీ రాజేంద్రనాథ్ రెడ్డిని కలిసి రూ.5.79 కోట్లు అందింస్తామని హామీ ఇచ్చారు. మొత్తం 216 మంది ప్రాణాలు కోల్పోగా 21 మంది పోలీసు కుటుంబాలకు రూ.63 లక్షల చెక్కును అందజేశారు. ఈ కార్యక్రమంలో మ్యాన్‌కైండ్ ఫార్మా జెఎం ముని కృష్ణ, మ్యానేజర్ గఫూర్ తదితరులు పాల్గొన్నారు.

వార్త

మానవత్వాన్ని మించిన దైవత్వం భూమి మీదనే లేదు.

-లాండర్

# పశుప్రవృత్తికి పగ్గాలెప్పుడు?

భారతదేశం అంటే సంస్కృతీసంప్రదాయాలకు పుట్టినిల్లుగా పదేపదే ఎంతో గొప్పగా చెప్పుకుంటాం. కాని సమాజంలో పూజనీయులైన మహిళ ధన,ప్రాణ రక్షణ విషయంలో చెప్పుకోదగిన గౌరవ మర్యాదలతో ప్రవర్తించలేకపోతున్నాం. చట్టసభల్లో బిల్లును ఏనాడో అటకెక్కించారు. రేపు, మాపు అంటూ కాలం గడుపుతున్నారు. మహిళా సంక్షేమం, రక్షణ విషయంలో పెద్దపెద్ద ఉపన్యాసాలు ఇచ్చే పెద్దలే మహిళా బిల్లుకు మోకాలొడ్డుతున్నారనేది కాదనలేని వాస్తవం. అంతేకాదు రానురాను మహిళల పట్ల వ్యవహరిస్తున్న తీరులో కానీ, రక్షణ విషయంలో కానీ విఫలమవుతున్నారేమోననిపిస్తున్నది. జరిగిన, జరుగుతున్న సంఘటనలు దీనికి బలం చేకూరుస్తున్నాయి. చట్టం తనపని తాను చేసుకుపోతుందని పాలకులు ఎంతగా చెప్తున్నారో అంతకు రెట్టింపుస్థాయిలో మహిళలపై నేరాలు పెరిగిపోతున్నాయి.వాస్తవంగా చదువుసంధ్యలు పెరిగే కొద్దీ,విజ్ఞానం ఆర్జించే కొద్దీ మనుషుల ప్రవర్తనలో మార్పులు రావాలి. సంస్కారం, సభ్యతలు మరింతగా పెరగాలి. దురదృష్టవశాత్తు అందుకు విరుద్ధంగా తిరోగమిస్తున్నామేమోననిపిస్తున్నది. ఉన్నత చదువులు అభ్యసించిన కొందరు ప్రవర్తిస్తున్న తీరు సభ్యసమాజం తలవంచుకునేలా చేస్తున్నది. ఇటీవల ఎయిర్ ఇండియాలో చోటుచేసుకున్న దారుణసంఘటన అందరిని విస్తుపోయేలా చేస్తున్నది. వందలమంది ప్రయాణిస్తున్న విమానంలో అమానవీయ సంఘటన చోటు చేసుకోవడం అత్యంత దురదృష్టకరం. ఒక మహిళపై పురుష ప్రయాణికుడు మద్యం మత్తులో కన్నుమిన్నుకానక తన ప్రైవేట్ భాగాలను ప్రదర్శిస్తూ మూత్రవిసర్జన చేశాడు. ఈ దారుణ సంఘటన గత యేడాది నవంబరు 26న న్యూయార్క్ నుంచి ఢిల్లీకి వస్తున్న విమానంలో బిజినెస్ తరగతిలోనే జరిగింది. భోజనం తర్వాత మద్యంమత్తులో ఉన్న ఆవ్యక్తి ఆ మహిళ వద్దకు వచ్చి ఆమెపై మూత్రవిసర్జన చేశాడు. మరో ప్రయాణికుడు వచ్చి దబాయించేవరకు అక్కడే నిలబడ్డాడు. ఆ తర్వాత కానీ కదలలేదు. మహిళ ఫిర్యాదు చేసినా ఆతనిపై విమాన సిబ్బంది ఎలాంటి చర్యలు తీసుకోకపోవడం మరొక విచిత్రం. ఆ తర్వాత ఆ మహిళ టాటాగ్రూప్ ఛైర్మన్‌కు లేఖ రాయడంతో విషయం వెలుగులోకి వచ్చింది. ఎట్టకేలకు ముప్పైరోజుల పాటు ఆ వ్యక్తిని తమ విమానంలో ప్రయాణించకుండా నిషేధిస్తున్నట్లు ఎయిర్ ఇండియా బుధవారం ప్రకటించింది. తనకు ఎదురైన బాధాకరమైన ఈ పరిస్థితి పట్ల సిబ్బంది సానుకూలంగా స్పందించలేదని వారిని పదేపదే అభ్యర్థించాల్సివచ్చిందని ఆ మహిళ ఆవేదన వ్యక్తం చేసింది. ఇంత దురాగతానికి పాల్పడిన ఆ వ్యక్తిపై ఎయిర్ ఇండియా చట్టపరమైన చర్యలు తీసుకోకపోవడం పలు విమర్శలకు గురవుతున్నది. ఇక మొన్నఢిల్లీలో అంజలి అనే యువతిని కారుతో ఢీకొట్టి పన్నెండు కిలోమీటర్ల వరకు ఈడ్చుకువెళ్లిన సంఘటనలో విస్తుపోయే విషయాలు వెలుగులోకి వస్తున్నాయి. ఆమె శరీర భాగాలు ఒక్కొక్కటి విడిపోయి రోడ్డుపై పడినట్లు దర్యాప్తు అధికారులు చెబుతున్నారు. తలలో నుంచి మెదడు కూడా రోడ్డుపై పడిపోయినట్లు దర్యాప్తులో బయటపడింది. ఈ కేసును కేంద్రం తీవ్రంగా పరిగణించింది. ఇక ఈ సంఘటన మరువకముందే అలాంటికేసు ఉత్తరప్రదేశ్‌లో వెలుగు చూసింది. వేగంగా వచ్చిన కారు ఒక విద్యార్థిని ఢీకొట్టి రెండువందల మీటర్లకుపైగా ఈడ్చుకు వెళ్లినట్లు పోలీసులు వెల్లడించారు. ఈ సంఘటన జనవరి ఒకటో తేదీన జరిగినా ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. ఆ విద్యార్థిని కంప్యూటర్ క్లాసుకు వెళ్లి సైకిల్‌పై వస్తుండగా కారు ఆమెను ఢీకొట్టింది. అనంతరం ఆ కారు టైర్లో చిక్కుకున్న విద్యార్థినిని అంత దూరం ఈడ్చుకువెళ్లినట్లు దర్యాప్తు అధికారులు చెబుతున్నారు. ప్రమాదంలో బాలికకు ఒక చేయి,కాలు విరిగిపోగా, ముఖం,చాతి భాగాల్లో గాయాలయ్యాయి. నిందితుల కోసం పోలీసులు గాలిస్తున్నారు. ఇక మహిళలపై జరుగుతున్న వేధింపులు, అత్యాచారాలకు అంతేలేకుండాపోతున్నది.బయటకు చెప్పుకోలేక, పోలీసుస్టేషన్ గడప ఎక్కలేక తమలో తాము కృంగిపోయి ఆత్మహత్యలు చేసుకుంటున్న సంఘటనలు అన్నీ ఇన్నీకావు. కుల,మత,వర్గాలకు అతీతంగా సమాజాన్ని తీర్చిదిద్దే ప్రయత్నం జరుగుతుంటే మరొకపక్క మూర్తీభవించిన మూఢనమ్మకాలు కులవ్యవస్థపై ఉన్న భ్రమతో నేటికీ కన్నతల్లిదండ్రులే హత్యలకు పాల్పడుతున్నారంటే ఏమనుకోవాలి? తమ కుమార్తెను తమ అభీష్టానికి వ్యతిరేకంగా పెళ్లి చేసుకున్నాడనే కోపంతో ఆ యువకుని ఇంటికే ఏకంగా నిప్పుపెట్టిన సంఘటన తాజాగా విన్న కరీంనగర్ జిల్లాలో చోటు చేసుకున్నది. చాలా వరకు వేధింపులు పోలీసు రికార్డుల్లోకి ఎక్కేఅవకాశం తక్కువ. ఏ యువతి తాను వేధింపులకు గురవుతున్నానని పోలీసు స్టేషన్ మెట్లెక్కి ఫిర్యాదు చేయడానికి సాహసించడం లేదు. అంతెందుకు విమానంలో అంత దారుణ అవమానానికి గురైన ఆ మహిళ కూడా పోలీసులకు ఫిర్యాదు చేయలేదంటే ఏ స్థాయిలో ఉందో అర్థం చేసుకోవచ్చు. పోలీసులు వేసే సవాలక్ష ప్రశ్నలకు జవాబుచెప్పడం సాక్ష్యాధారాలతో రుజువు చేయడం అయ్యేపనికాదు. గత్యంతరం లేని పరిస్థితుల్లో పోలీసులను ఆశ్రయిస్తున్నారు. అందుకే అవి వెలుగుచూడడం లేదు. ఎయిర్ ఇండియాలో జరిగిన విమాన సంఘటనలో కూడా ఆమె ఉత్తరం రాసింది కాబట్టి వెలుగుచూసింది. భారత్‌లోనే కాదు ప్రపంచవ్యాప్తంగా మహిళలపై హింసకు చరమగీతం పాడాలనే ఉద్దేశంతో ఎంతో కృషి జరుగుతున్నది.అన్ని దేశాలు ఎన్నో చట్టాలుచేశాయి. ఎన్నో పథకాలు ప్రవేశపెట్టాయి. కానీ ఫలితం ఉండడం లేదు. ఇప్పటికైనా కేంద్ర,రాష్ట్ర పాలకులు చట్టాలు చేసి చేతులు దులుపుకోకుండా ఆచరణకు త్రికరణశుద్ధిగా ప్రయత్నించాలి.అప్పుడే ఈ పశుప్రవృత్తికి పగ్గాలు వేయగలుగుతాం.

మాటల ద్వారా నీ శత్రువుని మిత్రునిగా మార్చుకోలేకపోవచ్చు. కానీ మిత్రుడిని శత్రువుగా మార్చుకోవచ్చు.



బెంజమిన్ ఫ్రాంక్లిన్

మానవత్వమే మానవుని అసలైన మతం. దయగల హృదయమే భగవన్నిలయం.



స్వామి వివేకానంద

## ప్రజావాక్కు

### గణితం తప్పనిసరి

భారతీయ మూలాలున్న బ్రిటన్ ప్రధాని రిషి సునాక్ నూతన సంవత్సరం సందర్భంగా ఆ దేశ ప్రజలను ఉద్దేశించి చేయనున్న తొలిప్రసంగానికి సంబంధించి కొన్నివివరాలు బయటకు వచ్చినట్లు తెలుస్తోంది. ఇందులో 18 ఏళ్ల వయస్సు వరకు విద్యార్థులు గణితాన్ని చదవడం బ్రిటన్‌లో తప్పనిసరి చేసే అవకాశాలున్నట్లు సమాచారం.విద్యావ్యవస్థకు గణితమే మూలస్తంభం.అన్ని సబ్జెక్టులు గణితంతో అనుసంధానించబడి ఉన్నాయి.ప్రస్తుతం ప్రపంచంలోని ప్రతిఉద్యోగం డాటా అనలిటిక్స్, స్టాటిస్టిక్స్‌తో ముడిపడి ఉన్నాయి. అలాంటి స్కిల్స్‌లేని విద్యార్థులు ప్రస్తుత పరిస్థితుల్లో ప్రపంచంతో పోటీపడలేరనడం వాస్తవం. సాంకేతికత దినదినాభివృద్ధి చెందుతున్న ప్రస్తుత పరిస్థితుల్లో గణితం అత్యంత కీలకమైంది. బ్రిటన్‌లో ఏర్పడిన దీర్ఘకాల సమస్యలకు పరిష్కారాలు వెతుకుతున్న రిషి సునాక్ అభినందనీయులు.

-చల్లా చంద్రశేఖర్‌రెడ్డి, కలువాయి, నెల్లూరుజిల్లా

### దేశభక్తి ఏ ఒక్కరి సొత్తుకాదు

కాంగ్రెస్, కమ్యూనిస్టు పార్టీల్లో ఎంతో మంది దేశభక్తులు ఉన్నారు.దేశ స్వాతంత్య్రం కోసం పోరాటాలు చేసిన వారు దేశంకోసం ప్రాణాలు అర్పించినవారు ఆపార్టీల్లో ఉన్నారు. ఈ పార్టీలకి చెందిన వారిని బిజెపి వాళ్లు దేశద్రోహులు అంటున్నారు.వారేంమాట్లాడినా ఏంచేసినా వక్రీకరిస్తున్నారు, తప్పుపడుతున్నారు. తమకు వ్యతిరేకంగా ఉన్నారనే కారణంతోవారిని దేశద్రోహులుగా జమకడుతున్నారు. కాంగ్రెస్, కమ్యూనిస్టులు, బిజెపిని వ్యతిరేకిస్తున్న ఇతర పార్టీలవారు దేశద్రోహులుకారు. వారిదేశభక్తిని శంకించడం కరెక్టుకాదు. దేశభక్తి ఏ ఒక్కరి సొత్తుకాదు.

-ఎం.శ్రీనివాస్, హైదరాబాద్

### లాయర్ ఫీజు బకాయిల మాటేమిటి?

కోర్టుకెళ్లిన కేసుల్లో బిల్లుల బకాయిల వివరాలు తెలపాలని ఆర్థికశాఖ స్పెషల్ చీఫ్‌సెక్రటరీ రావత్ వివిధశాఖల అధిపతులను కోరారు. ఆపైన చెల్లింపులపై కోర్టు ధిక్కార పిటిషన్లు ఎన్నో కూడా తెలపాలని కోరారు. నిజానికి అన్ని శాఖల్లోని బకాయిలు లక్ష కోట్లపైమాటే. కోర్టుకు వెళ్లిన వారికే చెల్లింపులు చేస్తారా? అసలు ప్రభుత్వం తరపున వాదించిన లాయర్ల బకాయిలుఎంత?ముఖ్యమంత్రికాన్వాయ్ వాహనాలకిరాయి నుంచి పాఠశాలల్లో మధ్యాహ్నభోజనం వంట చేసిన వారివరకు అన్నీ బకాయిలే! రెక్కాడితే కానీ డొక్కాడని వారు చెల్లింపుల కోసం కోర్టుకు వెళ్లడం సాధ్యమా?

-జి.రామకృష్ణ, ఏలూరు, ఏలూరుజిల్లా

### చంద్రబాబు దీనావస్థ

రాష్ట్రాన్ని నేనే అభివృద్ధి చేశానని నన్ను ముఖ్యమంత్రిని చేస్తే మరోసారి ఎ.పి.ని అభివృద్ధి పథంలో నడిపిస్తానని ప్రజలు నాకే అవకాశం ఇవ్వాలని చివరిసారిగా రాష్ట్రాన్ని పాలిస్తానని చంద్రబాబు అంటున్నారు. అనటం కాదు ప్రజలకు మొక్కుతూ లాస్ట్‌చాన్స్ అంటుఅభ్యర్థిస్తూ వేడుకుంటున్నారు. అయితే చంద్రబాబు ఇంతలా అభ్యర్థించవలసిన అవసరం లేదు. ఆయన హయాంలో రాష్ట్రం నిజంగా అభివృద్ధి చెంది ఉంటే 2024లో అధికారం చంద్రబాబుకే అందిస్తారు. ముఖ్యమంత్రి పీఠంపై ఆయన్నే కూర్చుండబెడతారు. ఎందుకంటె తమకు మేలు చేసిన వారినిప్రజలు ఎప్పటికీమరిచిపోరు.అయితే సుదీర్ఘకాలం పాటు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని పాలించి జాతీయ స్థాయిలోను చక్రం తిప్పిన చంద్రబాబునాయుడు వంటి మహానేత ప్రజలు జాలి పడి వేసే ఓట్లతో అధికారంలోకి రావాలనుకోవడం బాధాకరం.

-మిథునం, హైదరాబాద్

### మూఢనమ్మకాలను నియంత్రించాలి

దేశవ్యాప్తంగా పటిష్టమైన మూఢనమ్మకాలనియంత్రణ చట్టాన్ని తీసుకురావాలని సైన్స్‌ప్రచారసంస్థలు ఎప్పటినుంచో డిమాండ్ చేస్తూనేఉన్నా ప్రభుత్వాల నుండి ఆశించిన విధంగా సానుకూల స్పందన రాకపోవడం దురదృష్టకరం. ప్రపంచవ్యాప్తంగా సాంకేతిక పరిజ్ఞానం పెరిగిన ఈరోజుల్లోనూ మూఢనమ్మకాలు కూడా అదే విధంగా రోజురోజుకూ పెరుగుతున్నాయని చెప్పడంలో అతిశయోక్తి లేదు. మూఢనమ్మకాల పేరుతో హత్యలు, లైంగిక దాడులు,అత్యాచారాలు, జంతుబలులు యధేచ్ఛగా సాగుతూనే ఉన్నాయి.కుల,మతపట్టింపుల పేరుతో కొన్నిరాష్ట్రాలలో పరువు హత్యలు కూడా జరుగుతున్నా ప్రభుత్వాల నుండి ఎలాంటి సానుకూల స్పందన రావడం లేదు. ప్రజల్లో రోజురోజుకూ పెరుగుతున్న మూఢనమ్మకాలని నియంత్రణ చేయాలంటే పటిష్టమైన మూఢనమ్మకాల నియంత్రణ చట్టాన్ని దేశవ్యాప్తంగా అమలు చేయాలి. మూఢనమ్మకాల గురించి పాఠ్యపుస్తకాలలో పొందుపరచాలి. వీటిపై అవగాహన తరగతులు నిర్వహించాలి.

-సి.హెచ్.ప్రతాప్, శ్రీకాకుళంజిల్లా

### నోటిఫికేషన్‌లో సవరణ అవసరం

తెలంగాణ రాష్ట్రప్రభుత్వం ఇటీవల విడుదల చేసిన నోటిఫికేషన్‌లో జూనియర్ లెక్చరర్ పోస్టులకుగాను మొదటిపేపర్ జనరల్ స్టడీస్‌లోఇంగ్లీష్ తెలుగుపేపర్లు ఉన్నట్లుగానే, రెండో పేపర్ ఆప్షనల్ సబ్జెక్టులో కూడా ఇంగ్లీష్ తెలుగుఉండాలి. కానీ నోటిఫికేషన్‌లో కేవలంఇంగ్లీష్ మాత్రమే అనిఉంది.దీనిని సవరించాలి.

-ఈదునూరి వెంకటేశ్వర్లు, వరంగల్‌జిల్లా

**ఎడిట్ పేజీకి..** ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు. e-mail : editpage@vaartha.com

# పిల్లకాకిపై ఉండేలుదెబ్బ!

**ఒక ప్రయోగాన్ని పథకాన్ని రూపొందించేటప్పుడు పాఠశాలస్థాయిలో ఉండే ఉపాధ్యాయుల కొరత, వసతుల, వనరులేమి సమస్యలను ఏమాత్రం కూడా గమనంలోకి తీసుకోకుండా రుద్దడం దురదృష్టకరం. ఏదైన ఒక విధానపరమైన నిర్ణయం తీసుకునేటప్పుడు రాష్ట్రంలోని ఉపాధ్యాయ సంఘాల అభిప్రాయాలు కూడా తీసుకొని వివాదాలు లేకుండా రాష్ట్రవిద్యాశాఖ టి.ఎస్.ఎస్.సి.ఇ.ఆర్.టిలు ఇప్పటికైనా విధానాల రూపకల్పన చేస్తే భవిష్యత్తులో ఎటువంటి విమర్శలు, వివాదాలు లేకుండా విద్యావ్యవస్థ సజావుగా కొనసాగుతుంది. విద్యాశాఖ ఎస్.సి.ఇ. ఆర్.టిలు తన విధానాలను మార్చుకుంటుందా లేదా అనేది సందేహాస్పదమే.**

డాక్టర్ ఏరుకొండ నరసింహుడు

గత కొంతకాలంగా తెలంగాణ రాష్ట్ర విద్యాశాఖ, రాష్ట్ర విద్యాపరిశోధన, శిక్షణామండలి వివాదాస్పద నిర్ణయాలు తీసుకుంటూ అభాసుపాలవుతూ అటు విద్యార్థులను, ఇటు ఉపాధ్యాయులను ఇబ్బందులకు గురి చేస్తున్నది. అటువంటి వివాదాస్పద ఉత్తర్వుల జాబితాలో చేరిన మరొకటి జి.ఓ.యం.ఎస్.నెం.33. తేదీ 28.12.2022 రోజున తాజాగా 10వ తరగతి పరీక్షల నిర్వహణపై ఇవ్వబడింది. వాస్తవానికి ఈ ఉత్తర్వు విద్యా సంవత్సరం ప్రారంభంలో ఇవ్వాల్సి ఉండగా సమ్మెటివ్ అసెస్‌మెంట్-1పరీక్షలు 11పేపర్లుగా రాసిన అనంతరం చాలా ఆలస్యంగా డిసెంబరులో మేలుకోవడమే విద్యాశాఖ అలసత్వానికి నిదర్శనం. కొవిడ్‌కు ముందు 10వ తరగతి విద్యార్థులకు 11 పేపర్లతో పరీక్షలు నిర్వహించేవారు. హిందీ మినహా మిగిలిన అన్ని సబ్జెక్టులను రెండు పేపర్లుగా విభజించి పరీక్షలు నిర్వహించేవారు. గత రెండు, మూడు సంవత్సరాలుగా కొవిడ్ మహమ్మారి కారణంగా భౌతికంగా తరగతులు సరిగా జరగకపోవడంవల్ల విద్యార్థులు ఆన్‌లైన్ తరగతులు సరిగా వినకపోవడంవల్ల విద్యార్థుల్లో తగిన అభ్యసన సామర్థ్యాలను దృష్టిలోఉంచుకొని పేపర్ల సంఖ్య తగ్గించడానికి ఉపాధ్యాయ సంఘాల ప్రాతినిధ్యం మేరకు రాష్ట్ర విద్యాశాఖ జి.ఓ.33 ద్వారా 11పేపర్లను ఆరు పేపర్లకు తగ్గించడంతోపాటుగా ఎస్.సి.ఇ.ఆర్.టి ద్వారా మోడల్ పేపర్లను కూడా విడుదల చేసింది. కాని ఫిజికల్ సైన్స్, బయోలాజికల్ సైన్స్ రెండు సబ్జెక్టుల పరీక్షలను ఒకేరోజు ఒక్కొక్క పేపర్‌ను ఒక గంట ముప్పై నిముషాల పాటు నిర్వహించాలని ఉత్తర్వులలో పేర్కొనడం హాస్యాస్పదంగా మారింది. వాస్తవానికి నిర్వాహణలో ఇది చాలా ఇబ్బందికరమైన విషయం.ఒక పేపరు రాసిన వెంటనే ఆ పేపరును తీసుకొని మరో పేపరును విద్యార్థికి స్వల్ప సమయం తేడాతో ఇస్తారు.రెండు పేపర్లను చదువుకోవడానికి మరో ఇరవై నిముషాల సమయం అదనంగా ఇచ్చినా మూడు గంటల ఇరవై నిముషాల పాటు ఈ రెండు పరీక్షలు ఒకే రోజు నిర్వహించబడడం వలన విద్యార్థికి చాలా అన్యాయం జరగడంతోపాటుగా, ఇటు పరీక్ష నిర్వాహకులకు చాలా ఇబ్బందికరమైన విషయం కూడా.అందుకని ఈ రెండు పరీక్షలను వేర్వేరు రోజులలో నిర్వహించాలని తెలంగాణ టీచర్స్ యూనియన్‌తోపాటు అన్ని ఉపాధ్యాయ సంఘాలు విద్యాశాఖను కోరుతున్నా పట్టించుకోవడం లేదు.గతంలో ఒక్కొక్క సబ్జెక్టు రెండు పేపర్లు ఉండగా ఇప్పుడు ఒక సబ్జెక్ట్‌లోని అన్ని పాఠాలను మొత్తం చదివి ఒకేరోజు పరీక్షను రాయాల్సి ఉంటుంది. కాబట్టి విద్యార్థి పరిస్థితిని దృష్టిలో ఉంచుకొని రోజు విడిచి రోజు పరీక్షలు నిర్వహించాల్సిన అవసరం ఉంది. రెండు పేపర్ల విధానంలో పరీక్షలు ఉన్న సందర్భాలలో సంక్షిప్తరూప ప్రశ్నలు ఎక్కువగా ఉండి విద్యార్థులు తక్కువ సమయంలో ఎక్కువ మార్కులు స్కోర్ చేయడానికి అవకాశం ఉండేది. ఇప్పుడు వ్యాసరూప ప్రశ్నల సంఖ్యను పెంచడం వలన రాసే సమయంఅధికంగా పెరగడమేకాక, ఛాయిస్ విధానాన్ని తగ్గించడం వలన విద్యార్థులు అన్ని ప్రశ్నలకు జవాబులు రాయడానికి సమయం సరిపోక 10 జి.పి.ఏను సాధించడం కష్టంగా మారింది. ఆయా సబ్జెక్ట్‌లకు సంబంధించిన ప్రశ్నాపత్రాల్లోని బ్లూప్రింట్‌లో ఒకటి, రెండు సెక్షన్లలో కూడా ఛాయిస్ పెంచాలని, రెండు మార్కులు, మూడు మార్కుల ప్రశ్నలకు కనీసం 40శాతం ఛాయిస్ ఇవ్వాలని, ప్రశ్నాపత్రాల్లోని మూడవ సెక్షన్‌లో వ్యాసరూప ప్రశ్నల సంఖ్యను



తగ్గించి సంక్షిప్త ప్రశ్నలను పెంచాలని కూడా ఉపాధ్యాయ సంఘాలు కోరుతున్నాయి. జిల్లా కేంద్రాల్లోని డి.సి.ఇ.బిలకు ప్రీ ఫైనల్ ప్రశ్నాపత్రాల తయారీకోసం ప్రభుత్వం ప్రత్యేకంగా నిధులను సమకూర్చాల్సి కూడా ఉంటుంది. దీనిపై ప్రభుత్వ ఉత్తర్వులో స్పష్టతను ఎక్కడ కూడా పొందుపరచలేదు.అదేవిధంగా ఆర్.సి.నెం. 185/ఇవిఎల్/ టి.ఎస్.ఎస్.సి.ఇ.ఆర్.టి/ 2021 తేదీ 30.12.2022 ద్వారా స్పెషల్ రివిజన్ క్లాసుల పేరిట మరో టి.ఎస్.ఎస్.సి.ఇ.ఆర్.టి వారు మరో వివాదాస్పద ఉత్తర్వును ఇచ్చారు. వారంతపు సెలవులను,సెలవుదినాలను కూడా మినహాయించకుండా ఉదయం ఎనిమిది గంటల నుండి సాయంత్రం ఆరు గంటల వరకు 10వ తరగతి విద్యార్థులకు స్పెషల్ క్లాసులు నిర్వహించాలనే నాన్ రెసిడెన్షియల్ పాఠశాలల్లో తలపెట్టడం విద్యార్థులను, ఉపాధ్యాయులను ఇబ్బందులకు గురి చేయడమే అనే అభిప్రాయం వ్యక్తం అవుతున్నది. గ్రామీణ ప్రాంతాల్లో పరిసరాల్లోని రెండు,మూడు గ్రామాల నుండి విద్యార్థులు తమ పరిసరాల్లోని హైస్కూల్‌కు వస్తారు. ముఖ్యంగా అమ్మాయిలను సాయంత్రం ఆరు గంటల వరకు ఉంచడం వారికి సంబంధించిన రవాణా సౌకర్యంతోపాటుగా భద్రతాపరమైన అంశాలపై జవాబుదారి ఎవ్వరనే ప్రశ్న తలెత్తుతున్నది. సాయంత్రం 5.30 వరకు పాఠశాలలో ఉంచి ఇంటి వద్ద చదువుకునే విధంగా తల్లిదండ్రులు బాధ్యతను, భాగస్వామ్యాన్ని ఎందుకుపెంచడం లేదో అర్థంకావడం లేదు. పాఠశాలలో కేవలం మధ్యాహ్నభోజన సౌకర్యం మాత్రమే ఉన్నది. ఉదయం ఎనిమిది గంటల నుండి సాయంత్రం ఆరుగంటల వరకు విద్యార్థులకు ఉదయం టిఫిన్,సాయంత్రం స్నాక్స్ ఇవ్వడానికి విద్యాశాఖ నుండిపాఠశాలలకు ఎటువంటి నిధులు లేవు. ఆయా పాఠశాలలు ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయుల సహకారంతో గ్రామస్తుల వద్ద నుండి వీటిని సమకూర్చడానికి భిక్షాటన చేయాల్సి రావడం దురదృష్టకరం. జాయిఫుల్ లర్నింగ్‌కు, ఆర్.టి.ఐకి విరుద్ధంగా వారాంతపు, ప్రభుత్వ సెలవు దినాలలో ప్రత్యేక తరగతులు నిర్వహించాలనే నిర్ణయాన్ని ఉపసంహరించుకోవాలని ఉపాధ్యాయ సంఘాలు కోరుతున్నాయి. రాష్ట్ర విద్యాపరిశోధన, శిక్షణాసంస్థ, పాఠశాల విద్యాశాఖ అధికారుల మధ్య సమన్వయ లోపం చాలా స్పష్టంగా కనబడుతున్నది. ఎస్.సి.ఇ.ఆర్.టి గతంలో ఎప్పుడూ నేరుగా ఉపాధ్యాయులకు ఆదేశాలు ఇచ్చేదికాదు. ఏ ఆదేశాలైనా పాఠశాల విద్యాశాఖ ద్వారానే వచ్చేవి. కాని ఈ మధ్యకాలంలో నేరుగా పాఠశాల విద్యాశాఖతో సంబంధం, సమన్వయం లేకుండానే పాఠశాలకు సంబంధించిన పనిదినాలపైనా, సెలవులపైనా పాఠశాల విద్యాశాఖ జారీ చేసిన అకాడమిక్ క్యాలెండర్‌కు భిన్నంగా ఎస్.సి.ఇ.ఆర్.టి దాని పరిధిని దాటి ఆధిపత్య ధోరణితో కూడిన ఆదేశాలను జారీచేయడం వివాదాస్పదమై విమర్శలకు దారితీయడమేకాక ఎవరి ఆదేశాలను పాటించాలో ఉపాధ్యాయులలో ఒక గందరగోళపరిస్థితి నెలకొనడానికి కారణమవుతున్నది.ఎ.సి గదుల్లో కూర్చొని నిర్ణయాలు తీసుకునే అధికారులు తమ పదవులను, డిప్యూటేషన్లను పదికాలాలపాటు కాపాడుకోవడం కోసం ఈ ప్రయోగాలు చేస్తున్నారనే విమర్శ ఉండనే ఉన్నది. ఒక ప్రయోగాన్ని పథకాన్ని రూపొందించేటప్పుడు పాఠశాలస్థాయిలో ఉండే ఉపాధ్యాయుల కొరత, వసతుల, వనరులేమి సమస్యలను ఏమాత్రం కూడా గమనంలోకి తీసుకోకుండా రుద్దడం దుర దృష్టకరం. ఏదైన ఒక విధానపరమైన నిర్ణయం తీసుకునేటప్పుడు రాష్ట్రంలోని ఉపాధ్యాయ సంఘాల అభిప్రాయాలు కూడా తీసుకొని వివాదాలు లేకుండా రాష్ట్రవిద్యాశాఖ టి.ఎస్.ఎస్.సి.ఇ.ఆర్.టిలు ఇప్పటికైనా విధానాల రూపకల్పన చేస్తే భవిష్యత్తులో ఎటు వంటి విమర్శలు, వివాదాలు లేకుండా విద్యావ్యవస్థ సజావుగా కొనసాగుతుంది. విద్యాశాఖ ఎస్.సి.ఇ. ఆర్.టిలు తన విధానాలను మార్చుకుంటుందా లేదా అనేది సందేహాస్పదమే. ●

(రచయిత:రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తెలంగాణ టీచర్స్ యూనియన్)

# విశ్రాంత బొగ్గు కార్మికులను ఆదుకోండి

ఆళవందార్ వేణు మాధవ్

ఒకే కుటుంబం, ఒకే గమ్యం, ఒకే లక్ష్యం అనే నినాదంతో ఉద్యోగులు, అధికారులు ఐక్యంగా కలిసి పని చేసి సింగరేణి సంస్థ వార్షిక లక్ష్యాలు సాధిస్తూ దేశంలోనే అత్యధిక వృద్ధి రేట్ పెరుగుదల సాధించడంలో ఉద్యోగుల భాగస్వామం ఎంతో ఉంది. తమ వ్యక్తిగత జీవితాలను త్యాగం చేసి ప్రాణాలను పణంగా పెట్టి గాలి, వెలుతురు లేని గనుల్లోకి వెళ్లి బొగ్గు వెలికితీసి ప్రపంచానికి వెలుగు నింపిన గని కార్మికులను సరిహద్దుల్లో పనిచేస్తున్న సైనికులతో పోల్చిన రాజకీయ నాయకులు బొగ్గు విశ్రాంత కార్మికులపట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారు. కరోనా మహమ్మారి సమయంలో కూడా పని చేసి 'కోల్ వారియర్స్'అని పొగిడిన ప్రభుత్వాలు విశ్రాంత ఉద్యోగుల పట్ల చిన్నచూపు చూస్తున్నాయి. ఎన్నో పోరాటాల ఫలితంగా బొగ్గు విశ్రాంత కార్మికులకు 1998 నుంచి పెన్షన్ లభిస్తుంది. కానీ ఈ పెన్షన్ పారిశ్రామిక వినియోగధరల సూచిక ప్రకారం పెరగడం లేదు. పదవీ విరమణ పొందిన సమయంలో ఎంత పెన్షన్ నిర్ణయించారో జీవితాంతం అంతే లభిస్తుంది. వెయ్యి రూపాయల లోపు పెన్షన్ తీసుకునేవారు వేలసంఖ్యలోఉన్నారు. రాజకీయ నాయకులు (నేర ప్రవృత్తి) కలవారు చట్టసభల్లో జీవితకాలం పెన్షన్ పెంచుకునేందుకు చట్టం సవరించుకున్నారు. కేంద్ర ప్రభుత్వం మాజీ సైనికులకు పెన్షన్ చట్టం సవరించి 'వన్ ర్యాంక్- వన్ పెన్షన్' పథకం ప్రకారం పెంచింది. ఎన్నో రాష్ట్ర ప్రభుత్వాలు కాంట్రిబ్యూటరీ పెన్షన్‌పథకం రద్దుచేసి పాత పెన్షన్ స్కీం అమలు పరుస్తున్నారు. రాష్ట్ర,కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులకు ప్రతి వేతన ఒప్పంద సమయాల్లో వేతనసవరణతోపాటు కరవు



భత్యంతో కూడిన పెన్షన్‌సమీక్షించి సవరించుకుంటుంటే పెన్షన్‌పెరుగుతుంది. బ్యాంక్ ఉద్యోగులకు కూడా కరవు భత్యంతో కూడిన పెన్షన్ లభిస్తుంది. దేశంలో అమ్మకం అయ్యే ప్రతి టన్నుబొగ్గుపై ఇరవై రూపాయలు పెన్షన్ ఫండ్‌కు మరలింపు ప్రతిపాదన అన్ని బొగ్గుసంస్థల యాజమాన్యాలు అమలు పరిస్తే పెన్షన్ ఫండ్ పెరిగే అవకాశం కలదు. యాజమాన్యాల వద్ద బొగ్గువిశ్రాంత కార్మికులు చేసిన నేరం ఏమిటి? బొగ్గుసంస్థల యాజమాన్యాలు ద్వంద్వ నీతి పాటిస్తూ విశ్రాంత అధికారులకు 25లక్షల రూపాయలు, ఉద్యోగులకు కేవలం 8లక్షల పరిమితి కలిగిన మెడికల్ కార్డ్ జారీ చేయడం జరిగింది. ఈ కార్డులను అత్యవసర సమయంలో వినియోగించుకునేందుకు విశ్రాంత ఉద్యోగులు ఒప్పంద ఆస్పత్రులకు వెళ్లితే అక్కడ చెల్లుబాటు కావడంలేదు.రక్తపోటు, మధుమేహం,గుండె, ఊపిరితిత్తులు,మూత్రపిండాల జబ్బుతో బాధపడుతున్న విశ్రాంత ఉద్యోగులు నెలవారీ మందులు తీసుకునేందుకు వారు పదవీ విరమణ పొందిన ప్రదేశాల్లో ఉన్న సింగరేణి ఆస్పత్రుల్లో తీసుకోవడం, దూరప్రాంతాల్లో ఉన్న వారికి కష్టంతో కూడుకున్నది. సింగరేణి ఆస్పత్రిలో శస్త్రచికిత్సల కొరకు చేరితే మెడికల్ కార్డులో ఉన్నసొమ్ములో నుంచి కోతవిధిస్తున్నారు.చాలీచాలని పెన్షన్‌తో జీవిస్తున్న వారిపై గోరుచుట్టు రోకలిపోటు చందనంగా ఉంది వీరిపరిస్థితి.ఈ విశ్రాంత ఉద్యోగులకు జారీచేసిన మెడికల్ కార్డులు కేవలం తెలంగాణ,ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని సింగరేణి యాజమాన్యం ఒప్పందం చేసుకున్న ఆస్పత్రుల్లో చెల్లుబాటు అవుతున్నాయి.మరిఇతర రాష్ట్రాల్లో జీవిస్తున్న విశ్రాంతకార్మికుల పరిస్థితి ఏమిటి? ప్రతి ఐదుసంవత్సరాలకు ఒకసారి బొగ్గుగని కార్మికులకు వేతన ఒప్పందం జరుగుతుంది.2021 జులై 1నుంచి 11వ వేతన ఒప్పందం కొరకు కోల్‌ఇండియా, జాతీయ కార్మిక సంఘ నాయకులమధ్య ఇప్పటివరకు ఏడుసార్లు సమావేశాలు జరిగినప్పటికీ ఒప్పందంజరగలేదు.ప్రతి సమావేశంలో కేవలం కార్మికులకు మినిమం గ్యారంటీ బెనిఫిట్స్‌పై చర్చ జరుగుతుంది. ●

# ఆంధ్రాలో బిఆర్‌యస్‌వైపు తటస్థుల చూపు!

కైలసాని శివప్రసాద్

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో అధికారిక గణాంకాల ప్రకారం నాలుగుకోట్ల ఏడు లక్షల మంది ఓటర్లుగా నమోదు చేసుకుని ఉన్నారు. వీరిలో వివిధ రాజకీయ పార్టీల కార్యకర్తలు, మద్దతుదారులు ఎన్నికల సమయంలో వారివారి పార్టీలకు అనుకూలంగా ఓట్లు వేసుకుంటారు. అదేవిధంగా రైతులు, నిరుద్యోగులు, వివిధ రకాల కులసంఘాలు, ఉద్యోగ సంఘాలు, విద్యార్థి సంఘాలు లాంటి అనేకరకాల సంఘాలు తమకు ఉపయోగపడే పార్టీని ఎంచుకుని ఎన్నికల్లో ఆపార్టీకి తమవర్గం చేత ఓట్లు వేయిస్తుంటారు. వీటికి భిన్నంగా ఎటువంటి వ్యక్తిగత లాభం ఆశించకుండా కేవలం రాష్ట్రాభివృద్ధినిఆశించి ఓట్లువేసే కొందరుఉంటారు. వారే తటస్థులు. ఈ తటస్థులలో అన్నివర్గాల ప్రజలు ఉంటారు. కుల, మత, బంధుప్రీతికి అతీతంగా రాష్ట్రప్రజల శ్రేయస్సు దృష్ట్యా వీళ్లు ఓట్లు వేస్తుంటారు. తటస్థ ఓటర్లు 15 నుంచి 18 శాతం ఉంటారు. ఏ రాజకీయ పార్టీ అధికారంలోకి రావాలన్నా తటస్థుల ఓట్లే కీలకం అనడంలో ఎటువంటి సందేహం లేదు. రాజకీయ పార్టీల అధినేతలు ఎన్నికల సమయంలో ఇచ్చే హామీలు, చేసే ప్రసంగాలు ఈ తటస్థులను ఆకట్టుకునేందుకే అని కచ్చితంగా చెప్పవచ్చు. గత ఏడు దశాబ్దాలుగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం కేవలం రెండు కులాల ఆధిపత్యంలో మనుగడ సాగిస్తుంది. ముఖ్యంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం తెలంగాణా నుంచి విడిపోయి ప్రత్యేక రాష్ట్రంగా ఏర్పడిన తర్వాత రాష్ట్రంలో కులాల ఆధిపత్యపోరు పరాకాష్ఠకు చేరింది. దీనితో రాష్ట్రం రావణకాష్ఠంగా మారింది. రాష్ట్రంలో ఉన్న అధికార వై.యస్.ఆర్.కాంగ్రెస్ పార్టీ, ప్రతిపక్ష పార్టీలైన తెలుగు దేశం పార్టీ, జనసేన పార్టీలకు కడిగినా పోనంతగా కుల మరకలు అంటుకుని ఉన్నాయి.జాతీయ పార్టీలైన కాంగ్రెస్ పార్టీ, భారతీయ జనతాపార్టీలు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ప్రజల విశ్వాసం పూర్తిగా కోల్పోయాయి.రాష్ట్రంలో ఉన్న తటస్థులు ప్రత్యామ్నాయ రాజకీయ పార్టీ కొరకు ఎంతోకాలం నుంచి ఎదురు చూస్తున్నారు. తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు సారధ్యంలోని తెలంగాణ రాష్ట్ర సమితి పార్టీ ఇటీవల భారత రాష్ట్ర సమితి అనే జాతీయ పార్టీగా ఆవిర్భావం జరిగిన సంగతి జగద్విదితమే. ఆంధ్రప్రదేశ్‌లో ఉన్న తటస్థులు చూపు కె.సి.ఆర్ నాయకత్వంలోని బి.ఆర్.యస్‌వైపు మళ్లినట్లు స్పష్టంగా తెలుస్తుంది. బి.ఆర్.యస్ పార్టీకి సమర్థవంతమైన నాయకత్వ లక్షణాలు కలిగిన కెసిఆర్ సారథ్యమే తటస్థులు బి.ఆర్.యస్ వైపు చూడడానికి ప్రధాన కారణంగా తెలుస్తుంది. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో కెసిఆర్ సారధ్యంలోని భారత రాష్ట్ర సమితి పార్టీ మనుగడపై అనేక రకాల అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. ఈ అనుమానాలు అన్నీ రాష్ట్రంలోని రాజకీయ పార్టీలు, ఆ రాజకీయ పార్టీలకు వత్తాసు పలికే కొందరు ఉద్యోగ సంఘ నేతలు సృష్టిస్తున్నవే కావడం గమనార్హం. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర శ్రేయస్సు ఆకాంక్షించే ప్రజలలో భారత రాష్ట్ర సమితి జాతీయ అధ్యక్షులు కల్వకుంట్ల చంద్రశేఖర్ రావుపై నామమాత్రపు వ్యతిరేకత కూడా లేదు అనేది నిర్వివాదాంశం. పోరాటయోధునిగా, కార్యసాధకునిగా రాష్ట్ర ప్రజల హృదయాలలో కె.సి.ఆర్‌కు మహోన్నత స్థానంఉంది. అదేసమయంలో ఆంధ్రప్రదేశ్‌లోని రాజకీయ పార్టీల అధినేతలు అనుసరిస్తున్న ద్వంద్వ ప్రమాణాలు,




పాలనా వైఫల్యాలతో ప్రజలు విసిగివేసారిపోయారు. రాష్ట్రవిభజన సమయంలో రాష్ట్రానికి చెందిన రాజకీయ పార్టీల అధినేతలు అందరూ ద్వంద్వప్రమాణాలు అనుసరించి రాష్ట్రాన్ని భ్రష్టు పట్టించారు అనేది నిర్వివాదాంశం.అదేవిధంగా కట్టుబట్టలతో నడిరోడ్డుపై నిలబడ్డ నవ్యాంధ్రప్రదేశ్ రాష్ట్రాభివృద్ధికి సంజీవనిగా భావించే ప్రత్యేకహోదాను ప్యాకేజీ కొరకు తాకట్టుపెట్టిన వైనం, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి జీవనాడిగా భావించే పోలవరం ప్రాజెక్టును జాతీయ ప్రాజెక్టుగా ప్రకటించినా కేంద్రనిధులతో పోలవరం ప్రాజెక్టునుపూర్తి చేయలేక నిర్మాణాన్ని అటకెక్కించిన వైనం, విభజన చట్టంలోని అంశాలు సాధించడంలో గత,ప్రస్తుత పాలకుల వైఫల్యం ఇప్పటికే ప్రపంచానికి తేటతెల్లమైంది. రాష్ట్రంలో ఉన్న మూడు రాజకీయ పార్టీల అధినేతలు ప్రధాని నరేంద్రమోడీ నీడలో సేద తీరాలని తీవ్రంగా ప్రయత్నిస్తున్నారు.ఈ పరిస్థితులలో వీరు విభజన చట్ట ప్రకారం రాష్ట్రానికి రావాల్సిన అంశాలపై ఏమాత్రం చిత్తశుద్ధితో పోరాడుతారో ప్రజలు సులభంగా అర్థం చేసుకోవచ్చు. 32మంది తెలుగు ప్రజల ప్రాణత్యాగాల ఫలితంగా ఏర్పడ్డవిశాఖ ఉక్కు కర్మాగారాన్ని కేంద్రప్రభుత్వం ప్రైవేట్‌పరం చేస్తున్నా కేంద్ర ప్రభుత్వ ప్రయత్నాలను అడ్డుకునేందుకు ప్రయత్నించకుండా చోద్యంచూస్తూ కుక్కిన పేనువలే నిమ్మకుండిపోయిన ఈ రాజకీయ పార్టీల నేతలను ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రజలు ఎలా విశ్వసిస్తారు? ఇటువంటి పరిణామాలు అన్నీ రాష్ట్రంలోని తటస్థుల మనస్సు కెసిఆర్ నాయకత్వంవైపు మళ్లేటట్లు చేసింది.అప్పట్లో రాష్ట్రసాధన ఉద్యమ సమయంలో కెసిఆర్ ఆంధ్రప్రాంత సంస్కృతి,వంటలపై కొన్నివ్యాఖ్యలు చేసి ఉండవచ్చు. ఆ వ్యాఖ్య లు కేవలం కార్యసాధనలో భాగంగా వ్యూహాత్మకంగా చేసినవే కానీ ఆంధ్రప్రాంతం,ఆంధ్రప్రాంతప్రజలపై ద్వేషంతోకాదు అనేది కెసిఆర్ ఈ తొమ్మిది సంవత్సరాలపరిపాలన సుస్పష్టం చేస్తుంది. కెసిఆర్ తెలంగాణ రాష్ట్రాన్ని పరిపాలిస్తున్న ఈ తొమ్మిది సంవత్సరాల కాలంలో తెలంగాణ రాష్ట్రంలో విద్య, ఉద్యోగ,ఉపాధి, వ్యాపారం కొరకు స్థిరపడిన ఆంధ్రులు అత్యధిక భాగం బి.ఆర్.యస్ పార్టీతో, ఆపార్టీ ప్రజాప్రతినిధులతో విడదీయరాని అనుబంధం ఏర్పరచుకోవడమేదానికి నిదర్శనంగాచెప్పవచ్చు. రాష్ట్రసాధన సమయంలో తాను నమ్మిన సిద్ధాంతం కొరకు ఎన్ని కష్టాలు,విమర్శలు ఎదురైనా వెనుకంజ వేయకుండా తనపై రాష్ట్ర ప్రజలు పెట్టుకున్న ఆశలు అడియాసలు చేయకుండా తనప్రాణాన్ని సైతం పణంగాపెట్టి తనను నమ్ముకున్న ప్రజలకురాష్ట్రాన్నిసాధించి పెట్టిన ధీరోదాత్తులు కెసిఆర్. అదే కెసిఆర్ ప్రస్తుతం దేశ ప్రయోజనాలను కాపాడేందుకు నడుం బిగించారు. అందులో భాగంగానే దేశంలో రాజకీయనాయకుడు చేయనివిధంగా కెసిఆర్ కేంద్ర ప్రభుత్వంతో నిరంతరం పోరాటం చేస్తున్నారు.ఈ పరిణామాలు పరిగణనలోకి తీసుకుని ప్రస్తుతం రాష్ట్రంలో జరుగుతున్న రాజకీయ పరిణామాల దృష్ట్యా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు నాయకత్వంలోని బి.ఆర్.యస్ పార్టీ ఒక్కటే గాడిలో పెట్టగలదని తటస్థులు బలంగా విశ్వసిస్తున్నారు.కెసిఆర్ ఇప్పటికే రైతు పక్షపాతిగా ముద్రపడ్డారు.తెలంగాణ రాష్ట్రంలో రైతుల సంక్షేమానికి కెసిఆర్ ప్రవేశపెట్టిన పథకాలు దేశానికే ఆదర్శంగా నిలిచాయి. దేశవ్యాప్తంగా ఉన్న నీటివనరులపై కెసిఆర్‌కు అపార పరిజ్ఞానంఉంది. అందువలన కెసిఆర్ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో పోలవరంతో పాటూ మిగిలినఇరిగేషన్ ప్రాజెక్టులు పూర్తిచేసి తెలంగాణావలే ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని సస్యశ్యామలం చేసే అవకా శం ఉంటుంది అని భావించి ఆంధ్రప్రదేశ్‌లో బి.ఆర్.యస్‌పార్టీకి అండగా నిలబడేందుకు రాష్ట్రంలోని తటస్థులు నడుంబిగించినట్లు తెలుస్తుంది.ఇప్పటికే బి.సి, ఎస్సీ,ఎస్టీ,మైనార్టీ లాంటి బలహీనవర్గాలకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో అధికారం సంపాదించి పెట్టాలని వ్యూహరచన చేస్తున్న భారత రాష్ట్రసమితి పార్టీకి తటస్థులమద్దతు కూడా తోడవడంతో ఆ పార్టీ మనుగడ రాష్ట్రంలో ఏవిధంగా ఉంటుందో వేచిచూడాల్సిందే. ●

# ఇంటర్ పాలిటెక్నిక్ మహిళల క్రీడా పోటీలు ప్రారంభం

**గుంటూరు, జనవరి 5, ప్రభాతవార్త ప్రతినిధి:** గుంటూరుజిల్లా 25వ ఇంటర్ పాలిటెక్నిక్ మహిళల క్రీడా పోటీలను గురువారం ఇక్కడి ప్రభుత్వ మహిళాపాలిటెక్నిక్ కళాశాలలో వైభవంగా ప్రారంభమయ్యాయి.. ముఖ్యఅతిథులుగా జిల్లా జాయింట్ కలెక్టర్ జి.రాజకుమారి క్రీడా జ్యోతిని





గురువారం గుంటూరులో 25వ ఇంటర్ పాలిటెక్నిక్ మహిళల క్రీడా పోటీలను ప్రారంభించిన సంయుక్త కలెక్టర్ జి.రాజకుమారి

వెలిగించి క్రీడాపోటలు ప్రారంభమైనట్టు ప్రకటించారు. కార్యక్రమంలో జెసి మాట్లాడారు. విద్యార్థులు క్రీడాస్ఫూర్తి అలవర్చుకోవాలన్నారు.. విద్యార్థులు క్రీడలను వృత్తిగా మలచుకోవాలన్నారు.. దీనివల్ల వచ్చే గుర్తింపు గురించి వివరించారు. కార్యక్రమంలో దామచర్లశ్రీనివాస్ తదితరులు మాట్లాడారు.. కార్యక్రమంలో ఉమ్మడి గుంటూరుజిల్లాల్లోని పాలిటెక్నిక్ కళాశాలల నుంచి 205 మంది విద్యార్థినులు 15 క్రీడాంశాల్లో పాల్గొంటున్నారు. తొలిరోజు గురువారం జరిగిన వాలీబాల్ పోటీల్లో అతిథ్య మహిళా పాలిటెక్నిక్ గుంటూరు జిల్లా జట్టు విజేతగా నిలిచింది.. సెయింట్ మేరీస్ మహిళా కళాశాల, బుడంపాడు రెండో స్థానంలో విజేతగా నిలిచింది. చెస్ పోటీలో సిహెచ్ వైష్ణవి, హిందూ పాలిటెక్నిక్ కళాశాల విజేతగా ఎం దీపిక, ప్రభుత్వం మహిళా కళాశాల రెండోస్థానంలో నిలిచింది.. షటిల్ బాడ్మింటన్‌లో ఎస్.ద్రాక్షయణి, సాయితిరుమల కళాశాల విజేతగా నిలిచింది.. పి. తన్మయి, సెయింట్ మేరీస్ మహిళా కళాశాల, బుడంపాడు రెండోస్థానంలో నిలిచింది.. అథ్లెటిక్స్ ఈవెంట్ బ్రహ్మానందరెడ్డి స్టేడియంట జరగనున్నయని, ప్రిన్సిపాల్ ఎస్. ప్రభాకరరావు పర్యవేక్షించారు.

# దిశ, ఒన్‌స్టాప్ కేంద్రాన్ని సందర్శించిన పద్మావతి



**గుంటూరు, జనవరి 5, ప్రభాతవార్త ప్రతినిధి:** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కమిషన్ ఫర్ ప్రొటెక్షన్ ఆఫ్ చైల్డ్ రైట్స్ మెంబర్ బత్తుల పద్మావతి గురువారం దిశ, ఒన్ స్టాప్ సెంటర్, మహిళా ప్రాంగణం ను సందర్శించారు.. ఈసందర్భంగా దిశ, ఒన్‌స్టాప్ కేంద్రంలో అందిస్తున్న సేవలు అయిన ప్రభుత్వ హాస్పిటల్‌లో పిఓసిఎస్ఓ , మహిళా బాధితులకు సఖి పారామెడికల్ సిబ్బంది అందిస్తున్నసేవలను అడిగి తెలుసుకున్నారు. బాధితులకు సత్వర న్యాయం జరిగేలా సఖి న్యాయవాదికి సూచనలు, సలహాలు అందించారు. ఈసందర భంగా సఖి కేంద్రంలో ఆశ్రయం పొందుతున్నవారికి అన్ని సదుపాయాలు సక్రమంగా అందుతున్నాయా లేదా? అని తనిఖీ చేపట్టిఆరు. పిఓసిఎస్ఓ బాధితులకు సంబంధించి రికార్డులను పరిశీలించారు. అనంతరం సఖి కేంద్రంలో నిర్వహించే కౌన్సెలింగ్ గురించి వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈసందర్భంగా ఆమె సంతృప్తి వ్యక్తంచేశారని స్థానిక దిశ, ఒన్‌స్టాప్ సెంటర్ అడ్మినిస్ట్రేటర్ కెఎస్‌బి గోపీ ఒక ప్రకటనచేశారు.

# మెరుగైన సంక్షేమం తెదేపా పానలతోనే సాధ్యం: మహమ్మద్ నశీర్

**గుంటూరు, జనవరి 5, ప్రభాతవార్త ప్రతినిధి:** 'ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి' కార్యక్రమంలో భాగంగా గుంటూరు తూర్పు నియోజకవర్గంలోని 13వ డివిజన్‌లో తెదేపా నేతలు ఇంటింటికీ తిరిగి ప్రభుత్వ వైఫల్యాలను వివరించారు. అనంతరం చెక్కల బజారులో రచ్చబండ కార్యక్రమం జరిపారు..



గురువారం రాత్రి 13వ డివిజన్‌లో రచ్చబండ కార్యక్రమంలోప్రజలతో మాట్లాడుతున్న నశీర్

ఈసందర్భంగా గుంటూరు తూర్పు పార్టీ ఇన్‌చార్జి నశీర్ మాట్లాడుతూ వైకాపా ప్రభుత్వంపై ప్రజల తిరుగుబాటు మొదలైందన్నారు. రానున్న ఎన్నికల్లో తెదేపా అధికారంలోకి రాగానే గతంలో పేదవారికోసం అధినేత చంద్రబాబు ప్రవేశపెట్టిన సంక్షేమ కార్యక్రమాలను మళ్లీపునరుద్ధరిస్తామన్నారు.. కార్యక్రమంలో డివిజన్ పార్టీ నేతలు ఆంజనేయప్రసాద్, తాడిబోయిన బుజ్జి, షేక్ కరీముల్లా, బాజీ, వెంకటేష్, మీరా , పవన్ తదితరులు పాల్గొన్నారు.

# 'పనిచేయని టీచర్లు మాకొద్దు'

**తెనాలి, జనవరి 5, ప్రభాతవార్త:** పట్టణంలోని ఐతానగర్ ఎన్ఎన్ఎస్ఎన్ హైస్కూలులో పనిచేయని టీచర్లను తొలగించాలని గురువారం హైస్కూలుఎదుట పేరెంట్స్ కమిటీతో ఒకటో వార్డు కౌన్సిలర్‌గడ్డేటి సురేంద్ర ఆధ్వర్యంలో ధర్నా చేపట్టారు. ఈసంధ్భంగా కమిటీ ఛైర్మన్, సభ్యులు మాటా ్లడుతూ,



పనిచేయకుండా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తూ కొందరు టీచర్లు విద్యార్థుల భవిష్యత్‌ను సర్వనాశనం చేస్తున్నారని ఆరోపించారు. ఈ విషయమై పలుమార్లు అధికారుల దృష్టికి తీసుకెళ్లిన ప్రయోజనం లేకపోవటంతో తప్పనిపరిస్థితితో తాము ఆందోళనచేపట్టినట్టు తెలిపారు. వెంటనే అధికారులు చర్యలు తీసుకుని విద్యార్థుల భవిష్యత్‌కు కృషిచేయాలన్నారు.

# చీకటి జివోలతో తెదేపా కు వస్తున్న ప్రజాధరణ అడ్డుకోలేరు

**గుంటూరు అర్బన్, జనవరి 5, ప్రభాతవార్త :**

తెలుగుదేశం పార్టీ అధినేత నారా చంద్రబాబు నాయుడుకి ప్రజల్లో వస్తున్న అనూహ్య స్పందనను చూసి సీఎం జగన్మోహనరెడ్డి గుండెల్లో రైళ్ళు పరిగెడుతున్నాయని తెలుగుదేశం పార్టీ సీనియర్ నేత,బిసీ సంక్షేమ సంఘం రాష్ట్ర గౌరవాధ్యక్షుడు డాక్టర్ నిమ్మల శేషయ్య విమర్శిం చాడు.కుప్పంలో చంద్ర బాబు పర్యటనను పోలీసులు అడ్డుకోవడాన్ని ఖండిస్తూ జిల్లా బిసి సెల్ అధ్యక్షుడు వేములకొండ శ్రీనివాస్ ఆధ్వర్యంలో గురువారం స్థానిక లాడ్జిసెంటర్ అంబేడ్కర్ విగ్రహం వద్ద తెదేపా శ్రేణులు ప్రభుత్వం తెచ్చిన జీవో1



ప్రతులను తగులబెట్టి నిరసన వ్యక్తంచేశారు.ఈ సందర్భంగా డాక్టర్ నిమ్మల మాట్లాడుతూ పాలకులు రాత్రికి రాత్రే కొత్త జీవోలను తెచ్చి రాజకీయ పార్టీల నేతలు రోడ్లపై సభలు,రోడ్డు షోలు నిర్వహించకుడదంటూ ప్రజాస్వామ్యాన్ని కాలరాస్తున్నారని దుయ్యబట్టారు.చంద్రబాబు సొంత నియోజకవర్గంలో ఇటువంటి దుశ్చర్యలకు పాల్పడుతున్న వైకాపా పాలకులను ప్రజలు గద్దె దింపితేనే బుద్ధి వస్తుందన్నారు.జిల్లా బిసి సెల్ అధ్యక్షుడు వేములకొండ శ్రీనివాస్ మాట్లాడుతూ సీఎం జగన్మోహనరెడ్డి కొత్త సంవత్సరంలో ప్రజలకు మేలు చేసే జీవోను విడుదల చేయకుండా,హక్కులను హరించే జీవోను విడుదల చేశారని ఆగ్రహం వ్యక్తంచేశారు.కార్యక్రమంలో తెదేపా నేతలు తమ్మిశెట్టి రమాదేవి,వీరంకి గురుమూర్తి,మది ్దరాల గంగాధర్,మల్లె ఈశ్వరరావు,ధులిపాళ్ళ ఏసుబాబు,వంగర ఏడుకొండలు,గిరి గణేష్,బత్తిన శంకర్,గట్టి శ్రీనివాస్,షాహిద్ బాబు,అంకమ్మరావు,తదితర బిసి నాయకులు పెద్దఎత్తున పాల్గొన్నారు.

# గుంటూరు వార్త



లబ్ధిదారులకు వైఎస్సార్ పింఛన్ కానుక చెక్కులు అందజేస్తున్న కలెక్టర్, ఎమ్మెల్యేలు తదితరులు

# 'వైఎస్సార్ పింఛన్ కానుక'తో నిరుపేద వృద్ధులకు ఆర్థిక భరోసా

**-కలెక్టర్ ఎం.వేణుగోపాల్‌రెడ్డి**

**గుంటూరు, జనవరి 5, ప్రభాతవార్త ప్రతినిధి:** రాష్ట్రంలోని నిరుపేద అవ్వ, తాతలకు , వికలాంగులకు, దీర్ఘకాలి వ్యాధిగ్రస్థులకు ఆర్థిక భరోసా కల్పించేందుకు సిఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అర్హత నిబంధనలను సడలించి వైఎస్సార్ పెన్షన్‌కానుకను అందిస్తున్నారని జిల్లా కలెక్టర్ ఎం.వేణుగోపాల్‌రెడ్డి అన్నారు. గురువారం శ్రీ వెంకటేశ్వర విజ్ఞాన మందిరంలో గుంటూరు తూర్పు, గుంటూరు పశ్చిమ నియోజకవర్గాల వైఎస్సార్ పింఛన్ కానుక పెంపుదల వారోత్సవాల సభలో జిల్లా కలెక్టర్ ఎం.వేణుగోపాల్‌రెడ్డి, ఎమ్మెల్సీ లేళ్ల అప్పిరెడ్డి, గుంటూరు మేయర్ కావటి మనోహర్‌నాయుడు, ఎమ్మెల్యేలు ముస్తఫా, మద్దాళి గిరిధరరావు, నగరపాలక సంస్థ కమిషనర్ కీర్తిచేకూరితో కలిసిపాల్గొన్నారు. ఈసందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, రాష్ట్రంలో 2019 వరకు వృద్ధాప్య పింఛన్‌ను 65 సంవత్సరాలు వయస్సు ఉన్నవారికి రూ.2వేలు చొప్పున అందించేవారని, సిఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అధికారంచేపట్టిన వెంటనే వృద్ధాప్య పింఛన్ అర్హత వయసును 60 సంవత్సరాలకు తగ్గింటచంతోపాటు పింఛన్ నగదు రూ.2,250 పెంపుదల ప్రారంభించి, 2023 జనవరి నుంచి రూ.2,750 అందిస్తున్నారన్నారు. పింఛన్‌కు అర్హత ఉండి ఇప్పటికీ లబ్ధిపొందని వారికి కూడ పింఛన్ మంజూరుచేసేందుకు పింఛన్ పెంపుదల వారోత్సవాల నిర్వహించటం ప్రభుత్వ ప్రధాన ఉద్దేశ్యమన్నారు. పింఛన్ మంజూరు కోసం వాలంటీర్ల ద్వారా సచివాలయాల్లో దరఖాస్తు చేసుకుంటే విచారించి మంజూరు చేసి ఏటా జూన్, డిసెంబర్ నెల నుంచి నూతనంగా మంజూరుచేసి పింఛన్ల నగదు పంపిణీ ప్రారంభించటం జరుగుతుందన్నారు. అర్హత ఉనన ప్రతి ఒక్కరికీ పింఛన్‌తోపాటు ఇతర సంక్షేమ పథకాల లబ్ధిని సచివాలయం, వాలంటరీ వ్యవస్థ ద్వారా ఇంటి ముంగింటకే అందిస్తున్నామన్నారు. ప్రతి నెలా రూ.79.50 కోట్లు పెన్షన్ అందించటం జరుగుతోందన్నారు. జిల్లాలో ఏటా పెన ్షన్‌కు రూ.875 కోట్లు ఖర్చు చేయటం జరుగుతోందన్నారు. ప్రజలు సంక్షేమ పథకాలను, స్థానిక సమస్యలపై సచివాల యాల్లో ప్రతిరోజు మధ్యాహ్నం 3 నుంచి 5గంటల వరకు జరిగే స్పందన కార్యక్రమంలో అర్జీ ్లు ఇవ్వవచ్చని, అక్కడ పరిష్కారం కాకుంటే ప్రతిసోమవారం జిల్లా కార్యాలయంలో జరిగే స్పందనలోనేరుగా అర్జీలు అందించవచ్చని అనానరు. అదేవిధంగా పేదలందరికీ ఇళ్ల పథకం ద్వారా గుంటూరు నగర పాలక సంస్థ పరిధిలో దాదాపు 65 వేల మందికి పైగా ఇళ్లపట్టాలు ఇచ్చామని, వాటిలో 25వేల మందికి ఇళ్ల నిర్మాణమంజూరు చేయటం జరిగిందన్నారు. లబ్ధిదారులం దరూ వెంటనే ఇళ్ల నిర్మాణాలను వేగవంతం చేసుకుని త్వరితగతిన పూర్తిచేసుకోవాలని కోరారు. కార్యక్రమంలో ఎమ్మెల్సీ లేళ్ల అప్పిరెడ్డి, నగరపాలక సంస్థ మేయర్ కావటి శివనాగ మనోహర్‌నాయుడు మాట్లాడుతూ, దేశంలో మరెక్కడా లేని విధంగా సిఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి రాష్ట్రంలోఅనేక సంక్షేమ పథకాలను పేదలకోసం తీసుకొచ్చారన్నారు. మారె ్కట్ యార్డు ఛైర్మన్ చంద్రగిరి ఏసురత్నం, డిప్యూటీ మేయర్ సజీలా ప్రసంగించారు.తొలుత వైఎస్సార్ పెన్షన్ కానుక లబ్ధిదారులకు సిఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి సందేశాన్ని సోషల్ వెల ్ఫేర్ అసిస్టెంట్ ధనలక్ష్మి చదివి విన్పించారు. అనంతరం నూతనంగా మంజూరు



గురువారం గుంటూరు'తూర్పు', 'పశ్చిమ' నియోజకవర్గాల వైఎస్సార్ పింఛన్ కానుక పెంపుదల వారోత్సవాల సభలో జ్యోతి ప్రజ్వలన చేస్తున్న జిల్లా కలెక్టర్ ఎం.వేణుగోపాల్‌రెడ్డి

చేసిన పెన్షన్లను లబ్ధిదారులకు అతిథులు అందజేశారు. నగర పాలక సంస్థ అదనపుఎ కమిషనర్ పెద్ది రోజా, డిప్యూటీ కమిషనర్లు బి.శ్రీనివాసరావు, టి.వెంకట కృష్ణయ్య డిఆర్‌డిఎ పీడి హరిహరనాథ్, మెప్మా పీడీ వెంకటరమణ, వైఎస్సార్ సిపి నాయకులు పానుగంటిచైతన్య, గులాం రసూల్, నూరి ఫాతిమా, కార్పొరేటర్లు , సచివాలయ ఉద్యోగులు,వైఎస్సార్‌ష పెన్షన్ కానుక లబ్ధిదారులు పాల్గొన్నారు.

# కాలేయ వ్యాదుల పట్ల అప్రమత్తంగా ఉండాలి

**గుంటూరు మెడికల్, జనవరి 5, ప్రభాతవార్త :** జీర్ణకోశ సంబంధిత సమస్యల్ని తొలిదశలో గుర్తించి తగు చికిత్స తీసుకోవడం ద్వారా దీర్ఘకాలిక కాలేయ వ్యాధులనుంచి విముక్తి పొందవచ్చని కేర్‌వెల్ హాస్పటల్ నిర్వాహకులు గ్యాస్ట్రో ఎంట్రాలజిస్ట్ డాక్టర్ నాగూర్‌భాషా పేర్కొన్నారు.గురువారం స్థానిక గుంటూరు వారితోట లోని కేర్‌వెల్ హాస్పటల్ ఆధ్వర్యంలో జీర్ణకోశ వ్యాధులపై రోగులకు అవగాహన,ఉచిత వైద్యశిబిరం జరిగింది.ఈ సందర్భంగా డాక్టర్ నాగూర్‌భాషా మాట్లాడుతూ మారిన ఆధునిక జీవనశైలి జంక్ ఫుడ్,ధూమపానం,మధ్యపానం,గుట్కాల కారణ ంగా నేడు అనేకమందిలో కాలేయ సంబంధిత వ్యాధులు కనిపిస్తున్నాయన్నారు.అధిక బరుదు ఉండి



మధుమేహంతో బాధపడేవారిలో ఫ్యాటీ లివర్ సమస్యలు ఉత ్పన్నమవుతున్నాయని వివరించారు.ఫ్యాటీలివర్‌ను నివారించేందుకు సంతులిత పోషకాహారంతో పాటు క్రమం తప్పని వ్యాయామం,ఆహారపు అలవాట్లలో మార్పులు చేసుకోవడం ద్వారా కాలేయాన్ని సాధారణస్థాయికి వచ్చే అవకాశాలున్నాయన్నారు.తొలుత వైద్య శిబిరంలో రోగులను పరీక్షించి 60మందికి రూ.10వేలు ఖరీదుచేసే ఫైబ్రోస్కాన్ ఉచితంగా నిర్వహించి ఉచితంగా మందులు అందజేశారు.



ఆంధ్రప్రదేశ్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ గ్రూప్-1 సర్వీసెస్ పరీక్షల ఏర్పాట్ల నిర్వహణపై అధికారులతోసమావేశం నిర్వహించిన కలెక్టర్ ఎం.వేణుగోపాల్‌రెడ్డి (గుంటూరు-ప్రభాతవార్త ప్రతినిధి)



సమావేశంలో పాల్గొన్న అధికారులు

# అంబేద్కర్ చైర్‌లో పీహెచ్‌డి ప్రదానం



**ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం,జనవరి5, ప్రభాతవార్త:** వర్సిటీలోని సెంటర్ ఫర్ డా॥ అంబేద్కర్ ఛైర్ విభాగంలో " క్యాస్ట్, రిలిజియన్ అండ్ స్టేట్-ఎ స్టడీ ఆఫ్ లిటిల్‌కింగ్స్ డూరింగ్ ద పోస్ట్ - విజయవాడ పిరియడ్ ఇన్ రాయలసీమ" అనే అంశంపై పరిశోధన చేసినందుకు వై. కిరణ్‌కుమార్‌కు పీహెచ్‌డి డిగ్రీని ప్రదానం చేసినట్లు రీసెర్చ్ సెల్ కోఆర్డినేటర్ డా॥ పి.కిరణ్మయి తెలిపారు. కిరణ్‌కుమార్‌కు పరిశోధనలో పర్యవేక్షకులుగా ఆచార్య చల్లపల్లి స్వరూపరాణి వ్యవహరించారు.

# రైతులకు డ్రోన్ స్ప్రేయింగ్ సేవలు

**గుంటూరు, జనవరి 5, ప్రభాతవార్త :** ఆధునిక డ్రోన్లను ఉపయోగించి పురుగుమందులను పిచికారీ చేసే సర్వీస్‌ను గురువారం గుంటూరులో ప్రారంభించారు.ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో ప్రముఖ పంట రక్షణ పరిష్కార సంస్థ అదామా ఇండియా ముఖ్య కార్యనిర్వహణాధికారి షాహిన్ డ్రోన్ స్ప్రే సేవలను ప్రారంభించారు.అనంతరం ఆయన మాట్లాడుతూ డ్రోన్ స్ప్రేయింగ్ సేవల ద్వారా రైతులు తమ పంటపై మెరుగ్గా ఏకరీతిలో





సరిసమానంగా పిచికారీ చేయడంతో పాటు వ్యవసాయ కూలీల కొరతను పరిష్కరించడంలో సహాయపడతాయని ఆయన పేర్కొన్నారు.ఆధునాతన సాంకేతికత గల ఈ డ్రోన్ స్ప్రేయింగ్,రైతుల సమయాన్ని ఆదా చేస్తుందనీ అతిగా రసాయనాల ప్రభావం పడకుండా భద్రత కల్పిస్తుందనీ తెలిపారు.కార్యక్రమంలో సంస్థ ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# ఏఎన్‌యు అతిథి అధ్యాపకుల వేతనాల పెంపుపై హర్షం

**ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం,జనవరి5, ప్రభాతవార్త:** వర్సిటీలో బోధకులుగా విధులు నిర్వహిస్తున్న అతిథి అధ్యాపకులకు వేతనాలు పెరిగాయి. పెరిగిన వేతనాలపై అతిథి అధ్యాపకులు హర్షం వ్యక్తం చేశారు. గతంలో రూ.15 వేలు మాత్రమే వేతనాలు వచ్చేవి. వాటిని రూ.30 వేలకు పెంచి ఈ ఏడాది మొదటి నెలనుంచే పెరిగిన వేతనాలు తీసుకునే విధంగా అధికారులు ఆదేశాలు జారీ చేశారు. దీంతో బుధవారం అతిథి అధ్యాపకుల నెల వేతనం రూ.30వేలు వారి బ్యాంకు ఖాతాల్లోకి జమచేయబడ్డాయి. ఈ సందర్భంగా వర్సిటీలోని సుమారు 50 మంది అతిథి అధ్యాపకులు సీఎం చిత్రపటానికి గురువారం పాలాభిషేకం చేశారు. అతిథి అధ్యాపకులంతా వర్సిటీ మెయిన్‌గేట్ వద్ద సమావేశమై వేతనాల



పెంపు పట ్ల హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంలో వారు మాట్లాడుతూ గతంలో తమకు వచ్చే వేతనాలతో కుటుంబం నడపడం కష్టతరంగా ఉండేది. పెరిగిన వేతనాలు, కోవిడ్ ప్రభావం వంటి సామాజిక అంశాలలో చాలా ఇబ్బందులు పడ్డామని, ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి వల్లే తమకు వేతనాలు పెరిగాయన్నారు. ఆయన యూనివర్సిటీకి ఆచార్య పట్టేటి రాజశేఖర్‌ను వైస్-ఛాన్సలర్‌గా నియమించడంతోనే ఇది సాధ్యమైందన్నారు. ఇక తమ కష్టాలు తీరాయని, ఉద్యోగుల సంక్షేమానికి కృషి చేస్తున్న సీఎం జగన్మోహన్ రెడ్డికి, వైస్- ఛాన్సలర్ ఆచార్య రాజశేఖర్‌లకు ధన్యవాదాలు తెలిపారు. అలాగే వేతనాల పెంపుకు సహకరించిన రెక్టార్ ఆచార్య వరప్రసాదమూర్తి, రిజిస్ట్రార్ ఆచార్య బి.కరుణ, పాలకుమండలి సభ్యులకు కృతజ్ఞతలు తెలియజేశారు. తమకు అప్పగించిన బాధ్యతలను తూచ తప్పకుండ పాటిస్తూ వర్సిటీ సర్వతోముఖాభివృద్ధికి తోడ్పాటునందిస్తామన్నారు. ఈ సందర్భంలో డా॥ వసంతరావు, డా॥ రాజశేఖర్, డా॥ ముక్కంటి, డా॥ బాబు, డా॥ సుభాషిణి, డా॥ మంజుల, డా॥యశ్వంత్ రెడ్డి, డా॥ ఆశీరత్నం, డా॥ శ్యాంసన్ తదితరులు పాల్గొన్నారు.

# తిరుపతి మెడికల్ కళాశాలలో రీసెర్చి సెంటర్ ప్రారంభోత్సవం

**చిలకలూరిపేట,జనవరి5,ప్రభాతవార్త:** తిరుపతి పట్టణంలోని శ్రీబాలాజి మెడికల్ కళాశాల, ఆసుపత్రి మరియు రీసెర్చి సెంటర్‌ను ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర గవర్నర్ విశ్వభూషణ్ హరిచంద్ గురువారం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖమంత్రి విడదల రజిని, మంత్రులు నారాయణస్వామి, ఆర్‌కె రోజా, కాళహస్తి శాసనసభ్యుడు బి మధుసూదన్‌రెడ్డి, స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు పాల్గొన్నారు.



# చంద్రబాబుకు రాజ్యాధికారం ఇక రానట్లే

**--రిపబ్లికన్ పార్టీ ఆఫ్ ఇండియా స్టేట్ వర్కింగ్ ప్రెసిడెంట్ బోరుగడ్డ అనిల్‌కుమార్**

గుంటూరు విద్య, జనవరి 5, ప్రభాతవార్త : రాష్ట్రంలో చంద్రబాబుకు తిరిగి రాజ్యాధికారం రావడం సాధ్యంకాదని రిపబ్లికన్ పార్టీ ఆఫ్ ఇండియా స్టేట్ వర్కింగ్ ప్రెసిడెంట్ బోరుగడ్డ అనిల్‌కుమార్ పేర్కొన్నారు.చంద్రబాబు తనస్వార ్థరాజకీయం కోసం ప్రజల్లో అలజడులు సృష్టించేందుకు ప్రయత్నిస్తున్నారని ఆరోపించారు.అటువంటి జిమ్మిక్కులను ప్రజలు ఎవరు నమ్మే పరిస్థితిలో లేరని అన్నారు.ఒకవైపు ప్రాణాలు పోతుంటే ప్రజలు భయాందోళనకు గురవుతున్న సందర్భంలో ప్రజా సంక్షేమం భద్రత కోసం ప్రభుత్వం సభలు,సమావేశాలు,రోడ్లు షోలపై నిషేదం విదిస్తూ ప్రజాభద్రత కోసం తీసుకున్న నిర్ణయాన్ని వ్యతిరేకిస్తూ చంద్రబాబు మాట్లాడడం ఎంతవరకు సబబు అంటూ ప్రశ్నించారు.ఒకవైపు ప్రాణాలు పోతుంటే ప్రశ్నించాల్సిన పవన్‌కల్యాణ్ ఏదో సవతి తల్లి ప్రేమను ఒలికి పోసినట్లు ఉత్తరాలు రాయడం ఎంతవరకు సమంజసం అన్నారు.ఇటువంటి వ్యక్తి రాజకీయాలకు అర్హుడా అని బోరుగడ్డ ప్రశ్నించారు.రానున్న రోజుల్లో వైసీపీ పార్టీ విజయంలో తనవంతు కీలకపాత్ర పోషిస్తూ కృషిచేస్తానని బోరుగడ్డ అనిల్‌కుమార్ తెలియజేశారు.

# కాకాని శివాలయంలో ప్రత్యేక పూజలు

**పెదకాకాని, జనవరి. 5, ప్రభాత వార్త:** కాకాని శివాలయంలో గుంటూరు నగర మేయర్ కావటి మనోహరనాయుడు గురువారం శ్రీభ్రమరాంబ శ్రీమల్లేశ్వరస్వామి వార్లను దర్శించుకున్నారు. అలయ ంప్రదక్షణ అనంతరము శ్రీభ్రమ రాంబ సమేతశ్రీమల్లేశ్వర స్వామి వార్లుకు ప్రత్యేకపూజలు జరిపించారు,అలయ అర్చకస్వాములు,వేద పండితులు, మేయర్ కు వేద ఆశీర్వచనము చేసిశ్రీ స్వామి వారి శేషవస్త్రము,మహ ప్రసాదము అందజేసినారు. సంపత్‌నగర్ నుండి కాలినడకన దేవస్థానమునకు వచ్చి మేయర్ మొక్కు తీర్చుకున్నారు.


వార్త VAARTHA CLASSIFIEDS

CHANGE OF NAME

★ I, V USHA SRI (Existing name of spouse as per change of Next of Kin in Record/Service document), spouse of JC-671291M Sub V Satyanarayana Charyulu (husband name), resident of H.No- 6-14, Library Street, Near Vishnu Temple, Kuchipudi (Village & Post), District – Guntur, Andhra Pradesh, PIN-522313 have changed my name from V USHA SRI (existing name of spouse as per change of Next of Kin in Record/Service document) to VEDANTHAM USHASRI (Proposed/adopted new name) vide Affidavit dated 03/01/2023 before Shri R Ratnapaul, Notary at Tenali (name and place of the Notary/Court).
(Ro.No.47178)

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగినరీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో "వార్త" దినపత్రికకు ఏ విధమైనసంబంధం లేదు.

# 7న తెనాలిలో మాధవ్‌పెద్ది జయంతి వేడుక

## సినీ ప్రముఖులకు పురస్కారం



**తెనాలి, జనవరి 5, ప్రభాత వార్త :** ఈనెల 7వ తేదిన ఎన్‌విఆర్ కళ్యాణ మండపంలో సాయంత్రం ప్రముఖ సినీ గాయకుడు స్వర్గీయ మాధవపెద్ది సత్యం శత జయంతి వేడుక జరుగుతుందని మాజీ మంత్రి ఆలపాటి రాజేంద్రప్రసాద్ అన్నారు. గురువారం స్థానిక టిడిపి కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేఖర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ మాధవపెద్ది జయంతి వేడుకల్లో ప్రముఖ సినీ నేపథ్య గాయని ఎస్‌పి శైలజ, సినీ సంగీత దర్శకులు మాధవపెద్ది సురేష్‌లకు పురస్కారం జరుగుతుందని కార్యక్రమ పర్యవేక్షకులుగా మాధవపెద్ది కుమారుడు మాధవపెద్ది మూర్తి వ్యవహరిస్తారని అన్నారు. ముఖ్య అతిధులుగా మండలి బుద్ధ ప్రసాద్, గౌరవ అతిధిగా తోటకూర ప్రసాద్, ఆత్మీయ అతిధులుగా పాతూరి నాగభూషణం, ధర్మ ప్రచారక్ రామినేని, పొత్తురు రంగారావు, సినీ నటి జయలలిత, హాజరవుతారని అన్నారు. సమావేశంలో ఈదర వెంకట పూర్ణచంద్, కుదరవల్లి శ్రీనివాసరావు, మహ్మద్ ఖుద్దూస్, ఏలూరి శేషగిరిరావు తదితరులు పాల్గొన్నారు.

# ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో 8న ముగ్గుల పోటీలు



**తెనాలి, జనవరి 5, ప్రభాత వార్త :** ఈనెల 8వ స్థానిక కన్యకాపరమేశ్వరి అమ్మవారి దేవస్థానంలో సంక్రాంతి పండుగను పురస్కరించుకుని ముగ్గుల పోటీల నిర్వహిస్తున్నట్లు మహిళా సంఘం అనుబంధ సంస్థలు ఈ కార్యక్రమంలో పాల్గొన్నట్లు ఆర్యవైశ్య సంఘం పట్టణ అధ్యక్షుడు బి.శ్రీనివాసరావు తెలిపారు. పోటీలలో పాల్గొనే వామెటీరియల్సు వారే స్వయంగా తెచ్చుకోవాలని ఆయన కోరారు. కార్యక్రమంలో ఆర్యవైశ్య మహిళా సంఘం అధ్యక్షురాలు కొండవీటి లక్ష్మీపద్మావతి, కార్యదర్శి ఆలమూరి పూజ, కోశాధికారి ఎ.గోవర్ధనలక్ష్మీ, చుండూరు లక్ష్మీ, బొంతల ధనలక్ష్మీ, చుండూరు నాగదుర్గ, కొల్లా గురునాథ గుప్తా, ఎ.పూర్ణచంద్రరావు తదితరులు పాల్గొన్నారు.

# జగ్గడిగుంటపాలెంలో ఆలపాటి రచ్చబండ



**తెనాలి, జనవరి 5, ప్రభాత వార్త :** జగ్గడిగుంటపాలెంలో గురువారం మాజీ మంత్రి ఆలపాటి రాజేంద్రప్రసాద్ రచ్చబండ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామస్తులు ఆయనకు పూలమాల వేసి ఘన సత్కారం చేశారు. ఆలపాటి మాట్లాడుతూ పేదలను నిలువు దోపిడి చేస్తుందని, ఇంటి పన్నులు, కరెంటు బిల్లులు, ఆర్టీసి చార్జీలు, నిత్యావసరాల ధరలు, పెంచి ప్రజా వ్యతిరేక పరిపాలన సాగిస్తుందని రానున్న ఎన్నికల్లో వైసిపిపి ఓడించాలని ఆయన పిలుపునిచ్చారు. కార్యక్రమంలో స్థానికులు, పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# మహాత్మా శాంతి సేవ ఆశ్రమ భవన నిర్మాణానికి రూ.9లక్షలు విరాళం



**తెనాలి, జనవరి 5, ప్రభాత వార్త :** స్థానిక మహాత్మ శాంతి సేవ భవన నిర్మాణానికి రూ.9లక్షలు విరాళాన్ని ట్రస్టీ ఉపాధ్యక్షులు గురువారం అత్తలూరి బాలమురళీకృష్ణ, నిర్వాహకుడు వజ్రాల రామలింగాచారికి అందజేశారు. కార్యక్రమంలో ట్రస్టీలు సంగిరెడ్డి కన్నెగంటి బసవయ్య చౌదరి, కోడూరి వెంకట రామయ్య, అత్తలూరి అమర్నాథ్ తదితరులు పాల్గొన్నారు.

# కొత్త పెన్షన్లు లబ్ధిదారులకు అందజేత



**తెనాలి, జనవరి 5, ప్రభాత వార్త :** మండల పరిధిలోని పెదరావూరు గ్రామంలో గురువారం కొత్తగా మంజూరైన పెన్షన్లను ఎమ్మెల్యే అన్నాబత్తుని శివకుమార్ స్వయంగా అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమాన్ని సద్వినియోగం చేసుకొని, ప్రభుత్వానికి అండగా నిలవాలని కోరారు. ఇంతే కాకుండా ప్రభుత్వం నుంచి అనేక సంక్షేమ పథకాలను అర్హత కలిగిన లబ్ధిదారులకు ఎప్పటికప్పుడు వివరాలు సేకరించి అందజేస్తామని అన్నారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

# సంజీవరావుకి సత్కారం



**తెనాలి, జనవరి 5, ప్రభాత వార్త :** పెమ్మసాని థియేటర్‌లో జరుగుతున్న ఎన్టీఆర్ శత దినోత్సవ మహోత్సవ కార్యక్రమంలో సాంఘీక, నాటక, లఘు చిత్ర కళాకారుడు మేరుగ సంజీవరావును తెలుగుదేశం పార్టీ నాయకులు ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో కె.రాజా, జి.వంశీ, ప్రదీప్, యేసురాజు, సిద్దార్ధ, డి.బాలస్వామి, ప్రసన్నకుమార్, కనపర్తి బాబురావు, జి.సుబ్బారావు, బి.మోహన్‌రావు, ఈదర శ్రీనివాసరావు, డి.భవాని, రాఘవరావు, ప్రసాద్, మెరుగు రాజు, సుబ్బారావు, శ్రావణ్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# పేద ప్రజల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

**కొల్లిపర,జనవరి 5 ప్రభాతవార్త:** పేద ప్రజల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయమని ఎమ్మెల్యే అన్నాబత్తుని శివకుమార్ పేర్కొన్నారు.గురువారం మండల కేంద్రం కొల్లిపర మండల పరిషత్ కార్యాలయంలో నూతనంగా మంజూరైన పించన్లు పంపిణీ కార్యక్రమంలో ఆయన పాల్గొని ప్రసంగించారు.ఎంపీడీఓ శ్రీనివాసులు అద్యక్షతన జరిగిన కార్యక్రమంలో శివకుమార్ మాట్లాడుతూ సంక్షేమాన్ని పొందిన ప్రతి ఒక్కరూ ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డిని గుర్తించుకోవాలన్నారు. వృద్ధాప్యంలో ఉన్న పేదవారిని ఆదుకోవాలన్నదే రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి ధ్యేయమన్నారు.కొల్లిపర మండలంలో ప్రస్తుతం 9 వేల 740 పెన్షన్లు ఇస్తున్నట్లు తెలిపారు. నూతనంగా కొల్లిపర మండలానికి 293 కొత్త పెన్షన్లు మంజూరైనట్లు చెప్పారు.మాజీ ఎంపీ మోదుగుల వేణుగోపాలరెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత సంక్షేమాన్ని పొందిన ప్రతి ఒక్కరిపై ఉందన్నారు.వృద్ధాప్యంలో ఉన్నవారికి మరింత ఆసరా కల్పించాలన్నదే ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి ధ్యేయమన్నారు.అనంతరం ఎమ్మెల్యే శివకుమార్,మాజీ ఎంపీ వేణుగోపాలరెడ్డి,ఎంపీపీ భీమవరపు పద్మావతి నూతనంగా మంజూరైన పెన్షన్లను పంపిణీ చేసారు.కార్యక్రమంలో తెనాలి ఎంపిపి శ్రీనివాసరావు,తహశీల్దార్ నాంచారయ్య,మండల ఉపాధ్యక్షుడు అద్దంకి బోసుబాబు,మండల కన్వినర్ ఆరిగ చంద్రశేఖర్‌రెడ్డి,సర్పంచ్‌లు పిల్లి రాధిక,అంబటి సంధ్యాదేవి,బొంతు వేణుగోపాలరెడ్డి,సిద్దెల చంద్రబోస్,ఉప సర్పంచ్‌లు అవుతు పోతిరెడ్డి,మర్రెడ్డి బ్రహ్మారెడ్డి,మాజీ ఎంపీటీసీలు భీమవరపు సంజీవరెడ్డి,పచ్చవ రమేష్,వివిధ గ్రామాల సర్పంచ్‌లు,ఎంపీటీసీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు



# బాపట్ల జిల్లా వార్త



• వేమూరు • రేపల్లె • బాపట్ల • పర్చూరు • అద్దంకి • చీరాల

# యువతను నట్టేట ముంచిన వైకాపా

## - జనసేన మహిళా కోఆర్డినేటర్ పార్వతీనాయుడు

**పొన్నూరు, జనవరి 5,ప్రభాతవార్త:** తాను అధికారంలోకి వస్తే ప్రతి సంవత్సరం నిరుద్యోగులను ఆదుకొనేందుకు జాబ్ క్యాలెండర్‌ను విడుదల చేస్తానని చెప్పిన ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి యువతను నట్టేట ముంచారని జనసేన పార్టీ మహిళ కోఆర్డినేటర్ బోని పార్వతీనాయుడు దుయ్యబట్టారు. గురువారం జరిగిన విలేకర్ల సమావేశంలో ఆమె మాట్లాడారు. ప్రభుత్వ వైఫల్యాలను ప్రతిపక్షాలు ఎండగట్టకుండా జీవో నెం.1తెచ్చి పోలీసులతో అణచివేస్తున్నారన్నారు. ప్రభుత్వం ఎంత మంది పోలీసులను, చట్టాలను తెచ్చినా ప్రజలు భయపడే పరిస్థితిలో లేరన్నారు. ఈ నెల 12వ తేదీన శ్రీకాకుళం జిల్లా రణస్థలంలో జనసేన పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ నిర్వహించ తలపెట్టిన యువశక్తి భారీ బహిరంగ సభను విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో భారీ ఎత్తున పాల్గొని జగన్మోహనరెడ్డికి బుద్ధి చెప్పేలా యువత, ప్రజలు, మరీ ముఖ్యంగా వీర మహిళలు పాల్గొనాలని పార్వతీనాయుడు పిలుపునిచ్చారు. సమావేశంలో పార్టీ వీర మహిళలు పాల్గొన్నారు.




# మునిసిపాలిటీలో జరిగిన అవినీతి అక్రమాలపై విచారణ చేయాలి

## -మాజీ ఎమ్మెల్యే ధూళిపాళ్ళ నరేంద్రకుమార్ డిమాండ్

**పొన్నూరు, జనవరి 5,ప్రభాతవార్త:** మునిసిపాలిటీలో జరిగిన అవినీతి అక్రమాలపై విచారణ చేపట్టాలని మాజీ ఎమ్మెల్యే ధూళిపాళ్ళ నరేంద్రకుమార్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. స్థానిక రెండవ వార్డులో గురువారం జరిగిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు. వైకాపా ప్రభుత్వం అధికారంలోకి వచ్చి మూడున్నరేళ్ళు అయినప్పటికీ పట్టణంలో ఎలాంటి అభివృద్ధి జరగలేదన్నారు. ప్రస్తుతం పట్టణంలో ఉన్న అభివృద్ధి అంతా టిడిపి హయాంలో జరిగిందేనన్నారు. ఏ వార్డులో చూసినా కాలువలు, రోడ్లు, తదితర సమస్యలు దర్శనమిస్తూనే ఉన్నాయన్నారు. ప్రభుత్వం పథకంలో ఇంటి నిర్మాణం చేసుకొనేవారికి టిడిపి హయాంలో రూ.2.25లక్షలు ఇస్తే ప్రస్తుతం రూ.1.50లక్షలు ఇస్తుందని, ప్రస్తుతం మెటీరియల్ కాస్ట్ పెరిగిన నేపథ్యంలో ప్రభుత్వం ఇచ్చే సాయం ఏ విధంగా సరిపోతుందని ప్రశ్నించారు. 2017-2018లో ఇంటి నిర్మాణాలు చేపట్టిన వారికి ప్రస్తుత ప్రభుత్వం బిల్లులు ఇవ్వకుండా ఇబ్బందులు పెడుతుందన్నారు. బిల్లు పొందాలంటే తప్పనిసరిగా వైకాపా ముద్ర వేయించుకోవాలని చెప్పడం శోచనీయమన్నారు. పేదలకు ఇచ్చే పెన్షన్లను కూడా ఏవో కుంటి సాకులతో తొలగిస్తున్నారన్నారు. అర్హులకు కూడా పెన్షన్లు అందించలేని దుస్థితి ఈ ప్రభుత్వానిదన్నారు. తల్లిదండ్రుల నుంచి వారసత్వంగా వచ్చిన ఇంటిని చూపించి పెన్షన్ ఆపేయడం సరైన చర్యేనా అని ప్రశ్నించారు. వైకాపా ప్రభుత్వం ప్రచార ఆర్భాటాలకు పెట్టే ఖర్చు పేదలకు ఉపయోగిస్తే ఎంతో మందికి ఆసరగా నిలుస్తుందన్నారు. పట్టణానికి ఈ మూడున్నర సంవత్సరాల నుంచి వచ్చిన నిధులు ఎమ్మెల్యే, మునిసిపల్ కమిషనర్ నుండి కింది స్థాయిసిబ్బంది వరకు ఎవరి ఇష్టం వచ్చినట్లు వారు దోచుకొంటున్నారన్నారు. ఈ నిధులు దుర్వినియోగంపై పూర్తిస్థాయిలో విచారణ చేస్తే అవినీతి బోగోతం బయటపడుతుందన్నారు. మునిసిపాలిటీకి ఏదైనా పనిమీద వస్తే సమాధానం చెప్పే నాధుడే కరవయ్యారన్నారు. ఒక్కమాటలో చెప్పాలంటే అవినీతికి ఆలవాలం మునిసిపాలిటీ అని చెప్పారు. సమావేశంలో మాజీ కౌన్సిలర్లు తానికొండ పద్మావతి, ఆకుల సాంబశివరావు, యరసాని శ్రీరామమూర్తి, నాయకులు బొర్రు రామారావు, బండ్లమూడి బాబూరావు, పఠాన్ అహ్మద్‌ఖాన్, తానికొండ దుర్గయ్య, అడపా శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.



# కార్మికులకు ఈఎస్ఐ కార్డుల పంపిణీ



**పొన్నూరు, జనవరి 5,ప్రభాతవార్త:** ప్రతి కార్మికుడు ప్రతి నెలా తన ఆరోగ్యం పట్ల కొద్దిసేపు శ్రద్ధ పెట్టాలని సిఐటియు మండల కార్యదర్శి నిమ్మకూరి రమేష్‌బాబు సూచించారు. మునిసిపల్ కార్మికులకు గురువారం ఈఎస్ఐ కార్డులను అందజేశారు. ఈ సందర్భంగా రమేష్‌బాబు మాట్లాడుతూ ప్రతి నెల హెల్త్ చెకప్‌కోసం ఈ కార్డును ఉపయోగించుకోవాలని కోరారు. కార్మికులు క్షేమంగా ఉన్నప్పుడే ప్రజలంతా క్షేమంగా ఉంటారని చెప్పారు. ఈకార్యక్రమంలో పలువురు సిఐటియు నాయకులు, కార్మికులు పాల్గొన్నారు.

# రికార్డులను పరిశీలించిన ఎంఈఓ



**పొన్నూరు, జనవరి 5,ప్రభాతవార్త:** అన్ని పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు వారి పరిధిలోని విద్యార్థులకు సంబంధించిన రికార్డులను సక్రమంగా నిర్వహించాలని మండల విద్యాశాఖాధికారి రుద్రపాటి శోభాచంద్ ఆదేశించారు. మండల పరిధిలోని చింతలపూడి గ్రామంలోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలను గురువారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా నాడు-నేడు ఫేజ్-2 పనుల పనితీరును పరిశీలించారు. విద్యార్థులను తరగతుల వారీగా ప్రగతిని పరిశీలించారు. ఎస్ఎ-2 పరీక్షల నిర్వహణను పరిశీలించారు. అనంతరం మధ్యాహ్న భోజన పథకాన్ని పరిశీలించారు. విద్యార్థులచే తయారు చేసిన వివిధ రకాల ప్రయోగాలను ఆయన పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. మధ్యాహ్న భోజన నిర్వాహకులు విద్యార్థులకు సంబంధించిన మెనూను పక్కాగా అమలు జరిగేలా చూడాలన్నారు.విద్యార్థులకు నచ్చే విధంగా ఆహార పదార్ధాలను తయారు చేసి వడ్డించాలన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు వెంకటేశ్వరరావు,సిఆర్పీ దేవరపల్లి దాసు తదితరులున్నారు.

# సమస్యల పరిష్కారంలో ప్రభుత్వం విఫలం

**పొన్నూరు, జనవరి 5,ప్రభాతవార్త:** ప్రజలకు సుపరిపాలన అందించడంలోనూ, ప్రజా సమస్యల పరిష్కారంలోనూ వైఎస్సార్ కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని మాజీ ఎమ్మెల్యే ధూళిపాళ్ళ నరేంద్రకుమార్ అన్నారు. పట్టణంలోని రెండవ వార్డులో గురువారం ఇదేం ఖర్మ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా నరేంద్రకుమార్ ఇంటింటికి తిరిగి ప్రభుత్వ వైఫల్యాలకు సంబంధించిన కరపత్రాలను పంపిణీ చేశారు. తాము ఇదేం ఖర్మ కార్యక్రమంలో ప్రజలను కలుస్తున్నప్పుడు అనేక సమస్యలు తమ దృష్టికి తెస్తున్నారన్నారు. వార్డుల్లో తాగునీరు, రోడ్లు, కాలువలు ఇలా అనేక సమస్యలను ఏకరవుపెడుతున్నారన్నారు. ఒక్క ఛాన్సు ఇవ్వండి అధికారంలోకి వస్తే ఎంతో మేలు చేస్తామని నమ్మించి ఓట్లు వేయించుకొని సమస్యలను పరిష్కరించకుండా మోసం చేశారని ప్రజలు చెప్తున్నారన్నారు. రానున్న కాలంలో టిడిపిని గెలిపించేందుకు సిద్ధంగా ఉన్నారన్నారు. అన్నా నరేంద్రన్న ఈసారి మా ఓటు మీకే అన్నా అంటూ పలువురు యువకులు, మహిళలు నరేంద్రకు స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్లు తానికొండ పద్మావతి, యరసాని శ్రీరామమూర్తి, పిన్నమనేని కోటేశ్వరరావు, ఆకుల సాంబశివరావు, తానికొండ దుర్గయ్య, తానికొండ సాయి, తోట ప్రసాద్, అడపా శ్రీనివాసరావు, బండ్లమూడి బాబూరావు, బొర్రు రామారావు, లక్ష్మీనారాయణచౌదరి, ఫిరోజ్‌ఖాన్, బాజిసాహెబ్, పఠాన్ అహమ్మద్‌ఖాన్ తదితరులు పాల్గొన్నారు.



# ఇండియన్ సైన్స్ కాంగ్రెస్‌లో ఏపి ఎస్ఆర్ఎం

## --ప్రత్యేక అవగాహన సెంటర్‌కు విశేష ఆదరణ

**మంగళగిరి, జనవరి 5, ప్రభాతవార్త :** మహారాష్ట్రలోని నాగపూర్ ఆర్డీఎం యూనివర్సిటీలో జరుగుతున్న 108వ ఇండియన్ సైన్స్ కాంగ్రెస్‌కు వివిధ రాష్ట్రాలనుండి వచ్చే విద్యార్థుల కోసం ఏపి ఎస్ఆర్ఎం యూనివర్సిటీ ఏర్పాటు చేసిన ప్రత్యేక ప్రచార,అవగాహన కేంద్రానికి విశేషమైన స్పందన లభిస్తుంది.ఈనెల 3న ప్రధానమంత్రి నరేంద్రమోడి దృశ్యమాధ్యమ పద్ధతిలో 108వ ఇండియన్ సైన్స్ కాంగ్రెస్‌ను ప్రారంభించారు.కేంద్రమంత్రి నితిన్ గడ్కరీ,మహారాష్ట్ర గవర్నర్ భగత్‌సింగ్ కొశ్యారీ,ముఖ్యమంత్రి ఏక్‌నాద్ షిండే,ఉప ముఖ్యమంత్రి దేవేంద్రఫడ్నవీస్ లు ముఖ్యఅతిధులుగా హాజరై సైన్స్ కాంగ్రెస్ ప్రారంభ కార్యక్రమానికి వివిధ రాష్ట్రాలనుంచి పెద్దసంఖ్యలో విద్యార్థులు,శాస్త్రవేత్తలు,పరిశోధనా రంగ నిపుణులు తరలి వచ్చారు.డిఆర్‌డివో,సీఎస్ఐఆర్;ఇస్రో వంటి దేశ రక్షణ,పరిశోధనా రంగ సంస్థలతోపాటు దేశం నలుమూలల నుంచి వచ్చిన పలు విద్యా,వ్యాపార సంస్థలు సైన్స్ కాంగ్రెస్ ప్రాంగణంలో ప్రత్యేక అవగాహన కేంద్రాలను ఏర్పాటు చేశారు.ఇందులో భాగంగా ఏపి ఎస్ఆర్ఎం యూనివర్సిటీ బోధన,పరిశోధన లక్ష్యమన్న నినాదంతో ఉన్నత విద్యాప్రాముఖ్యతలను తెలియజేస్తూ సెంటర్‌ను ఏర్పాట చేసింది.ఇంజినీరింగ్,లిబరల్ ఆర్ట్స్,స్కూల్‌ఆఫ్ బిజినెస్ కోర్సుల్లో ఎస్ఆర్ఎం అందిస్తున్న విద్యా విధానం,ఉద్యోగ,ఉపాధి అవకాశాల గురించి నాగపూర్ ఏరియా మేనెజర్ అనూప్ కుమార్ విద్యార్థులకు వివరించారు.ప్రత్యేకంగా ఏర్పాటుచేసిన ఎల్ఈడి స్క్రీన్ ద్వారా విద్యార్థుల సందేహాలను నివత్తి చేశారు.నాగపూర్,గడ్చిరోలీ,అమరావతి,విదర్భ,బండారా,పూనే,కొల్హాపూర్ చత్తీస్‌గడ్ ప్రాంతాల నుంచి వేలాదిమంది విద్యార్థులు సైన్స్ కాంగ్రెస్‌కు హాజరై ఎస్ఆర్ఎం సెంటర్‌ను సందర్శించి కోర్సుల వివరాలను తెలుసుకుంటున్నారు.






**మంగళగిరి, జనవరి 5, ప్రభాతవార్త :** మహారాష్ట్రలోని నాగపూర్ ఆర్టీఎం యూనివర్సిటీలో ఈనెల 3న ప్రారంభమైన 108వ ఇండియన్ సైన్స్ కాంగ్రెస్ అసోసియేషన్ సదస్సులో ప్రధానమంత్రి ప్రిన్సిపల్ సైంటిఫిక్ అడ్వైయజర్ ప్రొఫెసర్ అజయ్ సూద్‌కు ప్రఖ్యాత శాస్త్రవేత్త అశుతోష్ ముఖర్జీ అవార్డును ప్రధానం చేస్తున్న ఇండియన్ సైన్స్ కాంగ్రెస్ జనరల్ ప్రెసిడెంట్ డాక్టర్ విజయలక్ష్మీ సక్సేనా,ఏపి ఎస్ఆర్ఎం యూనివర్సిటీ ప్రొఫెసర్ వైస్ చాన్సలర్ ఆచార్య డి.నారాయణరావులు.

# దహన సంస్కారాల భవనం శ్లాబు నిర్మాణ పనులు పూర్తి



**తాడేపల్లి, జనవరి 5, ప్రభాతవార్త :** మంగళగిరి-తాడేపల్లి నగరపాలక సంస్థ పరిధిలోని యర్రబాలెం హిందూ స్మశాన వాటిక అభివృద్ధి పనుల్లో భాగంగా దహన సంస్కారాల భవనం శ్లాబు నిర్మాణ పనులు పూర్తయ్యాయి.హిందూ స్మశాన వాటిక అభివృద్ధి కి ఎమ్మెల్యే ఆళ్ళరామకృష్ణారెడ్డి సుమారు రూ.28లక్షల నిధులను కేటాయించారు.ఇప్పటికే స్మశాన వాటిక ఆవరణలో గ్రావెల్ ఫిల్లింగ్,ప్రహరీగోడ నిర్మాణం పనులు పూర్తి కాగా గురువారం దహన సంస్కారాల భవనం శ్లాబు నిర్మాణ పనులు కూడా పూర్తి అయ్యాయి.త్వరలోనే అంతర్గత సీసీ రోడ్లు నిర్మాణం,విద్యుత్ సౌకర్యంతోపాటు మొక్కలు నాటి పచ్చదనంతో పార్కు తరహాలో తీర్చిదిద్దనున్నారు.కాగా స్మశాన వాటికాభివృద్ధికి నిధులు కేటాయించడంతో పాటు మృతుల అంత్యక్రియలకు ఎటువంటి ఇబ్బందులు కలుగకుండా చర్యలు తీసుకున్న ఎమ్మెల్యే ఆర్కేకు స్థానిక ప్రజలు కృతజ్ఞతలు తెలిపారు.

# అభివృద్ధి వ్యతిరేక విధానాలతో తీవ్రంగా నష్టపోయిన బిసిలు

**కొల్లూరు, జనవరి 5, ప్రభాతవార్త:** రాజకీయ పార్టీలు అనుసరిస్తున్న అభివృద్ధి వ్యతిరేక విధానాలతో రాష్ట్రంలోని బిసిలు తీవ్రంగా నష్టపోయారని బిసి సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు కేసన శంకరరావు అన్నారు. గురువారం వేమూరునియోజకవర్గ అధ్యక్షుడు మురాల వాసుదేవ్ అధ్యక్షతన కొల్లూరు మండలంలో నిర్వహించిన విలేకర్ల సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడుతూ పాలక పార్టీలు బిసి సమాజంపై ఉన్న చిన్నచూపు కారణంగానే బిసిలు ఆర్థికంగా, రాజకీయంగా నష్టపోయారని ఆయన విమర్శించారు. అతిపెద్ద ఓటు బ్యాంక్ అయిన బిసి సామాజిక వర్గ ఓట్లతోనే గద్దెనెక్కిన రాజకీయపార్టీలు ఏరుదాటిన తర్వాత తెప్పతగలేశారన్నారు. పాలక పక్షపార్టీలు బిసిలపై అనుసరిస్తున్న అభివృద్ధి వ్యతిరేక విధానాలపై నిరసన వ్యక్తం చేస్తూ జనవరి 7న తెనాలిలో అన్ని బిసి కులసంఘ నాయకులను కలుపుకుని భారీ నిరసన ర్యాలీ నిర్వహిస్తున్నామన్నారు. ఈ సమవేశంలో రాష్ట్రయువజన అధ్యక్షుడు కుమ్మరి క్రాంతికుమార్, ఉపాధ్యక్షుల రాజ్‌కిరణ్, మురాల వాసుదేవ్, పోతార్లంక రాజేష్, తొలిసూరి సాయినిరంజన్, తదితరులు పాల్గొన్నారు.



# దేవుని సేవకు అంకితమైన జీవితాంతం ఆయన సేవలో కొనసాగిన మహనీయుడు

## పినపాటి ఐజాక్




**తెనాలి, జనవరి 5, ప్రభాత వార్త :** దేవుని సేవకు అంకితమైన జీవితాంతం ఆయన సేవలో కొనసాగిన మహనీయుడు పినపాటి ఐజాక్ అని పలువురు ఫాస్టర్లు పేర్కొన్నారు. పినపాటి ఐజాక్ ప్రథమ జ్ఞాపకార్థం కూడిక సందర్భంగా రాక్ గాస్పల్ చర్చి ఆవరణలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో తెనాలి, వివిధ ప్రాంతాలకు చెందిన పాస్టర్లు, సంఘస్తులు పాల్గొని ఆయన సేవలను కొనియాడారు. వివాహం కూడా చేసుకోకుండా పూర్తి స్థాయి జీవితాన్ని దేవునికి అంకితం చేసి సువార్తను ప్రకటించిన ఐజాక్ అందరికీ ఆదర్శనీయుడని అన్నారు. విదేశాల్లు కూడా తన సువార్తను ప్రకటించి అనేక మందికి రక్షణలోకి నడవడానికి బాటలు వేశారన్నారు. పేదలంటే ఆయనకు ఎనలేని మక్కువ అని, పేదలు, అనాధలు, వృద్దులు, బాధితుల కోసం తన వంతు సహాయ సహకారాలు అందించారన్నారు. అదే విధంగాగాస్పల్ చర్చ్ అభివృద్ధికి ఎంతో కృషి చేశారని, కొనియాడారు. క్రీస్తు చెప్పిన శాంతి, సమాధానం, ప్రేమ, కరుణను ఆయన బోధించారని తెలిపారు. ఈ సందర్భంగా ఐజాక్ చేసిన సేవలను పాస్టర్‌లతో పాటు సంఘస్తులు అభిమానులు గుర్తు చేసుకుని ఘన నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమానికి తెనాలి టౌన్ ఫాస్టర్స్ గాస్పల్ వర్కర్స్ అసోసియేషన్ ప్రెసిడెంట్ బిషప్ పినపాటి జాన్‌పాల్ అధ్యక్షత వహించి తన సోదరుడు చేసిన సేవలను, ఆయన సంఘ అభివృద్ధికి చేసిన సేవలను వివరించారు. కార్యక్రమంలో పాస్టర్లు ఇమ్మానుయేలు దాసు, చిలక జాన్ వరప్రసాద్, ఆనంద్ అన్న, పాముల పరంజ్యోతి, యోబు, అబ్రహం, పినపాటి గంగారావు, యోహాను, మోసే భాస్కరరావు, జయరాజ్, శ్రీనివాసరావు, సైదారావు, అభిమానులు సంఘస్తులు పాల్గొని మాట్లాడారు.

# రక్తహీనతపై అవగాహన సదస్సు

**తెనాలి, జనవరి 5, ప్రభాత వార్త :** ఐసిడిఎస్ ఆధ్వర్యంలో స్థానిక 44,45,46సచివాలయాల్లో రక్తహీనతపై అవగాహన సదస్సు జరిగింది. పిల్లలు పౌష్టికమైన ఆహారం తీసుకోవాలని బరువు, ఎత్తు వంటి విషయాల్లో అవగాహన కల్పించి బాలింతలకు తగు సూచనలు, సలహాలు ఇచ్చారు. కార్యక్రమంలో సూపర్‌వైజర్ సుచిత్ర, ఎఎన్ఎం సుజాత, సునీత, సువర్ణకుమారి, అంగన్‌వాడీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## టిడిపి ఆధ్వర్యంలో 12వ వార్డులో ఇదేంఖర్మ మన రాష్ట్రానికి కార్యక్రమం



**చిలకలూరిపేట, జనవరి5, ప్రభాతవార్త:** టిడిపి జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబునాయుడు, టిడిపి రాష్ట్ర ఉపాధ్యక్షుడు ప్రత్తిపాటి పుల్లారావు ఆదేశాల మేరకు 12వ వార్డులో ఇదేంఖర్మ మన రాష్ట్రానికి కార్య క్రమాన్ని బుధవారం రాత్రి నిర్వహించారు. ఈ సందర్భంగా వార్డులో పార్టీ నాయకలు తిరుగుతూ జగన్ ప్రభుత్వం చేస్తున్న ఆరాచకాలను, ప్రజలను ఏ విధంగా దోచుకుతింటున్న విధానం గురించి వివరించారు. ప్రజల సమస్యలు పట్టించుకోకుండా ప్రభుత్వం ఏ విధంగా వ్యవహరిస్తుందో ప్రజలకు వివరించారు. ఈ కార్యక్రమంలో టిడిపి రాష్ట్ర ఎస్సి సెల్ ఆర్గనైజింగ్ కార్యదర్శి జరుగుమల్లి చెన్నయ్య, టిడిపి నాయకలు గట్టుపల్లి మాణిక్యరావు, దార్ల సుబ్బారావు వివిధ హోదాలలో ఉన్న పార్టీ నాయకలు పాల్గొన్నారు.

## ప్రజాస్వామ్య హక్కులకోసం పోరాడేవ్యక్తుల నోరు నొక్కటానికే చీకటి జీవో

### సిపిఐ నాయకుల విమర్శ



**చిలకలూరిపేట, జనవరి5, ప్రభాతవార్త:** ప్రజాస్వామ్య హక్కులకోసం పోరాడేవ్యకు ్తల నోరు నొక్కటానికే చీకటి జీవో ప్రభుత్వం తీసుకువచ్చిందని, దానిని ఉపసంహరించేవరకు ఉద్యమం కొనసాగిస్తామని సిపిఐ ఏరియా కార్యదర్శి నాగబైరు సుబ్బాయమ్మ స్పష్టం చేశారు. గురువారం రాష్ట్ర ప్రభుత్వం తీసుకువచ్చిన జివోకు వ్యతిరేకంగా పార్టీ కార్యాలయం నుంచి నరసరావుపేట సెంటర్‌వరకు నిరసన ప్రదర్శన నిర్వహించారు. అనంతరం జివో ప్రతులను దగ్దం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా రైతు సంఘం అధ్యక్షుడు తాళ్లూరి బాబూరావు, ఏఐటియుసి ఏరియా అధ్యక్ష కార్యదరు ్శలు పేలూరి రామారావు, దాసరి వరహాలు, మహిళా సమాఖ్య ఏరియా కార్యదర్శి చెరుకుపల్లి నిర్మల, సిపిఐ నాయకలు బొంతా భగత్‌సింగ్, బి శేషయ్య, ఆరాధ్యుల రామకృష్ణ, తంగిరాల జీవరత్నం, చౌటుపల్లి నాగేశ్వరారవు, లలితకుమారి, శివలీల, నాయుడు శివకుమార్, జి సుబ్బాయమ్మ, టి నరసమ్మ, కే వెంకటేశ్వర్లు, నాజర్, శామ్యూల్ పాల్గొన్నారు.

## ఎయంజి జూనియర్ కళాశాలలో అల్లూరి జయహే కార్యక్రమం



**చిలకలూరిపేట, జనవరి5, ప్రభాతవార్త:** పట్టణంలోని ఎయంజి జూనియర్ కళాశాలలో గురువారం చిలకలూరిపేట రోటరిక్లబ్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న అల్లూరి జయహే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సిఆర్ కళాశాల విశ్రాంత ప్రిన్సిపల్, చిలకలూరిపేట రోటరిక్లబ్ మాజీ అధ్యక్షుడు తోటకూర వెంకటనారాయణ మన్యం వీరుడు అల్లూరి సీతారామరాజు 125వ జయంతిని పురస్కరించుకొని 125 విద్యాలయాలలో అల్లూరి చరిత్ర గురించి విద్యార్థులకు వివరించడానికి కార్య క్రమం చేపట్టారు. దీనిలో భాగంగా గురువారం ఎయంజి జూనియర్ కళాశాలలో 80వ కార్యక్రమం నిర్వహి ంచారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ హైనాబేబి, రోటరి డైరక్టర్ దండా లక్ష్మీనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులు మధ్యాహ్న భోజన వసతులను సద్వినియోగ పర్చుకోవాలి



**యడ్లపాడు, జనవరి 5, ప్రభాతవార్త :** ప్రభుత్వం విద్యార్థుల అభివృద్దే ధ్యేయంగా ప్రభుత్వ పాఠశాలలలో విద్యనభ్యసించే విద్యార్దులకు ఉచితంగా దుస్తులు, పాఠ్యపుస్తకాలు, బ్యాగ్‌లు, బూట్లు అదేవిధంగా జగనన్న గోరుముద్ద ద్వారా నాణ్యమైన భోజన వసతులను కల్పిస్తుందని కావున ప్రతి విద్యార్ధి ప్రభుత్వం అందజేస్తున్న వాటిని సద్వినియోగ పర్చుకొని విద్యలో రాణించాలని పల్నాడు విద్యాశాఖాధికారి ఎమ్ వెంకటప్పయ్య కోరారు. మండల పరిధిలోని సొలస, లింగారావుపాలెం, మైదవోలు పాఠశాలలను గురువారం పరిశీలించారు. సొలస ఉన్నత పాఠశాలలో విద్యార్దులు సగం వరకు మధ్యాహ్న భోజనాన్ని సద్వినియోగ పర్చుకోకుండా ఇండ్లకు వెళుతున్న సందర్భంగా విద్యార్దుల ఇండ్లకు స్వయంగా వెళ్లి వారి తల్లితండ్రులకు వివరించి మధ్యాహ్న భోజనాన్ని సద్వినియోగ పర్చుకోవాలని ప్రతి విద్యార్ధికి తెలపటం జరిగిందన్నారు. పాఠశాలలో అర్‌వోప్లాంట్ సక్రమంగా పనిచేసేవిధంగా చర్యలు తీసుకోవాలని, విద్యార్దుల అభ్యున్నతికి ఉపాధ్యాయులు కృషిచేయాలని కోరటం జరిగిందన్నారు. తదుపరి లింగారావుపాలెం ఉన్నత పాఠశాలను పరిశీలించి అక్కడ వసతులపై విద్యార్దులను, ఉపాధ్యాయులను అడిగితెల్సుకొని వారికి పలు సూచనలు చేయటం జరిగిందన్నారు. అదేవిధంగా మైదవోలు గ్రామంలోని ప్రైమరీ పాఠశాలను పరిశీలించి అక్కడ గతంలో వివిధ పోటీలలో గెలుపొందిన విద్యార్దులకు బహుమతులు అందజేయటం జరిగిందన్నారు. అయనతోపాటు మండల విద్యాశాఖా ఇన్‌చార్జ్ అధికారి అబ్బరాజు శ్రీనివాస్, అయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు పాల్గొన్నారు.

## వాతావరణ మార్పుతో అయోమయంలో రైతులు



**యడ్లపాడు, జనవరి 5, ప్రభాతవార్త :** ఒక్కసారిగా వాతావరణంలో వచ్చిన మార్పులకారణంగా మబ్బులు కమ్మి వర్షం వస్తుందేమోన్న అయోమయంలో పడిపోయారు రైతులు. ఇప్పటివరకు కోసిన మిర్చి అరబోయటం జరిగిందని, అవి ఎండుతాయిలే అనుకుంటే ఒక్కసారిగా వాతావరణంలోని మార్పులతో మబ్బులు కమ్మటం అంతలోనే ఎండరావటం జరుగుతుందని, రాత్రిపూట పడుతున్న మంచు కారణంగా కాయలు తడవకుండా పట్టలు కప్పుదాము అనుకొనక తప్పటం లేదని అయితే ఇంకా కాయ కోయటానికి సిద్దంగా పొలంలో ఉన్నదని, కొంత కోసి కళ్ళాలలో అరబెట్టి ఉన్న మిరపకాయలను తడవ కుండా ఎన్ని జాగ్రత్తలు తీసుకున్నా వర్షాం పడితే మాత్రం తడవకుండా ఉండటం లేదంటున్నారు. మండల పరిధిలోని జగ్గాపురం, జాలాది, తుర్లపాడు, సందెపూడి, యడ్లపాడు ప్రాంతాలలో శన పంట సాగులో ఉన్నది. అదేవిధంగా మిర్చి పంటను మిగిలిన గ్రామాలలో సాగు అవుతుందని వ్యవసాయాధికారులు తెలుపుతున్నారు. శనగ పైరు కొన్ని గ్రామాలలో తుది దశకు చేరుకున్నదని, కొన్ని గ్రామాలలో పీకి నూర్పిడికి పొలంలో సిద్దంగా ఉన్న సమయంలో ఈ మబ్బులు చూసి బెంబేలు ఎత్తుతున్నారు. పంట తడిచేస్తేమాత్రం క్రమేణా గింజ నాని బూజు పట్టి పూర్తిగా దెబ్బతినే అవకాశాలు అధికంగా ఉన్నాయని, దీనివలన పంట చివరి దశలో వర్షం పడితే పూర్తినష్టాన్ని చవిచూడక తప్పదంటున్నారు. మరి కొందరు మాత్రం వర్షం పడితే ఎంత ఉపయోగం ఉంటుందని వారి వాదన. ఈ ఏడాది రైతుల పరిస్తితి పూర్తిగా దయనీయమైన పరిస్తితులు నెలకొని వారికి దెబ్బమీద దెబ్బతగులుతుండటంతో కొలుకోలేని స్తితిలో ఉన్నామని, తెచ్చిన అప్పులు పరిస్తితిని తలుచుకుంటే బాధకలుగుతుందని పలువురు రైతులు చెపుతున్నారు.

## గుర్తుతెలియని వాహనం ఢీకొని గుర్తుతెలియని వ్యక్తి మృతి

**యడ్లపాడు, జనవరి 5, ప్రభాతవార్త :** మండల పరిధిలోని వంకాయలపాడు గ్రామ ఎన్‌ఎస్‌ఎల్ మిల్లు సమీపంలోని జాతీయ రహదారిపై గుర్తుతెలియని వాహనం ఢీకొని గుర్తుతెలియని వ్యక్తి మృతి చెందిన సంఘటన గురువారం ఉదయం చోటుచేసు కుంది. మృతి చెందిన వ్యక్తి అనవాలు లేకుండా ఉందని, గుర్తుతెలియని వాహనం ఢీకొన్న సమయంలో వ్యక్తి పూర్తిగా నుజ్జునుజ్జు అయ్యిండని, అనవాలు ఏమీలేవని ఎస్సై పైడి రాంబాబు తెలిపారు. కేసు నమోదుచేసుకొని దర్యాప్తు నిర్వహించటం జరుగుతుందన్నారు.

## అవయవదానంపై అవగాహన

**గుంటూరు, జనవరి 5, ప్రభాతవార్త :** ఎడెల్ వైజ్ టోకియో లైఫ్ ఇన్సురెన్స్ ఆధ్వర్యంలో మూడు వారాల పాటు అవయవ దాన ప్రచార కార్యక్రమాన్ని ప్రారంభిందని సంస్థ నిరా ్వహకులు తెలిపారు. జిందగీ ఎక్స్‌ప్రెస్ రిలే మారథాన్ పేరిట దీన్ని ప్రారంభించడం ద్వారా అవయవ దానంపై అవగాహన పెంచడానికి, తమ అవయవాలకు సంబంధించి సరైన ఎంపిక చేసుకోవడంలో ప్రజలకు సహాయపడటానికి, ఇది ఎంతగానో దోహదపడుతుందని పేర్కొన్నారు. ఎన్జీవో మోహన్ ఫౌండేషన్‌తో కలసి ఈ అవగాహన యాత్రను నిర్వహిస్తుందని పేర్కొన్నారు.

# పల్నాడు జిల్లా వార్త



పెదకూరపాడు, గురజాల , మాచర్ల , చిలకలూరిపేట , నరసరావుపేట, వినుకొండ, సత్తెనపల్లి,

## మహాశివరాత్రి తిరునాళ్ళకు పటిష్ఠ బందోబస్తు



**నరసరావుపేట, జనవరి 5 ప్రభాతవార్త :** మహాశివరాత్రి తిరునాళ్ళకు పటిష్ఠ బందోబస్తు ఏర్పాటు చేస్తున్నట్లు జిల్లా ఎస్పీ వై.రవిశంకర్‌రెడ్డి అన్నారు. గురువారం తిరునాళ్ళ ఏర్పాట్లకు సంబంధించి పోలీస్‌శాఖ అధికారులతో కలిసి కోటప్పకొండలో ఎస్పీ పర్యటించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ తిరునాళ్ళకు కొండకు ప్రభలు వచ్చిపోయే మార్గాలు, ప్రభలు నిలిపే ప్రాంతం, ఫోర్ వీలర్స్, టూ వీలర్స్ కొండకు రాకపోకలపై స్వయంగా పరిశీలించడం జరిగిందన్నారు. కొండకు వెళ్ళే మార్గాలలో ఎటువంటి అడ్డంకులు లేకుండా రోడ్ల మరమ్మత్తులను, విస్తరణ పనులను చేయాలని సూచనలు చేశామన్నారు. ట్రాఫిక్‌పై ఒత్తిడి తగ్గించేందుకు చర్యలు తీసుకుంటామన్నారు. ముఖ్యంగా భక్తులకు భద్రతా పరంగా ఎటువంటి సమస్యలు తలెత్తకుండా అడుగడుగునా పోలీస్‌శాఖ తగిన ఏర్పాట్లు చేస్తుందన్నారు. ఇతరశాఖల అధికారులతో సమన్వయం చేసుకుంటూ తిరునాళ్లను విజయవంతం చేసేందుకు పోలీస్‌శాఖ కృషి చేస్తుందని ఎస్పీ వై.రవిశంకర్‌రెడ్డి ఈ సందర్భంగా తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట అదనపు ఎస్పీ బిందుమాధవ్, ఏఆర్‌ఎస్పీ రామచంద్రరాజు, డిఎస్పీ విజయభాస్కర్, చిన్నికృష్ణ, సి.ఐ.లు భక్తవత్సలరెడ్డి, ప్రభాకర్, అచ్చయ్య, ఎస్.ఐ.లు బాలనాగిరెడ్డి, రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

## చదలవాడ, నల్లపాటి కుటుంబాలకు మాజీ ఎం.పి.రాయపాటి పరామర్శ



**నరసరావుపేట, జనవరి 5 ప్రభాతవార్త :** టిడిపి నియోజకవర్గ ఇన్‌చార్జి డాక్టర్ చదలవాడ అరవింద్‌బాబు తండ్రి చదలవాడ మోహన్‌రావుకు గురువారం మాజీ ఎం.పి.రాయపాటి సాంబశివరావు ఘనంగా నివాళులర్పించారు. స్థానిక పార్టీ కార్యాలయంలో చదలవాడ మోహన్‌రావు చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. పార్టీ కార్యాలయానికి విచ్చేసిన రాయపాటికి నియోజకవర్గ ఇన్‌చార్జి డాక్టర్ అరవింద్‌బాబు నాయకులతో కలిసి ఘనంగా స్వాగతం పలికారు. నియోజక వర్గంతో పాటు పల్నాడు జిల్లాలో నూ, రాష్ట్రంలోనూ రాజకీయ అంశాలను ఇరువురు కొద్దిసేపు ముచ్చటించారు. నియోజకవర్గంలో అరవింద్‌బాబు నిర్వహిస్తున్న ఇదేమి కర్మ మన రాష్ట్రానికి కార్యక్రమానికి సంబంధించిన వివరాలను అడిగి తెలుసుకొని రాయపాటి అరవింద్‌బాబును అభినందించారు. అనంతరం జొన్నలగడ్డ గ్రామానికి చేరుకొని నల్లపాటి ప్రమీలాదేవి పార్థివదేహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. జిడిసిసి బ్యాంక్ మాజీ ఛైర్మన్ నల్లపాటి చంద్రంను, నల్లపాటి రామును రాయపాటి సాంబశివరావు పరామర్శించారు. తన ప్రగాఢ సానుభూతిని వారికి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ చదలవాడ అరవింద్‌బాబుతో పాటు నాయకులు కొల్లి బ్రహ్మయ్య, పులిమి రామిరెడ్డి, ఇండేన్ గ్యాస్ అమర్నాథ్ తదితరులు ఉన్నారు.

## చీకటి జీవోలను సహించబోం



**నరసరావుపేట, జనవరి 5 ప్రభాతవార్త :** రాజ్యాంగ విరుద్ధంగా రాష్ట్ర ప్రభుత్వం తీసుకువచ్చిన జీవో నెంబర్ 1 ని తిప్పికొడతామని, ఇటువంటి చీకటి జీవోలను సహించ బోమని టిడిపి నియోజకవర్గ ఇన్‌ఛార్జి డాక్టర్ చదలవాడ అరవింద్‌బాబు అన్నారు. గురువారం స్థానిక పార్టీ కార్యాలయం వద్ద జీవో పత్రాలను దగ్ధం చేశారు. ఈ సందర్భంగా పార్టీ నాయకులతో కలిసి డాక్టర్ అరవింద్‌బాబు మాట్లాడారు. రాష్ట్రంలో రోజు రోజుకు తెలుగుదేశం పార్టీకి, చంద్రబాబు నాయుడుకు వస్తున్న ప్రజా ఆదరణ అధికారపార్టీ గుండెల్లో రైళ్ళు పరిగెత్తిస్తుందన్నారు. ఇదేమి కర్మ రాష్ట్రానికి కార్యక్రమాన్ని అడ్డుకోవడానికి ప్రయత్నించడం హాస్యాస్పదమన్నారు. యువనేత నారా లోకేష్ ప్రారంభించబోయే యువగళం కార్యక్రమానికి అడ్డంకులు సృష్టించేందుకే ప్రభుత్వం కొత్త కుట్రలు చేస్తుందన్నారు. ప్రతిపక్షాల గొంతును నొక్కేందుకు మోసపూరిత జీవోలను తీసుకువస్తుందన్నారు. పవన్‌కళ్యాణ్ బస్సు యాత్రకు, బిజెపి కార్యక్రమాలకు, తెలుగుదేశం సభకు జనాదరణ లేకుండా చేయాలని చూడటం ప్రభుత్వ పిచ్చితనమని, ఇటువంటి జీవోలు నిలబడవని డాక్టర్ చదలవాడ అరవింద్‌బాబు విమర్శించారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## చంద్రబాబు పర్యటనను అడ్డుకోవడం అప్రజాస్వామ్యం : నాగోతు శౌరయ్య

**నకరికల్లు, జనవరి 5 ప్రభాతవార్త :** చిత్తూరు జిల్లాలో మాజీ ముఖ్యమంత్రి, తెలుగుదేశంపార్టీ అధినేత నారా చంద్రబాబునాయుడు పర్యటనను పోలీసులు అడ్డుకోవడానికి ప్రయత్నించడం అప్రజాస్వామ్యమని ఆ పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు, మాజీ ఎంపిపి నాగోతు శౌరయ్య అన్నారు. గురువారం ఆయన తన కార్యాలయంలో మాట్లాడారు. పోలీసుల తీరును ఆయన ఖండించారు. రాష్ట్రంలో రాజ్యాంగం ఉందో లేదో అర్థం కావడం లేదన్నారు. ప్రజా వ్యతిరేక పాలనను ప్రజలు ఛీ కొడుతున్నారని విమర్శించారు. చంద్రబాబు పర్యటనలకు వస్తున్న స్పందన, ప్రజలను చూసి అధికారపార్టీ భయపడుతుందన్నారు. రోడ్‌షోలకు లక్షలాదిగి ప్రజలు స్వచ్ఛందంగా తరలివస్తుంటే ఓర్వలేకపోతున్నారన్నారు. చీకటి జీవోలను ప్రతిపక్షాలను బెదిరించాలని భావించడం శోచనీయమన్నారు. స్వేచ్ఛను హరించే హక్కు ఏ ప్రభుత్వానికి లేదన్నారు. సొంత నియోజకవర్గంలో మాజీ ముఖ్యమంత్రి పర్యటన చేస్తుంటే అడ్డుకోవాలని చూడటం సిగ్గుచేటని, రాబోయే ఎన్నికల్లో ప్రజాస్వామిక వాదులు ఖచ్చితంగా బుద్ధి చెప్తారని జిల్లా పార్టీ ఉపాధ్యక్షులు నాగోతు శౌరయ్య హెచ్చరించారు.

## కోడి పందాలు నిర్వహిస్తే రౌడీషీట్ ఓపెన్ చేస్తాం : డిఎస్పీ



**నరసరావుపేట, జనవరి 5 ప్రభాతవార్త :** నరసరావుపేట పోలీస్ సబ్ డివిజన్ పరిధిలో ఎవరైనా కోడి పందాలు నిర్వహిస్తే వారిపై రౌడీషీట్ ఓపెన్ చేస్తామని, చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడే వారిపై కఠినచర్యలు తీసుకుంటామని డిఎస్పీ సి.హెచ్.విజయభాస్కర్ హెచ్చరించారు. గురువారం స్థానిక రూరల్ పోలీస్‌స్టేషన్‌లో కోడి పందాల నిర్వాహకులకు కౌన్సిలింగ్‌ను సి.ఐ.భక్తవత్సలరెడ్డి, ఎస్.ఐ. బాలనాగిరెడ్డిలతో కలిసి నిర్వహించారు. ఈ సందర్భంగా డిఎస్పీ విజయభాస్కర్ విలేకర్లతో మాట్లాడారు. కోడి పందాలలో పాల్గొనే కోళ్ళను పెంచేవారికి, నిర్వహించే వారికి హెచ్చరిక చేయడం జరిగిందన్నారు. రొంపిచర్ల, నరసరావుపేట రూరల్ గ్రామాల్లో ఇప్పటికే తమ ఎస్.ఐ.లు, సిబ్బంది గట్టి పర్యవేక్షణ చేస్తున్నారన్నారు. కోడి పందాలతో సంసారాలు నాశనమవుతాయన్నారు. మహాశివరాత్రి, సంక్రాంతి వంటి పండుగలను కుటుంబసభ్యులతో ఆనందంగా జరుపుకోవాలని, వెసనాలకు బానిస కావద్దని తెలియజేశారు.

## పంట కాలువలను రక్షించాలి : సిపిఐ

**నరసరావుపేట, జనవరి 5 ప్రభాతవార్త :** పంట కాలువలను రక్షించాలని రియల్‌ఎస్టేట్ వ్యాపారులు కాలువలను కబ్జా చేస్తున్నారని సిపిఐ నాయకులు కాసా రాంబాబు, వైదన వెంకట్, ఉప్పలపాటి రంగయ్య, నాగరాజు అన్నారు. స్థానిక కార్యాలయంలో గురువారం వారు మాట్లాడుతూ నూతనంగా ఏర్పడిన పల్నాడు జిల్లాలో రియల్‌ఎస్టేట్ వ్యాపారులు సాగర్ ఆయకట్టు కింద ఉన్న పంట కాలువలను ఆక్రమించి ప్రభుత్వ స్థలాలను కబ్జా చేస్తున్నారన్నారు. జిల్లా కలెక్టర్, ఎన్ఎస్‌పి అధికారులు తక్షణమే స్పందించాలన్నారు. పంట కాలువలను భవిష్యత్తు తరాల కోసం కాపాడుకోవాలన్నారు. రైతుల పొలాలకు నీటి వసతులు కరువవుతాయన్నారు. వ్యాపారం నిజాయితీగా చేసుకోవాలని, కబ్జాలు చేస్తే పోరాటాలు చేస్తామని సిపిఐ నాయకులు హెచ్చరించారు.

## వైకాపా పాలనలో మహిళలపై అరాచకాలు మితిమీరిపోతున్నాయి

### : టిడిపి మహిళానేతలు విమర్శ



**చిలకలూరిపేట, జనవరి5, ప్రభాతవార్త:** వైసిపి పాలనలో మహిళలపై అరాచకాలు మితిమీరిపోతున్నాయని టిడిపి మహిళానేతలు విమర్శించారు. గురువారం పట్టణంలోని 26,27 వార్డులయందు ఎన్‌టిఆర్ విగ్రహం వద్ద తెలుగుమహిళల ఆధ్వర్యంలో మాటామంతి కార్యక్రమం నిర్వహించారు. టిడిపి జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబునాయుడు ఆదేశానుసారం, రాష్ట్ర టిడిపి ఉపాధ్యక్షుడు ప్రత్తిపాటి పుల్లారావు పిలుపుమేరకు ఈ కార్యక్రమాన్ని చేపట్టినట్లు రాష్ట్ర మహిళ ప్రధానకార్యదర్శి షేక్ జరీనా సుల్తానా తెలిపారు. ఈ సందర్భంగా ఆయా వార్డులలోని మహిళలను కలుసుకొని వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఇంటింటికి తిరుగుతూ టిడిపి హయంలో చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను వార్డు ప్రజలకు వివరించారు. అలాగే వైసిపి పాలనలో ప్రజా వ్యతిరేక విధానాలపై మహిళలతో చర్చించి వారిలో చైతన్యం నింపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ మాజీ వైస్ ఛైర్మన్ షేక్ నజీరున్నీసా బేగం, మాజీ కౌన్సిలర్ నల్లమోతు వెంకాయమ్మ, నియోజకవర్గ మహిళ అధ్యక్షురాలు అమరా రమాదేవి, ప్రధాన కార్యదర్శి పోపూరి లక్ష్మీ, పట్టణ అధ్యక్షురాలు అద్దంకి అనితాబాయి, టిడిపి కౌన్సిలర్లు కొత్తకుమారి, కనమర్లపూడి లక్ష్మీతిరుమల, కూనల ప్రమీల, కంచర్ల కరుణ, రాయని హరిత, పాములపాటి శివకుమారి, జంగా సుజాత, టిడిపి మహిళ నాయకులు షేక్ ఆయేషా, షేక్ రిజ్వాన, షేక్ సమీన, మహిళ కార్యకర్తలు పాల్గొన్నారు.

## చీకటి జీవో సిఎం ఆయన సభలకు వర్తించదా?



**చిలకలూరిపేట, జనవరి5, ప్రభాతవార్త:** రాష్ట్ర ప్రభుత్వం తీసుకువచ్చిన నల్లజీవోను వెంటనే ఉపసంహరించుకోవాలని కోరుతూ బుధవారం రాత్రి తెలుగు దేశం పార్టీ మహిళానేతలు, నాయకులు నల్లకండువాలు ధరించి నిరసన వ్యక్తం చేశారు. అనంతరం జివో ప్రతులను తగులబెట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చంద్రబాబునాయుడు గారి సభలు, సమావేశాలకు ఆటంకం కల్పించటానికి ప్రభుత్వం ఎర్పాటుచేసిన స్లీపర్‌సెల్స్ వల్లే గుంటూరు దుర్ఘటన జరిగిందన్నారు. ఎన్‌ఆర్‌ఐ శ్రీనివాసరావు అరెస్ట్ విషయంలో పోలీసులు కూడా ఇదిగోతోక అంటే ఇదిగోపులి అన్నట్లు వ్యవహరిస్తున్నారన్నారు. భారత రాజ్యాంగం ప్రకారం పౌరులకు సంక్రమించిన భావప్రకటనా స్వేచ్ఛను అడ్డుకోవటానికి ఈ ముఖ్యమంత్రి ఎవరు? అయన తెచ్చిన చీకటి జీవో ఎక్కడిది? జీవో తెచ్చిన ముఖ్యమంత్రే నిన్న రాజమహేంద్రవరంలో సభ ఎలా నిర్వహించాడు? ఎవరి అనుమతితో ప్రజలకు ఇబ్బంది కలిగేలా నిన్న రోడ్ మొత్తం బ్లాక్ చేయించాడు, జనం తిడుతున్నా పోలీసులు ఏమీచేయలేక నిస్సహాయ స్దితిలో ఉండిపోయారు. జగన్ సభకు వచి ్చన వృద్దురాలి కాలికి గాయం అయిందన్నారు. అమె కాలుతీసివేసే పరిస్దితి వచ్చిందన్నారు. ముఖ్యమంత్రిపై కేసు పెట్టలా లేక కలెక్టర్‌పై కేసు పెట్టాలా అని ప్రశ్నించారు. తానిచ్చిన జీవోని ముఖ్యమం త్రే ఉల్లంఘించాడు మరి ఆయనపై చర్యలు ఉండవా అన్నారు. ప్రతిపక్షాలకు ఒక న్యాయం, అధికార పక్షానికి ఒక న్యాయమా అని ప్రశ్నించారు. తక్షణమే నల్లజీవోను ఉపసంహరించుకోవాలని లేకుంటే ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు, వివిధ హోదాలలో ఉన్న నాయకులు, పాల్గొన్నారు.

## గణపవరంలో "ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి"



**నాదెండ్ల, జనవరి5, ప్రభాతవార్త:** మండలంలోని గణపవరం గ్రామంలో "ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి" 16వ రోజు కార్యక్రమాన్న టిడిపి నాయకులు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఫ్లోర్‌లీడర్ గంగా శ్రీనివాసరావు పాల్గొని ఇదేంఖర్మ క్యాలెండర్‌ను వార్డులో పంచిపెట్టి వార్డులో ప్రజల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. జగన్మోహన్‌రెడ్డి పాలనలో ప్రజలు ఏ విధంగా ఇబ్బందులు పడుతున్నారో అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సమస్యలు ఉంటే 9261292612 సెల్‌పోన్ నెంబర్‌కు మిస్డ్‌కాల్ ఇవ్వాలని తెలిపి సమస్యలను నమోదు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో 5వ వార్డు ఇన్‌చార్జి షేక్ హుస్సేన్, గాత్రం గగారిన్, బాబావలి, సయ్యద్ మస్తాన్‌వలి, షేక్ సుభాని, లక్ష్మణ్‌రాజు, తదితర గ్రామ నాయకులు పాల్గొన్నారు.

## పైప్‌లైన్ల రిపేర్ కారణంగా మంచినీటి సరఫరా నిలిపివేత

### : మున్సిపల్ ఛైర్మన్ షేక్ రఫాని



**చిలకలూరిపేట, జనవరి5, ప్రభాతవార్త:** ఈనెల 9,10 తేదీలలో పట్టణానికి మంచినీటి సరఫరా నిలిపివేత జరుగుతందని మున్సిపల్ ఛైర్మన్ షేక్ రఫాని గురువారం విలేకరుల సమావేశంలో తెలిపారు. పట్టణ పరిధిలో జాతీయ రహదారి అనుకుని నేషనల్ హైవే ప్రాజెక్ట్ వారు బైపాస్ రోడ్ నిర్మాణ పనులు చేస్తున్నారని, పురపాలక సంఘానికి చెందిన పైప్‌లైన్ బైపాస్‌కు అడ్డుగా ఉన్న ఎదున ఆపైప్‌లైన్లు బైపాస్ చేయటానికి ఈ నెల 9,10వ తేదీలలో మున్సిపల్ అధికారులు పనులు ప్రారంభిస్తారని తెలిపారు. అందువలన 9వతేదీ ఉదయం వరకు పట్టణ ప్రజలు మంచినీరు పట్టుకొని వాటిని 9,10 తేదీలలో వాడుకోవాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమీషనర్ చుక్కల గోవిందరావు, డిఈ తోట వెంకటరమణ, కౌన్సిలర్ జాలాది సుబ్బారావు తదితరులు తెలిపారు.

## 27 వ వార్డులో డ్రెయిన్, రోడ్లకు శంకుస్థాపన



**చిలకలూరిపేట, జనవరి5, ప్రభాతవార్త:** పట్టణంలోని 27వ వార్డులో సత్యవేదమ్మగారి హస్పటల్ నందు డ్రైన్స్, గుండయ్యతోట మసీదు వెనుకబజారు నందు రోడ్లకు రూ 32లక్షల రూపాయిలతో కూడిన అభివృద్ధి పనులకు గురువారం మున్సిపల్ ఛైర్మన్ షేక్ రఫాని శంకుస్దాపన చేశారు. ఈ సందర్భంగా మున్సిపల్ ఛైర్మన్ షేక్ రఫాని మాట్లాడుతూ రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి విడదల రజని ఆదేశాల మేరకు అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టినట్లు షేక్ రఫాని తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమీషనర్ చుక్కల గోవిందరావు, కౌన్సిలర్లు కోటానాయక్, శ్రీలక్ష్మీ, బేరింగ్ మౌలాలి, మున్సిపల్ డిఈ తోట వెంకటరమణ, ఏఈ కోటేశ్వరరావు, పారిశుధ్య అధికారి శ్రీనివాసరావు, కోఆప్షన్ సభ్యుడు భక్షుమేస్త్రి, వైసిపి నాయకలు, సిబ్బంది పాల్గొన్నారు.

## రోటరి ఆరోగ్యకేంద్రానికి మందులు అందచేత



**చిలకలూరిపేటటౌన్, జనవరి5, ప్రభాతవార్త:** పట్టణంలోని నరసరావుపేట రోడ్‌లో ఉన్న రోటరి కమ్యూనిటి హాల్‌లో చిలకలూరిపేట రోటరిక్లబ్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న రోటరి ఉచిత ఆరోగ్యకేంద్రంలో పేదలందరికి ఉచితంగా వైద్య పరీక్షలు నిర్వహించి, ఉచితంగా మందులు అందచేయడం జరుగుచున్నది. ఆ ఆరోగ్యకేంద్రానికి దాతల సహకారంతో ఇచ్చిన మందులను పేదలకు వైద్యులు అందచేస్తున్నారు. కాగా గురువారం రోటరిక్లబ్ మాజీ అధ్యక్షుడు ముత్తినేని వెంకటేశ్వర్లు రూ25వేలు విలువచేసే వివిధరకాల మందులను రోటరి ఆరోగ్యకేంద్రానికి అందచేశారు. ఈ కార్యక్రమంలో రోటరిక్లబ్ అధ్యక్షుడు తాళ్ల అంజిరెడ్డి, రోటరి డైరక్లర్లు డాక్టర్ కందిమళ్ల సాంబశివరావు, తోటకూర వెంకటనారాయణ, ఆళ్ల వేమనరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# పశుపోషకులను..రైతులను ఆదుకుంటున్న సిఎం జగన్

## మాజీ ఎంపీ మోదుగుల వేణుగోపాలరెడ్డి

**కొల్లివర, జనవరి 5 ప్రభాతవార్త:** రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి పలు సంక్షేమ పథకాలతో పశుపోషకులను..రైతులను ఆదుకుంటున్నట్లు మాజీ ఎంపీ మోదుగుల వేణుగోపాలరెడ్డి పేర్కొన్నారు .గురువారం మండల కేంద్రం కొల్లివరలో డాక్టర్ వైఎస్.రాజశేఖర్‌రెడ్డి, అన్నాబత్తుని సత్యన్నారాయణ,గుదిబండి వెంకటరెడ్డి మెమోరియల్ ఆధ్వర్యంలో జాతీయ స్థాయిలో ఐదు రోజుల పాటు నిర్వహించనున్న ఒంగోలు జాతి వృషభ రాజముల బండ లాగుడు బల ప్రదర్శన పోటీలను మాజీ ఎంపీ మోదుగుల




వేణుగోపాలరెడి,ఎమ్మెల్యే అన్నాబత్తుని శివకుమార్ ప్రారంభించారు.ఈ సందర్భంగా వేణుగోపాలరెడ్డి మాట్లాడుతూ మన దేశంలో ఒంగోలు జాతి పశువులు కనుమరుగయ్యే పరిస్థితి ఏర్పండిందన్నారు.ఎమ్మెల్యే శివకుమార్ మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో ఒంగోలు జాతి వృషభరాజముల బండ లాగుడు బల ప్రదర్శన పోటీలను ఏర్పాటు చేయటం వలన రైతులు వాటిని అభివృద్ధి చేసుకునే అవకాశం ఉందన్నారు.కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే మర్రెడ్డి శివరామకృష్ణారెడ్డి,ఉప సర్పంచ్‌లు అవుతు కృష్ణారెడ్డి,అవుతు పోతిరెడ్డి,సొసైటీ అధ్యక్షుడు ఈమని హరికోటిరెడ్డి,వైసీపీ మండల కన్వీనర్ ఆరిగ చంద్రశేఖర్‌ఖరెడ్డి,మాజీ మండల ఉపాధ్యక్షుడు కళ్ళం వెంకటప్పారెడ్డి,పాలకేంద్రం అధ్యక్షుడు నెర్ల కుటుంబరెడ్డి,వుయ్యూరు ఉమామహేశ్వరరెడ్డి, నాయకులు జొన్నల శివారెడ్డి,గుడ్‌విల్ కృష్ణారెడ్డి,భీమవరను శివకోటిరెడ్డి,చెంచల రామిరెడ్డి,ఈదా హర్షవర్ధనరెడ్డి,బద్దిగం శ్రీనివాసరెడ్డి,అల్లం బాపిరెడ్డి,అవుతు హర్షవర్ధనరెడ్డి,గుదిబండి కృష్ణకిషోర్‌రెడ్డి,,వివిధ గ్రామాల సర్పంచ్‌లు,ఎంపీటీసీలు తదితరులు పాల్గొన్నారు.

# గడ్డి ట్రాక్టర్ బోల్తా - తృటిలో తప్పిన పెనుప్రమాదం

**పొన్నూరు, జనవరి 5,ప్రభాతవార్త:** పట్టణంలోని కూరగాయల మార్కెట్ సమీపంలో ఓ గడ్డి ట్రాక్టర్ అదుపు తప్పి బోల్తా పడింది. మార్కెట సెంటర్ వద్ద రోడ్డు సక్రమంగా లేకపోవడం కూడా బోల్తా పడడానికి కారణమని ప్రజలు చెప్తున్నారు. బాపట్ల వైపు వెళ్తున్న ట్రాక్టర్ కూరగాయల మార్కెట్ సమీపంలో బోల్తా పడింది. ట్రాక్టర్ వెనుకనే ఓ కారు కూడా ప్రయాణిస్తూ ఉంది. ట్రాక్టర్ బోల్తా పడడంతో ఖంగుతిన్న కారు డ్రైవర్ సమయస్ఫూర్తి ప్రదర్శించడంతో కారు తృటిలో ప్రమాదం నుంచి బయట పడింది. దీంతో చుట్టు ప్రక్కల ప్రజలు ఊపిరిపీల్చుకున్నారు. దీంతో జీబీసీ రోడ్డుపై ట్రాఫిక్ నిలిచిపోయింది. పోలీసులు సంఘటన స్థలానికి వచ్చి వివరాలను సేకరించారు. ట్రాఫిక్‌ను క్రమబద్ధీకరించారు.



# రోడ్డు ప్రమాదంలో ఇరువురు వ్యక్తులు దుర్మరణం

**పొన్నూరు, జనవరి 5,ప్రభాతవార్త:** మండల పరిధిలోని జీబీసి రోడ్డు చింతలపూడి పెట్రోలు బంక్ సమీపంలో జరిగిన రోడ్డు ప్రమాదంలో ఇరువురు వ్యక్తులు దుర్మరణం పాలయ్యారు. అందుకు సంబంధించిన వివరాలు ఇలా ఉన్నాయి. పొన్నూరు మండలం మాచవరం గ్రామానికి చెందిన నక్కల సందీప్(17), బాపట్ల మండలం, కంకటపాలెం గ్రామానికి చెందిన నక్కల గోపి(35) వీరు ఇరువురు వేర్వేరు ద్విచక్ర వాహనాలపై పొన్నూరు నుంచి బాపట్ల వైపు వారి వారి స్వగ్రామాలకు వెళ్ళేందుకు వెళ్తున్నారు. ఈ క్రమంలో చింతలపూడి పెట్రోలు బంకు వద్దకు వచ్చే సరికి మాచవరం గ్రామానికి చెందిన శ్రీను టివిఎస్‌పై వెళ్తూ ఒక్కసారిగా వెనుక వ్ను వాహనాలను చూసుకోకుండా పెట్రోలు బంకులోకి తిప్పాడు. ఈ లోగా వెనుక వున్న నక్కల సందీప్, నక్కల గోపి వాహనాలు టివిఎస్‌ను ఢీ కొట్టి ఎగిరిపడ్డాయి. ఈ ప్రమాదంలో నక్కల గోపి, నక్కల సందీప్‌లు అక్కడికక్కడే ప్రాణాలు వదిలారు. నక్కల గోపి వాహనంపై అభిషేక్ పాల్ కూడా ప్రయాణిస్తున్నాడు. ఈ ప్రమాదంలో టీవీఎస్ వాహనదారుడు శ్రీను, అభిషేక్‌పాల్‌లు తీవ్రంగా గాయపడ్డారు. వీరిని మెరుగైన చికిత్స కోసం గుంటూరుకు తరలించారు. రూరల్ ఎస్సై బండ్ల భార్గవ్ కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.





# ప్రభుత్వం నియంతపోకడలను మానుకోవాలి

## - కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జి జక్కా శ్రీనివాసరావు

**పొన్నూరు, జనవరి 5,ప్రభాతవార్త:** కందుకూరు, గుంటూరు సభల్లో జరిగిన తొక్కిసలాట దురదృష్టకరమని, ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా పటిష్ట చర్యలు తీసుకోవాలని, దీన్ని సాకుగా చూపిస్తూ ప్రభుత్వం రాజకీయ లబ్ది పొందాలనుకోవడం నీచమైన చర్య అని కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జి జక్కా శ్రీనివాసరావు అన్నారు. జీవో నెం.1/2023ద్వారా ప్రతిపక్షాల గొంతు నొక్కేయాలని చూడడం భావ్యం కాదన్నారు. ప్రతిపక్షాల విమర్శలను స్వాగతించి పాలనను మెరుగుపరుచుకొనే విధంగా చూడాలన్నారు. ప్రభుత్వం రాష్ట్రంలో సభలు, యాత్రలు రద్దు చేయడం అంటే రేవు దాటాక తెప్ప తగలేయడమేనని చెప్పారు.ప్రభుత్వం తక్షణమే ఈ నిర్ణయాన్ని వెనక్కు తీసుకోవాలని డిమాండ్ చేశారు.



# ప్రజాస్వామ్య విలువలను కాలరాస్తున్న వైకాపా

## యరపతినేని శ్రీనివాసరావు

**పిడుగురాళ్ళ, జనవరి 5, ప్రభాతవార్త:** రాష్ట్రంలో వైసిపి ప్రభుత్వం ప్రజాస్వామ్య విలువలను కాలరాస్తూ రాజారెడ్డ పాలనను కొనసాగిస్తుందని,త్వరలోనే వైసిపి ప్రభుత్వం తగిన మూల్యం చెల్లించుకొక తప్పదని గురజాల శాసనసభ్యులు యరపతినేని శ్రీనివాసరావు అన్నారు.తెలుగుదేశం పార్టీ అధినేత చంద్రబాబు నాయుడు రాష్ట్రంలో నిర్వహిస్తున్న ప్రచార సభలకు ప్రజలు భారీ ఎత్తున హాజరవుతున్నాని,దాన్ని జీర్ణించుకోలేక జగన్మోహన్‌రెడ్డి తప్పుడు జీవోలను,చీకటి జిలో లతో ప్రజాస్వామ్యాన్ని అణగతోక్కాలనుకోవడం హేయమైన చర్య అన్నారు.ఇలాంటి చీకటి జీవోలకు రాష్ట్ర డిజిపి వత్తాసు పలకటం హేయమైన చర్యగా ఆయన అభివర్ణించారు.ప్రజాస్వామ్యాన్ని కాపాడాల్సిన భాద్యత పోలీసు వ్యవస్థపై వుందని,అలాంటి పోలీసులు దుర్మార్గులకు వత్తాసు పలకడం సిగ్గుచేటన్నారు. చంద్రబాబు నాయుడు కుప్పంలో చేస్తున్న పర్యటన అడ్డుకోవడంతో నిరసనగా గురువారం నియోజకవర్గంలోని పలు మండలాల్లో యరపతినేని శ్రీనివాసరావు పిలుపుమేరకు నిరసన ర్యాలీలు నిర్వహించారు.గురువారం పిడుగురాళ్ళ తెలుగుదేశం పార్టీ కార్యాలయం నుండి పట్టణంలో భారీ ర్యాలీ నిర్వహించేదుకు తెలుగుదేశం పార్టీ నాయకులు భారీగా తరలివచ్చారు.ఈ క్రమంలో పోలీసులు యరపతినేని శ్రీనివసరావు ను హౌస్ అరెస్టు చేసెందుకు వెళ్ళగా తెలుగుదేశం నాయకులకు పోలీసులకు మద్య వాగ్వాదంతో ఉద్రిక్త వాతావరణం చోటుచేసుకొంది.ఈ క్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు సియం డౌన్...డౌన్ ...చీకటి జివోలను రద్దు చేయాలి,పోలీసులు జులం నశించాలి,బాబాయిని హత్య చేయించిన జగన్‌రెడ్డి ,తల్లిని చెల్లిని గెంటేసిన జగన్‌రెడ్డి డైన్...డౌన్...అంటూ పెద్ద పెత్తున నినాదాలు చేసారు.ఇప్పటికైనా వైయస్ జగన్మోహన్‌రెడ్డి తప్పుడు విధానాలను మానుకోవాలని ఆయన అన్నారు.నాయకులు వస్తుంటారు.పోతుంటారు.కానీ పోలీసు వ్యవస్థ ఎప్పుడూ ఉంటుందని ఇలాంటి పోలీసు వ్యవస్థ దుర్మార్గాలకు అండగ ఉండటం సిగ్గుచేటు అన్నారు.తుగ్లక్ పాలన పాలద్రోలే రోజు త్వరలోనే ఉందని అన్నారు.మాచర్ల,గురజాల నియోజకవర్గంలోకూడా ప్రజాస్వామ్యాన్ని కాపాడాల్సిన భాద్యత పోలీసులపై ఉందని వారు తెలుసుకోవాలన్నారు.రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్యోహన్‌రెడ్డి ప్రజాస్వామ్యాన్ని,పోలీసు వ్యవస్థను అడ్డుపెట్టుకొని ప్రజాస్వామ్యాన్ని అణగతొక్కాలనుకోవడం అతని పాపాలకు పరాకాష్టన్నారు.ఎక్కడైనా నిర్బంధం ఉంటుందో అక్కడే తిరుగుబాటు కూడా ఉంటుందని రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్ రెడ్డి తెలుసుకోవాలని ఆయన హెచ్చరించారు.చీకటి జివోలతో ప్రజాస్వామ్యాన్ని అణగతొక్కాలనుకోవడం అతని అవివేకమని పేర్కోన్నారు.త్వరలోనే జగన్మోహన్‌రెడ్డి పరిసాలనకు చరమగీతం పాడే రోజులు దగ్గర పడ్డాలయన తెలుసుకోవాలని అన్నారు.ఈ కార్యాక్రమంలో టిడిపి రాష్ట్ర వాణిజ్య విభాగం సెక్రటరీ కనిగిరి శ్రీనివాసరావు,రాష్ట్ర మైనార్టీ సెట్ అధ్యక్షులు అమీర్‌వలి,రాష్ట్ర బిసి సెల్ ప్రధానకార్యదర్శి తురక వీరస్వామి,పట్టణ పార్టీ అధ్యక్షులు పాండురంగ శ్రీను,వడ్డవల్లి సర్వేశ్వరరావు,మేకల సాంబశివరావు,పిల్లి చెన్నారావు,వడ్డవల్లి సాంబశివరావు,కోట హరి,వేముల విన్‌ద్‌రెడ్డి,మంద డేవిడ్,శ్రీనివాసరావు,టిడిపి నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గోన్నారు.



# నరేంద్ర ఇంటిని చుట్టుముట్టిన పోలీసులు

## -ధూళిపాళ్ళ ఇంటి చుట్టూ ఏర్పాటు చేసిన బారికేడ్లు-తన పనికి అడ్డు తగలడం చట్ట విరుద్ధమని హెచ్చరించిన నరేంద్ర



మాజీ ఎమ్మెల్యే నరేంద్రకుమార్‌తో మాట్లాడుతున్న పోలీసులు

పొన్నూరు, జనవరి 5,ప్రభాతవార్త: కుప్పంలో టిడిపి అధినేత, రాష్ట్ర ప్రతిపక్ష నేత నారా చంద్రబాబునాయుడును పోలీసులు అడ్డుకోవడం, చంద్రబాబుకు పోలీసులకుమధ్య వాగ్వివాదం తదితర పరిణామాల నేపథ్యంలో గురువారం రాష్ట్రంలోని హైవేల దిగ్భంధం కార్యక్రమానికి టిడిపి పిలుపు ఇచ్చిందని చెప్తూ పోలీసులు మాజీ ఎమ్మెల్యే నరేంద్రకుమార్ ఇంటిని గురువారం ఉదయాన్నే చుట్టుముట్టారు. నరేంద్రకుమార్ హైవే దిగ్భంధం కార్యక్రమానికి వెళ్తారనే ఉద్దేశంతో నరేంద్రకుమార్‌ను హౌస్ అరెస్టు చేస్తున్నట్లు పోలీసులు నరేంద్రకుమార్‌కు చెప్పారు. అందుకు నరేంద్రకుమార్ తమ పార్టీ హైవేల దిగ్భంధ కార్యక్రమానికి పిలుపు ఇవ్వలేదని, నేను ఎక్కడికి వెళ్లడం లేదని, తన పని తాను చేసుకొనే విధంగా చూడాలని పోలీసులకు చెప్పారు. అయితే పోలీసులు మాత్రం




అందుకు ఒప్పుకోలేదు. నరేంద్రకుమార్ హౌస్ అరెస్టు వార్త ఆ నోట, ఈనోట పడడంతో టిడిపి నాయకులు, కార్యకర్తలు భారీగా చింతలపూడి చేరుకొన్నారు. నరేంద్రకుమార్ ఇంటికి వెళ్ళకుండా ఇంటి చుట్టూ బారికేడ్లు పెట్టి ఆ రోడ్డులో ఎవరినీ తిరగనీయకుండా పోలీసులు అడ్డుకొన్నారు. నరేంద్రకుమార్ పోలీసుల చర్యలను తప్పు పట్టారు. పోలీసు చర్యలు సరైనవి కాదన్నారు. ఇప్పటికే చాలా చార్లు తన విధులకు అడ్డు తగిలారని నరేంద్రకుమార్ పోలీసులకు స్పష్టం చేశారు. పోలీసులపై ప్రైవేట్ కేసు పెట్టాల్సి ఉంటుందని కూడా హెచ్చరించారు. పోలీసుల వలయాన్ని దాటి నరేంద్రకుమార్ తన పనికి తాను వెళ్ళారు. ఇంక చేసేదేమీ లేక పోలీసులు వెనుదిరిగి వెళ్ళారు. ఈ సందర్భంగా నరేంద్రకుమార్ విలేకర్లతో మాట్లాడుతూ నల్ల చట్టాలతో ప్రజల్లో ఉన్న వ్యతిరేకతను ప్రభుత్వం అడ్డుకోలేదన్నారు. ముఖ్యమంత్రి జగన్మోహనరెడ్డి ప్రజల్ని, ప్రతిపక్ష పార్టీలను చూసి భయపడుతున్నారన్నారు. అధికారాన్ని కోల్పోయే తరుణం దగ్గర్లోనే ఉందని గ్రహించిన ముఖ్యమంత్రి నల్ల చట్టాలతో ప్రతిపక్షాలకు వస్తున్న ఆదరణను అణచివేయాలని చూస్తున్నారన్నారు. రాష్ట్రంలో ప్రతిపక్షాల గొంతు నొక్కే కుట్రకు ప్రభుత్వం తెరలేపిందన్నారు. ప్రతిపక్ష పార్టీలు ప్రజల ఆవేదనను చెప్పుకొనే హక్కు ఉందన్నారు. ప్రతిపక్ష నాయకుల ఇళ్ళను ముట్టడించడం, నాయకులు బయటకు రాకుండా అడ్డుకోవడం పిరికిపంద చర్యగా అభివర్ణించారు. జీవో నెం.1కి వ్యతిరేకంగా తాము అన్ని రూపాలలో పోరాటం చేస్తామన్నారు. జగన్మోహనరెడ్డి ప్రభుత్వం సంక్షేమం పేరుతో దోపిడీ చేస్తున్నారన్న విషయాన్ని ప్రజలు గ్రహించారన్నారు. ప్రజల్లో తిరుగుబాటును నియంత్రించేందుకు నల్ల చట్టాలను తెచ్చారన్నారు. ప్రస్తుత ముఖ్యమంత్రి జగన్మోహనరెడ్డి ప్రతిపక్షంలో ఉన్నప్పుడు ఓదార్పు యాత్రలు, రైతు దీక్షలు ఇలా అనేక కార్యక్రమాలు చేపట్టారన్నారు. అప్పుడు తమ ప్రభుత్వం అధికారంలో ఉండి అన్ని విధాలుగా సహకరించామన్నారు. వైకాపా ప్రభుత్వం ప్రజాస్వామ్య స్ఫూర్తిని మంట కలుపుతుందన్నారు. నిర్బంధాలతో ప్రజల్లో వ్యతిరేకతను అడ్డుకోలేరని నరేంద్రకుమార్ ప్రభుత్వాన్ని, పోలీసులను హెచ్చరించారు. నరేంద్రకుమార్, నాయకులు, కార్యకర్తలు అభిమానులు ప్రభుత్వం తెచ్చిన జీవో నెంబర్: 1ని తగులబెట్టారు.

# ఘనంగా ప్రారంభమైన సంక్రాంతి క్రికెట్ టోర్నమెంట్

**పిడుగురాళ్ళ, జనవరి 5, ప్రభాతవార్త:** పిడుగురాళ్ళ పట్టణంలోని కళ్ళం టౌన్ షిప్‌లోని స్కాలర్స్ డిగ్రీ కళాశాల మైదానంలో గురువారం సంక్రాంతి క్రికెట్ టోర్నమెంట్‌ను జిల్లా క్రికెట్ సెలక్షన్ కమిటి మెంబర్ నాగరాజు,పలనాడు హస్పిటల్ డాక్టర్ చింతలపూడి అశోక్‌కుమార్,పట్టణ వైస్ ఛైర్మన్ జియలుద్దీన్,స్కాలర్స్ విద్యాసంస్థల డైరక్టర్ జి.శ్రీనివాసరెడ్డి జగదీష్ ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులకు చదువుతోపాటు ఆటలు కూడా అంతే అవసరమని వారు పేర్కోన్నారు.విద్య వారి తెలివితేట లకు ఉన్నత శిఖరాలకు ఎదుగుద లకు ఎంతగా ఉపయోగపడతాయో అలాగే ఆటలు కూడా వారి ఆదోగ్యానికి మానసిక ఉల్లాసానికి తోడ్పడతాయని వారన్నారు.గురువారం ఈ టోర్నమెంట్లో ఆరు టీంలు పాల్గోన్నాయని టోర్నమెంట్ ఆర్గనైజర్ రఫీ తెలిపారు.ఈ కార్యాక్రమంలో స్కాలర్స్ వైస్ ప్రిన్సిపాల్ ఆవుల జనార్దన్,కౌన్సిలర్స్ కొక్కెర శ్రీనివాసరావు,బాలస్వామి క్రీడాకారులు,జొన్నలగడ్డ రమేష్,పుల్లారావు,కొల్లోజు పాండురంగాచారి,కొమ్మ మహేష్,షేక్ మస్తాన్‌వలి,నవీన్‌కుమార్ తదితరులు పాల్గోన్నారు.



# టిడిపి ఆధ్వర్యంలో నిరసన ర్యాలీ

**దాచేపల్లి, జనవరి 5, ప్రభాతవార్త:** టిడిపి అధినేత చంద్రబాబు నాయుడు కుప్పంలో పర్యటనను అడ్డుకోవడాన్ని నిరసిస్తూ యరపతినేని శ్రీనివాసరావు ఆదేశానుసారం తేదేపా ఆధ్వర్యంలో గురువారం నారాయణపురంలోని తేదేపా కార్యాలయం నుండి అద్దంకి- నార్కెట్‌పల్లి రహదారి మీదుగా స్థానిక తహాశీల్దార్ కార్యాలయం వరకు ర్యాలీ నిర్వహించడం జరిగింది.తహాశీల్దార్ కార్యాలయం వద్ద నేతలు నిరసన తెలియజేసి మాట్లాడుతూ జగన్‌రెడ్డి చంద్రబాబు పర్యటనను అడ్డుకొనే దురుద్దేశంతోనే ఈ ప్రభుత్వం చికట జీవో నెం.1 విడుదల చేసిందని ఆగ్రహం వ్యక్తం చేసారు.చీకటి జివోల ప్రతులను దగ్ధం చేసి సియం డైన్ డైన్, నిరంకుశ ప్రభుత్వం నశించాలంటూ.అంటూ నినాదాలు చేసారు.అనంతరం తహాశీల్దార్‌కు వినతి పత్రం ఇవ్వడం జరిగింది.ఈ కార్యాక్రమంలో వివిధ హోదాల్లో వున్న తెలుగుదేశం పార్టీ జాతీయ,రాష్ట్ర, పార్లమెంటు ,నియోజకవర్గ,మండల,టైన్ వివిధగ్రామాల నాయకులు,టైన్,వార్డు, అధ్యక్షులు కౌన్సిలర్లు,తెలుగు మహిళలు రైతులు,తెలుగుదేశం పార్టీ అనుబంధ విభాగాల నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గోన్నారు.




# అన్న క్యాంటీన్ నిర్వహణ

**సత్తెనపల్లి, జనవరి 5 ప్రభాతవార్త :** సత్తెనపల్లి పట్టణంలో మాజీ ఎమ్మెల్యే వై.వి.ఆంజనేయులు ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న అన్న క్యాంటీన్ గురువారం 105వ రోజుకు చేరుకుంది. ఈ సందర్భంగా పార్టీ నాయకులు మాట్లాడుతూ మాజీ ఎమ్మెల్యే వై.వి.ఆంజనేయులు ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరుగుతుందన్నారు. పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబునాయుడు పిలుపు మేరకు అన్న క్యాంటీన్‌ను గత 105 రోజులుగా నిర్వహిస్తున్నట్లు తెలిపారు.

# మట్టికుప్పలు తొలగింపు

**సత్తెనపల్లి, జనవరి 5 ప్రభాతవార్త :** మున్సిపల్ కమిషనర్ కె.షమ్మీ ఆదేశాల మేరకు పట్టణంలోని మట్టికుప్పలను సిబ్బంది గురువారం తొలగించారు. విలేకర్ల కాంప్లెక్స్ రోడ్డులో మట్టికుప్పలు ఉండటంతో ఆ ప్రాంత దుకాణదారులు ఎంతో ఇబ్బంది పడుతున్నారు. సమస్యపై మున్సిపల్ అధికారులకు ఫిర్యాదు చేయడంతో కమిషనర్ షమ్మీ స్పందించారు. సమస్యను పరిష్కరించిన కమిషనర్‌కు, వారి సిబ్బందికి దుకాణదారులు ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలిపారు.



# ముగ్గుల పోటీల నిర్వహణ

**రాజుపాలెం, జనవరి 5 ప్రభాతవార్త :** మండలంలో సంక్రాంతి పండుగను పురస్కరించుకొని వైఎస్సార్ కాంగ్రెస్‌పార్టీ ఆధ్వర్యంలో ముగ్గుల పోటీలను నిర్వహిస్తున్నారు. ఈ పోటీలలో విజేతలైన వారికి ఆకర్షణీయమైన నగదు బహుమతులను వైకాపా నాయకులు అందజేస్తున్నారు. గ్రామస్థాయిలో మహిళలు ఆసక్తిగా ఈ పోటీలలో పాల్గొంటున్నారు. పార్టీ నాయకులు డాక్టర్ గీతాహాసంతి విజేతలకు బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ పులిబండ్ల అశోక్, కన్వీనర్ వేపూరి శ్రీనివాసరావు, నాయకులు కేదారి నాగేశ్వరరావు, పాలవాయి ఆదినారాయణ, గాసి శ్రీనివాసరావు, దియ్య కొండయ్య, నామాల కోటి వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.



# వైసీపీలో అన్ని వర్గాలకు సముచిత స్థానం

**మాచర్ల, జనవరి 5 ప్రభాతవార్త:** వైసీపీ ప్రభుత్వంలోనే అన్ని వర్గాలకు సముచిత స్థానం దక్కుతుందని ప్రభుత్వ విప్, శాసనసభ్యుడు పిన్నెల్లి రామకృష్ణారెడ్డి అన్నారు. మాచర్ల వ్యవసాయ మార్కెట్‌యార్డు చైర్మన్‌గా నూతనంగా ఎంపికైన తాడి వెంకటేశ్వరరెడ్డి తన అనుచరగణంతో గురువారం మాచర్ల పట్టణంలోని వైసీపీ కార్యాలయానికి చేరుకున్నారు. తనకు పదవి వచ్చేందుక కృషి చేసిన ఎమ్మెల్యే పీఆర్కేకు, వైసీపీ యువజన విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పిన్నెల్లి వెంకటరామిరెడ్డిలను కలుసుకొని కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం పార్టీ శ్రేణులు వీరి ముగ్గురికి పూలమాలలు వేసి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో వైసీపీ నేతలు పాల్గొన్నారు.



# పాల ఉత్పత్తి, వేతన కార్యదర్శుల జనరల్ బాడీ సమావేశం

**సత్తెనపల్లి, జనవరి 5 ప్రభాతవార్త :** పాల ఉత్పత్తిదారుల, సహకార సంఘముల వేతన కార్యదర్శుల, వర్కర్స్ యూనియన్ సత్తెనపల్లి బ్రాంచ్ జనరల్ బాడీ సమావేశం బ్రాంచ్ యూనియన్ అధ్యక్షులు మంచికంటి మధుబాబు అధ్యక్షతన గురువారం నిర్వహించారు. ఈ సమావేశంలో రెంటపాళ్ళ బిఎంసి ఇన్‌ఛార్జి మేనేజర్ టి.గోపి, సంఘం మిల్క్ ప్రొడ్యూసర్స్ కంపెనీఈ లిమిటెడ్ ఛైర్మన్ ధూళిపాళ్ళ నరేంద్రకుమార్ 55వ జన్మదిన శుభాకాంక్షలను తెలియజేశారు. ఈ సమావేశంలో రాష్ట్ర యూనియన్ ప్రధాన కార్యదర్శి ఆలూరి రమణయ్య మాట్లాడుతూ డివిసి అభయ్‌లో అంతర్భాగమైన మరణ సహాయ నిధి ద్వారా రూ.1,45,800 రిటైర్డ్‌మెంట్ పథకం ద్వారా వయస్సు, సర్వీసు ప్రాతిపదికన ఏర్పాటు చేస్తున్న డైరీ ఛైర్మన్ ధూళిపాళ్ళ నరేంద్రకుమార్‌కు కృతజ్ఞతలు తెలిపారు. జిల్లా యూనియన్ అధ్యక్షులు నాగుమోతు రామారావు మాట్లాడుతూ మరణ సహాయనిధి, రిటైర్డ్‌మెంట్ పథకంలో ఇంకా చేరని వారందరినీ చేరవలసిందిగా కోరారు. ఈ సమావేశంలో సత్తెనపల్లి బ్రాంచ్ కార్యదర్శి ముప్పసాని కోటేశ్వరరావు, వెంకటేశ్వరరెడ్డి, నర్రవాడ మస్తాన్‌వలి, దండా కోటేశ్వరరావు, కాసరబద్ద వీరబ్రహ్మం, రెంటపాళ్ళ బిఎంసి పరిధిలోని సూపర్‌వైజర్లు తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్ర వ్యవసాయ సలహామండలి సభ్యునిగా విజయభాస్కరరెడ్డి

**సత్తెనపల్లి, జనవరి 5 ప్రభాతవార్త :** రాష్ట్ర వ్యవసాయ సలహామండలి సభ్యునిగా కళ్ళం విజయభాస్కరరెడ్డి నియమితులయ్యారు. గురువారం ఆయన నివాసంలో మార్కెట్ కమిటీ మాజీ ఛైర్మన్ రాయపాటి పురుషోత్తమరావు, ఇన్‌చార్జి ఏడిఏ ఎస్.శ్రీధర్‌రెడ్డి, మండల అభివృద్ధి కమిటీ ఛైర్మన్ సుబ్బారెడ్డి, నాయకులు అబ్బూరి వీరాంజనేయులు ఆయనను కలిసి పుష్పగుచ్ఛం అందించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా విజయభాస్కరరెడ్డి మాట్లాడుతూ తన నియామకానికి సహకరించిన రాష్ట్ర మంత్రి అంబటి రాంబాబుకు కృతజ్ఞతలు తెలిపారు. వ్యవసాయ రంగాన్ని అన్ని విధాలా అభివృద్ధి చేసేందుకు సిఎం జగన్‌మోహన్‌రెడ్డి ఎంతో కృషి చేస్తున్నారని, రైతాంగానికి మేలు చేసేందుకు తన వంతు పాత్ర పోషిస్తానని విజయభాస్కరరెడ్డి తెలియజేశారు.



# కోడెల శివరామ్ హౌస్ అరెస్ట్

**సత్తెనపల్లి, జనవరి 5 ప్రభాతవార్త :** సత్తెనపల్లి నియోజకవర్గ నాయకులు, యువనేత డాక్టర్ కోడెల శివరామ్‌కు పోలీసులు నోటీసులు ఇచ్చారు. తెలుగుదేశంపార్టీ అధినేత చంద్రబాబునాయుడుకు మద్దతుగా పార్టీ నాయకులు పట్టణంలో ఎటువంటి కార్యక్రమాలు నిర్వహించకుండా ముందస్తుగా పోలీసులు హౌస్ అరెస్ట్ చేశారు. చంద్రబాబు పర్యటనను అడ్డుకోవడాన్ని వ్యతిరేకిస్తూ నిరసన చేపట్టాలని టిడిపి నాయకులు భావించారు. ఈ కార్యక్రమాన్ని విరమించుకోవాలని పోలీసులు తెలియజేశారు. అనుమతి లేదని నోటీసులు జారీ చేశారు. ఈ సందర్భంగా డాక్టర్ కోడెల శివరామ్ మాట్లాడుతూ ప్రజాస్వామ్యంలో ప్రతి ఒక్కరికీ భావస్వేచ్ఛ ప్రకటన ఉంటుందన్నారు. దానిని హరించే హక్కు ఎవరికీ లేదన్నారు. మీడియా గొంతును, ప్రతిపక్షాల గొంతును ప్రభుత్వం నొక్కుతుందన్నారు. న్యాయస్థానాలు మొట్టికాయలు వేసినా సిగ్గు రాలేదన్నారు. తన సొంత నియోజకవర్గానికి చంద్రబాబునాయుడు వెళ్ళకుండా అడ్డుకోవడం దేనికి సంకేతమన్నారు. ఇటువంటి ప్రభుత్వం తగిన మూల్యం చెల్లించక తప్పదన్నారు. రాబోయే రోజుల్లో చంద్రబాబునాయుడు పాలన తిరిగి వస్తుందని డాక్టర్ కోడెల శివరామ్ అన్నారు.



# వాలంటీర్ల బెదిరింపులు దురదృష్టకరం

**సత్తెనపల్లి, జనవరి 5 ప్రభాతవార్త :** ప్రజాస్వామ్యంలో వాలంటీర్లు బెదిరింపులకు దిగుతున్నారని బిజెపి నాయకులు అన్నారు. గురువారం స్థానిక పార్టీ కార్యాలయంలో అధ్యక్షులు దివ్వెల శ్రీనివాసరావు తాడువాయి రాములు భవన్‌లో ప్రెస్‌నోట్ విడుదల చేశారు. సంక్రాంతి సంబరాల నిర్వహణ పేరుతో చట్ట వ్యతిరేకమైన లాటరీ టిక్కెట్లను అమ్ముతున్నారని తెలిపారు. కొన్ని రకాల పెన్షన్‌దారుల వద్ద నుండి నెలవారీ ఇచ్చే మొత్తంలో రూ.100లు వెచ్చించి లాటరీ టిక్కెట్లు కొనుగోలు చేయాలని బలవంతం చేయడం శోచనీయమన్నారు. అధికారులు వెంటనే చర్యలు చేపట్టాలని కోరిన వారిలో నాయకులు చందోలు మల్లికార్జునరావు, నోముల చలపతిరావు, శివశంకరరావు, శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.



# పాలిటెక్నిక్ కళాశాల అభివృద్ధి పనులను పరిశీలించిన ఎమ్మెల్యే

**క్రోసూరు, జనవరి 5 ప్రభాతవార్త :** పాలిటెక్నిక్ కళాశాల అభివృద్ధి పనులను పెదకూరపాడు ఎమ్మెల్యే నంబూరు శంకరరావు గురువారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పనులను త్వరగా పూర్తి



చేయాలని ఆదేశాలు ఇవ్వడం జరిగిందన్నారు. క్రోసూరు సమీపంలో రూ.7.2 కోట్ల నిధులతో పాలిటెక్నిక్ కళాశాల నూతనంగా నిర్మిస్తున్నామన్నారు. పనులకు సంబంధించి అన్ని వివరాలను అడిగి తెలుసుకున్నామన్నారు. మౌలిక సదుపాయాల ఏర్పాటులో, నాణ్యతలో రాజీపడవద్దని ఆదేశాలు ఇచ్చామన్నారు. వచ్చే విద్యా సంవత్సరం నాటికి పనులు పూర్తి చేసి క్లాసులు ప్రారంభించే దిశగా చర్యలు తీసుకోవాలని సూచించామని ఎమ్మెల్యే నంబూరు శంకరరావు తెలియజేశారు.

# ప్రపంచాన్ని హడలెత్తిస్తున్న కొత్త వేరియంట్లు

## 66.68 కోట్లకు చేరిన ప్రపంచ కరోనా కేసులు
## 67.04 లక్షలకు పెరిగిన వైరస్ మృతులు

**జెనీవా, జనవరి 5:** ప్రపంచదేశాలను కరోనా మహమ్మారి ఇప్పటికీ హడలెత్తిస్తోంది. కొత్తకొత్త వేరియంట్లతో వైరస్ ఏక్షణంలో ఏ కొత్త వేరియంట్ బయటికి వస్తుందో తెలియని పరిస్థితి. కరోనా ఉప వేరియంట్‌గా ఒమిక్రాన్ వెలుగు లోకి వచ్చినతర్వాత అనేక ఉప వేరియంట్లు బయటపడ్డాయి. ఇపుడు ఎక్స్‌బిబి15 ప్రపంచ దేశాలను హడలెత్తిస్తోంది. కాగా ప్రపంచ వ్యాప్తంగా గురువారం నాటికి 66.68 కోట్లమందికి కరోనాసోకి వారిలో 67.04 లక్షల మంది చనిపోయారు. రికవరీలు 63.85కోట్లమంది కరోనానుంచి రికవరీకాగా మరో 2.16 కోట్లమంది ఇప్పటికీ వైరస్‌తో సతమతం అవుతున్నారు. యూరోప్ దేశాల్లో మొత్తం 24.32 కోట్ల మందికికరోనాసోకి 19.83 లక్షల మందిచనిపోయారు. మరో 7522 మందిపరిస్థితి విషమంగా ఉంది. రికవరీలు 23.78 కోట్లమంది కోలుకోగా మరో 34.79లక్షలమంది ఇప్పటికీ మృత్యువుతో పోరాడుతున్నారు. ఉత్తర అమెరికా దేశాల్లో మొత్తం 12.18 కోట్లమందికి కరోనాసోకి మరో 15.81 లక్షలమందిచనిపోయారు. మరో 10,127 మందిపరిస్థితి విషమించింది. రికవరీలు 11.65కోట్లమంది రికవరీకాగా మరో 37.78 లక్షలమంది ఇప్పటికీ మృత్యువుతో పోరాటం చేస్తున్నారు. ఆసియా దేశాల్లో మొత్తం కరోనా కేసులు 20.83 కోట్లకుపైగా నమోదుకాగా 15.14 లక్షలమంది చనిపోయారు. రికవరీలు 19.42కోట్లకుపైగా ఉననఆనయి. మరో 1.25 కోట్లమంది ఇప్పటికీ మృత్యువుతో పోరాటం చేస్తున్నారు. వీరుకాకుండామరో 14, 291 మందిపరిస్థితి విష మించింది. దక్షిణ అమెరికా దేశా ల్లో మొత్తం 6.70 కోట్లమందికి వైరస్‌సోకి 13.42 లక్షలమంది చనిపోయారు. మరో 10,314 మందిపరిస్థితి విషమించింది. రికవరీలు 6.47 కోట్లకుపైగా నమోదుకాగా మరో 10.45 లక్షలమంది ఇప్పటికీ మృత్యువుతో పోరాడుతున్నారు. ఆఫ్రికా దేశాల్లో మొత్తం కరోనాకేసులు 1.27 కోట్లకుపైగా నమోదుకాగా వారిలో 2,58,368 మంది చనిపోయారు. 19 ద్వీపకల్ప దేశాల పరంగాచూస్తే 1.36 కోట్లమందికి కరోనా సోకి వారిలో 23,504 మంది చనిపోయారు. రికవరీలు 1.34 కోట్లకు పైగా నమోదు కాగా మరో 2,61,299 మంది మృత్యువుతో పోరాటం చేస్తున్నారు.

# హిమాచల్‌ప్రదేశ్ అసెంబ్లీ స్పీకర్‌గా కుల్‌దీప్‌సింగ్ పఠానియా ఏకగ్రీవ ఎన్నిక



**ధర్మశాల, జనవరి 5:** హిమాచల్‌ప్రదేశ్ అసెంబ్లీ స్పీకర్‌గా కుల్‌దీప్‌సింగ్ పఠానియా గురువారం అసెంబ్లీలో ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. పఠానియా మూజువాణి ఓటు ద్వారా ఏకగ్రీవంగా ఎన్నికయ్యాక ఆయనను ముఖ్యమంత్రి సుఖ్‌విందర్‌సింగ్ సుఖు, ప్రతిపక్ష నేత జైరామ్ ఠాకూర్ స్పీకర్ ఆసనం వరకు తోడ్కొని వెళ్లారు. సీనియర్ కాంగ్రెస్ నాయకుడైన కుల్‌దీప్‌సింగ్ పఠానియా ఐదుసార్లు ఎమ్మెల్యేగా సేవలందించారు. చంబా జిల్లాలోని భటియ్యట్ నుంచి ప్రాతినిథ్యం వహిస్తున్న పఠానియా స్పీకర్ పదవికి ఆయన ఒక్కరే అభ్యర్థిగా రంగంలో ఉన్నారు. దాంతో ఆయన ఎన్నిక ఏకగ్రీవం అయ్యింది. కాగా, పఠానియా తరఫున బుధవారం పార్టీ నాయకులు మూడు సెట్ల నామినేషన్ పత్రాలు దాఖలు చేశారు. పార్టీ సీనియర్ నేతల సమక్షంలో విధానసభ కార్యదర్శి యశ్‌పాల్‌కు పఠానియా తన నామినేషన్ పత్రాలు సమర్పించారు. విధానసభకు 1985, 1993, 2003, 2007, 2022 సంవత్సరాల్లో పోటీ చేసి ఎమ్మెల్యేగా గెలిచారు. అయితే 1993, 2003 ఎన్నికల్లో మాత్రం ఆయన స్వతంత్ర అభ్యర్థిగా విజయం సాధించారు.



# ఢిల్లీ మాజీ మంత్రి మమ్మల్ని బెదిరించారు
## తీహార్ జైలు అధికారులఫిర్యాదు

**న్యూఢిల్లీ, జనవరి 5:** మనీలాండరింగ్ కేసులో తీహార్ జైలులో ఉన్న ఆమ్ ఆద్మీ పార్టీ నేత, ఢిల్లీ మాజీమంత్రి సత్యేందర్‌జైన్ జైలు అధికారులను బెదిరించినట్లు ఫిర్యాదు దాఖలైంది. మనీలాండరింగ్ కేసులో గతేడాది మే 31న సత్యేందర్‌జైన్‌ను ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్(ఇడి) అరెస్ట్ చేసింది. అప్పటి నుంచి జైన్ తీహార్ జైలులో ఉంటున్నారు. జైన్ తమను బెదిరిస్తున్నారని, తీవ్ర పరిణామాలు ఎదుర్కోవాల్సి ఉంటుందని హెచ్చరిస్తున్నారని కొందరు అధికారులు జైళ్లశాఖ డైరెక్టర్ జనరల్‌కు ఫిర్యాదు చేశారు. ఫిర్యాదీదారుల్లో తీహార్ ప్రిజన్ ఎఐజి, సూపరింటెండెంట్ ఆఫ్ జైల్ నెంబర్ 7(ఎస్‌సిజె 7), డిప్యూటీ సూపరింటెండెంట్, అసిస్టెంట్ సూపరింటెండెంట్, తీహార్ జైలు న్యాయాధికారి ఉన్నారు. తాము జైన్‌కు షోకాజ్ నోటీస్ ఇచ్చేందుకు వెళ్లినపుడు ఆయన తమను బెదిరించారని డిప్యూటీ సూపరింటెండెంట్ ప్రవీణ్ కుమార్, అసిస్టెంట్ సూపరింటెండెంట్ జైదేవ్ డిసెంబర్ 8న ఇచ్చిన ఫిర్యాదులో పేర్కొన్నారు. జైలులో అనుచితంగా ప్రవర్తించినందుకు సమాధానం చెప్పాలని ఆ నోటీస్ ఇచ్చామని అధికారులు తెలిపారు. ఇదంతా చేస్తున్నది న్యాయాధికారి అని నాకు తెలుసు. ఆయనను సిసిటివి ఫుటేజీ ఇవ్వాలని అడుగుతాను. ఎస్‌సిజె 7 రాజేశ్ చౌదరిని వదిలే ప్రసక్తే లేదు. అతని సంగతి చూస్తాను. ఉద్యోగం ఎలా చేయాలో అతనికి నేర్పిస్తాను. నాకు వ్యతిరేకంగా వ్యవహరించిన ఉద్యోగులెవ్వరినీ విడిచిపెట్టే ప్రసక్తే లేదంటూ బెదిరించారన్నారు.

## యుపి సిఎం కాషాయ దుస్తులపై వివాదం
# ఆధునికంగా కనిపించాలంటూ కాంగ్రెస్ సీనియర్ నేత హితవు

**ముంబయి, జనవరి5:** కాంగ్రెస్ సీనియర్ నేత, మహారాష్ట్ర మాజీ మంత్రి హుస్సేన్ దల్వాయి ఉత్తరప్రదేశ్ ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్ వస్త్రధారణపై వివాదాస్పద వ్యాఖ్యలు చేశారు. సిఎం యోగి కాషాయ దుస్తులు ధరించడం మానేయాలని ఆయన వ్యాఖ్యానించారు. ఆదిత్యనాథ్ తన రాష్ట్రంలో పెట్టుబడులను ఆకర్షించాలంటే ఆధునిక దుస్తులు ధరించడం అలవరచుకోవాలని అన్నారు. ఈ మేరకు యుపి సిఎంపై కాంగ్రెస్ నేత తీవ్ర విమర్శలు చేశారు. వచ్చే నెలలో లక్నోలో గ్లోబల్ ఇన్వెస్టర్స్ సమ్మిట్ జరగనుంది. ఈ క్రమంలో దేశ, విదేశీ పెట్టుబడిదారులను ఆకర్షించడానికి యుపి సిఎం యోగి ఆదిత్యనాథ్ రెండు రోజుల నిమిత్తం దేశ ఆర్థిక రాజధాని ముంబైలో పర్యటిస్తున్నారు. ఈ సందర్భంగా దల్వాయి మాట్లాడుతూ మహారాష్ట్ర నుంచి యోగి పరిశ్రమలను తీసుకెళ్లకుండా తన సొంత రాష్ట్రంలో కొత్త పరిశ్రమలను ఏర్పాటు దిశగా కృషి చేస్తే బాగుంటుందని మండిపడ్డారు. పరిశ్రమలకు మహారాష్ట్ర మంచి సదుపాయాలను కల్పించింది. కాబట్టి ఇక్కడి నుంచి పరిశ్రమలను తీసుకోకుండా రాష్ట్రంలో కొత్త పరిశ్రమలను ఏర్పాటు చేసుకోవాలి. వాటి అభివృద్ధికి అవసరమైన అనుకూల వాతావరణాన్ని కల్పించండి. పరిశ్రమ అనేది ఆధునికతకు ప్రతీక. యూపి సిఎం కొంత ఆధునికతను పెంపొందించుకోవాలి. ప్రతిరోజు మతం గురించి మాట్లాడకండి. కాషాయ బట్టలు ధరించడం మానేయండి. కొంచెం మాడ్రన్‌గా ఉండటానికి ప్రయత్నించండి. ఆధునిక ఆలోచనలను అలవరచుకోవాలి అంటూ వ్యాఖ్యానించారు. ఇదిలా ఉండగా ఉత్తరప్రదేశ్ ఆర్థిక వ్యవస్థను బలోపేతం చేయడానికి, గ్లోబల్ ఇన్వెస్టర్స్, సమ్మిట్‌కు విదశీ పెట్టుబడిదారులను ఆహ్వానించడానికి రాష్ట్రంలోని వివిధ రంగాలలో ఉన్న అవకాశాలను వారికి అందించేందుకు స్వయంగా సిఎం రంగంలోకి దిగారు. దేశంలోని ప్రముఖ వ్యాపారవేత్తలు, బ్యాంకర్లతో పాటు ప్రముఖ సినీ ప్రముఖులతో గురువారం సమావేశమవనున్నారు. అలాగే దేశ ఆర్థిక రాజధాని ముంబై నుంచి దేశీయ రోడ్‌షోలను ప్రారంభించనున్నారు.





# విలియం నా కాలర్ పట్టుకుని తోసేశాడు: ప్రిన్స్ హ్యారీ

**లండన్, జనవరి 5:** భార్య ప్రేమ, వివాహ బంధం కోసం రాచరికాన్ని వదులుకున్న ప్రిన్స్ హ్యారీ బ్రిటన్ రాజకుటుంబానికి దూరమయ్యారు. నటి మేఘన్ మెర్కెల్‌తో పెళ్లి విషయంలో ఆయనకు కుటుంబంతో అభిప్రాయభేదాలు తలెత్తిన విషయం విదితమే. అయితే ఓ సారి ఆమె గురించి హ్యారీ, ఆయన అన్న ప్రిన్స్ విలియం మధ్య పెద్ద గొడవే జరిగి అది భౌతిక దాడికి దారితీసింది. తన స్వీయ జీవిత చరిత్ర పుస్తకం స్పేర్‌లో హ్యారీ ఈ సంచలన విషయాలను బయటపెట్టారు. జనవరి 10నో స్పేర్' పుస్తకాన్ని హ్యారీ ఆవిష్కరించనున్నారు. ఈలోగా ఈ పుస్తకంలోని కొన్ని కీలక అంశాలను ఒక పత్రిక ప్రచురించింది. 2019లో ఈ ఘటన జరిగినట్లు హ్యారీ తన పుస్తకంలో పేర్కొన్నారు. లండన్‌లోని మా ఇంట్లో మేఘన్ గురించి నాకు, విలియంకు మధ్య వాగ్వాదం మొదలైంది. ఆమె మొరటు మనిషి అని విలియం ఆరోపించాడు. నాకు కోపం వచ్చింది. మీడియా చెప్పిందే గుడ్డిగా నమ్ముతున్నావా? అని అరిచాను. ఆ వాగ్వాదం కాస్తా తీవ్రంగా మారింది. విలియం నా కాలర్ పట్టుకుని లాగి నేలపైకి తోసేశాడు. దీంతో నేను శునకానికి ఆహారం వేసే గిన్నెపై పడిపోయాను. ఆ గిన్నె విరిగి ఆ ముక్కలు నా వెన్నుకు గుచ్చుకున్నాయి. ఇదంతా క్షణాల్లో జరిగింది. కిందపడ్డ నన్ను కనీసం పైకి లేపలేదు. నేను లేచి విలియంను వెళ్లిపొమ్మని అరిచాను. విలియం బయటకు వెళ్తూ, ఇదంతా మేఘన్‌కు చెప్పాల్సిన అవసరం లేదు అని అన్నాడు. నేను కూడా వెంటనే ఈ విషయాలన్నీ మేఘన్‌కు చెప్పలేదు. కానీ ఆ తర్వాత నా గాయాలను చూసి ఆమెకు ఏం జరిగిందో చెప్పమని బలవంతం చేసింది. అదంతా విని ఆమె ఆశ్చర్యపోలేదు కానీ చాలా బాధపడింది అని హ్యారీ తన గతాన్ని గుర్తుచేసుకున్నారు. అమెరికా నటి అయిన మేఘన్ మెర్కెల్‌ను హ్యారీ 2018లో ప్రేమ వివాహం చేసుకున్నారు. ముందు నుంచే మేఘన్ విషయంలో రాజకుటుంబంలో విభేదాలున్నాయి. పెళ్లి తర్వాత ఇవి మరింత తీవ్రమవడంతో 2020లో హ్యారీ-మేఘన్ దంపతులు రాచరిక విధులను వదులుకొని అమెరికాలో స్థిరపడ్డారు. మేఘన్ విషయంలో కుటుంబం చూపిన వివక్ష కారణంగానే తాను కుటుంబానికి దురమయ్యానని హ్యారీ అనేకసార్లు బహిరంగంగానే వెల్లడించారు.

# ఒక్కరోజులో కరోనా కేసులు 185
## దేశంలో మొత్తం కరోనా బాధితులు 4,46,79,319

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్,జనవరి5:** భారత్‌లో కరోనా వైరస్ వ్యాప్తి కొనసాగుతోంది.గడిచిన 24 గంటల్లో దేశవ్యాప్తంగా 185కేసులు నమోదయ్యాయి. మృతి నమోదు కాలేదు. ఇప్పటివరకు దేశంలో కరోనా బారిన పడిన మొత్తం బాధితుల సంఖ్య 4,46,79,319 కి చేరిందని కేంద్ర ఆరోగ్య,కుటుంబ సంక్షేమ శాఖ వెల్లడించింది.మొత్తం బాధితుల్లో ఇప్పటి వరకు 4,41,46,055 మంది కోలుకోగా 2554మంది దేశంలోని వివిధ ఆసుపత్రుల్లో చికిత్స పొందుతున్నారు.ఇప్పటి వరకు దేశంలో కరోనా కారణంగా మృతి చెందినవారి సంఖ్య 5,30,710కు చేరినట్లు కేంద్ర ప్రభుత్వం ప్రకటించింది.ప్రస్తుతం దేశంలో కరోనా వైరస్ బారినపడి కోలుకుంటున్న వారి(రికవరీ రేటు) 98.81 శాతంగా ఉంది.దేశంలో కరోనా కారణంగా మరణాల రేటు 1.19శాతంగా ఉంది. మహారాష్ట్రలో కరోనా పాజిటీవ్ కేసుల సంఖ్య 81,36,725కి చేరగా,79,88,168 మంది వరకు కోలుకున్నారు.1,48,417మంది ప్రాణాలు కోల్పోయారు.కేరళలో కరోనా పాజిటీవ్ కేసుల సంఖ్య 68,28,667కి చేరింది.అందులో 67,55,700మంది కోలుకున్నారు. 71,561మంది మరణించారు. కర్ణాటకలో కరోనా పాజిటీవ్ కేసుల సంఖ్య 40,72,144 చేరింది. అందులో 40,31,527మంది కోలుకున్నారు. 40,308మంది మరణించారు. తమిళనాడులో కరోనా బాధితుల సంఖ్య 35,94,478కి చేరింది. అందులో 35,56.339 మంది కోలుకున్నారు. 38,049 మంది మరణించారు.

# ఫిలిప్పీన్స్‌లో భారత్ కబడ్డీ కోచ్ దారుణ హత్య

**మనీలా, జనవరి 5:** పిలిప్పీన్స్ రాజధాని మనీలాలో దారుణ సంఘటన వెలుగు చూసింది. భారత్‌లోని పంజాబ్, మోగా ప్రాంతానికి చెందిన కబడ్డీ కోచ్ గుర్‌ప్రీత్ సింగ్ గింద్రూ (43)ను దుండగులు కాల్చి చంపినట్లు మనీలా పోలీసులు తెలిపారు. గుర్‌ప్రీత్ నాలుగేళ్ల క్రితం పిలిప్పీన్స్ వెళ్లాడు. పని పూర్తిచేసుకుని ఇంటికి వచ్చిన క్రమంలో ఇంట్లోకి చొరబడిన కొందరు దుండగులు కాల్పులు జరిపారు. దీంతో తలలో తూటాలు దిగి అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోయాడు. కబడ్డీ కోచ్‌ను దుండగులు ఎందుకు హత్యచేశారు, దాడికి గత కారణాలేంటనే విషయంపై ఎలాంటి స్పష్టత లేదు. కెనడాలోని ఒంటారియాలో మరో భారతీయుడు హత్యకు గురయ్యాడు. పంజాబ్‌కు చెందిన మోహిత్ శర్మ (28) నిర్మాణుష్య ప్రాంతంలో కారు వెనకసీటులో మృతి చెంది కనిపించాడు. కొద్ది రోజులుగా విదేశాల్లో భారత సంతతి వ్యక్తులపై దాడులు, హత్యలు పెరిగిపోతున్నాయి. భారతీయులపై దాడులు పెరిగిన క్రమంలో కెనడాలో ఉన్న పౌరులు అప్రమత్తంగా ఉండాలని భారత విదేశాంగ శాఖ మార్గదర్శకాలు కూడా జారీచేసిన విషయం విదితమే.

# వందేభారత్‌పై రాళ్లదాడి బెంగాల్‌లో కాదు బీహార్‌లో :సిఎం మమతాబెనర్జీ
## ఒకదాడి బెంగాల్‌లో, మరొకటి బీహార్‌లో : రైల్వే అధికారులు



**కోల్‌కతా, జనవరి 5:** పశ్చిమబెంగాల్‌లోని హౌరా నుంచి న్యూజల్పాయిగుడి వరకు ఇటీవల ప్రారంభమైన వందేభారత్ ఎక్స్‌ప్రెస్‌పై జరిగిన రాళ్లదాడి మరోసారి వివాదాస్పదమైంది. ఆ రైలు బీహార్‌లో ప్రయాణిస్తున్న సమయంలో రాళ్లదాడి జరిగిందని, తమ రాష్ట్రంలో కాదని బెంగాల్ ముఖ్యమంత్రి మమతాబెనర్జీ తాజాగా పేర్కొనడంతో మరోసారి ఈ వివాదంపై చర్చ జరుగుతోంది. తప్పుడు సమాచారంతో బెంగాల్‌కు చెడ్డపేరు తీసుకొస్తున్నవారిపై చట్టపరంగా చర్యలు తీసుకుంటామని మమత హెచ్చరించారు. ఇదే అంశంపై ఈస్టర్న్ రైల్వే అధికారులు వివరణ ఇచ్చారు. ఒక రాళ్లదాడి ఘటన బీహార్‌లో జరగ్గా, మరోదాడి బెంగాల్‌లో జరిగిందని అధికారులు వివరించారు. రైలులోని సిసి కెమెరా ఫుటేజీ ఆధారంగా.. రాళ్లు రువ్వినవారిని గర్తించినట్లు గురువారం వారు వెల్లడించారు. కాగా,వందేభారత్‌పై రాళ్లదాడి జరిగింది బెంగాల్‌లో కాదు, బీహార్‌లో అని మమత అన్నారు. ఇప్పటివరకు వందేభారత్ రైలు తమ రాష్ట్రానికి కేటాయించనందున బీహార్ ప్రజలు గుర్రుగా ఉన్నారని, అందుకే వారు దాడి చేశారని మమత చెప్పుకొచ్చారు. బీహార్‌లోని ప్రస్తుత ప్రభుత్వం బిజెపితో లేనందున వారికి రైలు రాలేదు. కేవలం ఆ కారణంతో ఆ రాష్ట్రానికి వందేభారత్ సేవలను తిరస్కరించడం సరికాదని కూడా మమత అన్నారు. డిసెంబర్ 30న హౌరా నుంచి వందేభారత్ రైలును ప్రధాని మోడీ వర్చువల్‌గా ప్రారంభించిన విషయం తెలిసిందే. ఆ తర్వాత జనవరి 2న మాల్దా పట్టణానికి 50 కిలోమీటర్ల దూరంలోని కుమార్‌గంజ్(బెంగాల్) రైల్వేస్టేషన్ సమీపంలో రాళ్లదాడి జరిగింది. ఆ దాడిలో ఓ కోచ్ గ్లాస్‌డోర్ ధ్వంసమైంది. మరుసటిరోజు రెండో రాళ్లదాడి బీహార్‌లోని కిషన్‌గంజ్ జిల్లాలో జరిగింది. ఈ ఘటనలో కోచ్ కిటికీలు ధ్వంసమయ్యాయి.

# ఇడియట్స్ అంటూ కాంట్రాక్టర్ కళ్లద్దాలు పగులగొట్టిన ఎమ్మెల్యే!

**బెంగళూరు, జనవరి5:** కర్ణాటకలోని రాయ్‌చూర్‌లో నిర్మాణ పనుల ప్రాజెక్టును తనిఖీ చేసేందుకు వచ్చిన జెడిఎస్ ఎమ్మెల్యే రాజా వెంకటప్ప సహనం కోల్పోయారు. ఈ పనుల్లో జాప్యం ఎందుకు జరుగుతోందంటూ నిర్మాణ పనుల బాధ్యులపై మండిపడ్డారు. అక్కడ ఉన్న కాంట్రాక్టర్‌ను చూస్తూ ఇడియట్స్ మీరు గుల్బర్గా నుంచి ఇక్కడికి ఎందుకు వలస వచ్చారని ప్రశ్నించారు. మన జిల్లా నుంచి ఉద్యోగానికి ఎవరూ లేరా? అంటూ తిట్టిపోశారు. మనవాళ్లు అయితే ఈ పాటికి పని పూర్తి అయిపోయేదంటూ విరుచుకుపడ్డారు. అంతేగాదు ఎమ్మెల్యే ఆ కాంట్రాక్టర్ ముఖానికి ఉన్న కళ్లద్దాలను లాక్కొని పగలగొట్టడమే కాక ఇక్కడ నుంచి తోసేస్తానని బెదిరించాడు. ఆ తర్వాత జెఇ శ్యామలప్ప అనే మరో వ్యక్తిని కూడా దుర్భాషలాడారు. వాస్తవానికి రోడ్డు నిర్మాణ పనులు ప్రారంభించి యేడాది దాటినా పూర్తవకపోవడంపై కవితా పట్టణం స్థానికులు ఎమ్మెల్యేను ప్రశ్నిస్తున్నారు. ఈ నేపథ్యంలోనే జెడిఎస్ ఎమ్మెల్యే వెంకటప్ప రోడ్డు నిర్మాణ కాంట్రాక్టర్లపై మండిపడ్డారు. మీరంతా నా ప్రతిష్టను దిగజార్చాలనే ప్రయత్నం చేస్తున్నారంటూ వారిపై ఆరోపణలు చేశారు. చెప్పుడు మాటలు వింటూ కావాలనే జాప్యం చేస్తూ నాసిరకంగా పనులు చేస్తున్నారంటూ శారీరక దాడికి దిగారు. అందుకు సంబంధించిన దృశ్యాలు కొందరు కెమెరాలో బంధించడంతో ఈ ఘటన వెలుగు చూసింది.



# ప్రతినిధుల సభలో కొలిక్కిరాని స్పీకర్ ఎన్నిక

**న్యూయార్క్, జనవరి 5:** అమెరికా చట్టసభల్లో ప్రతినిధుల సభకు ఎన్నికకావాల్సిన స్పీకర్ పదవికి ఎన్నిక ఇప్పటికీ దిగ్బంధంలోనే కొనసాగుతోంది. రిపబ్లిన్ల ప్రతినిధిగా కాలిఫోర్నియా నుంచి వచ్చిన కెవిన్ మెక్‌కార్తీ రెండో సారి కూడా ఎన్నికకాలేకపోయారు. నాలుగు, ఐదు, ఆరు ఓట్లను నివేదించినా వాటి ఫలితాలు కూడా మెక్‌కార్తీని ఎంపికచేయ లేకపోయాయి. ప్రతినిధులసభలో 216:214 చొప్పున ఓట్లు పోల్ అయ్యాయి. దీనితో వెంటనే సభను వాయిదావేయాలని అటు డెమొక్రాట్లు, ఇటు రిపబ్లికన్లు ఒకరిపై ఒకరు నినాదాలుచేసుకున్నారు. ఇప్పటివరకూ ఎలాంటి ఎంపిక కాలేదని మెక్‌కార్తీ వెల్లడించారు. మెజార్టీసాధన దిశగా మెక్ కార్తీరాలేదు. 201 ఓట్లు మాత్రమే పోల్ అయ్యాయి. రెండోరోజు గురువారం కూడా అదేపరిస్థితి కనిపించింది. ఒక్కరోజులో ఓట్ల తేడా కనిపిస్తుందని కూబా భావించలేదని, అయితే మరిన్ని ఓట్లు రాగలవన్న ధీమాను మెక్‌కార్తీ వ్యక్తంచేసారు.

కాలిఫోర్నియా రిపబ్లికన్‌గా మెక్‌కార్టీ స్పీకర్ పదవికి పోటీలో నిలిచిన సంగతి తెలిసిందే. మెక్‌కార్తీ మద్దతుదారులు, వ్యతిరేకుల మధ్య అమెరికా కాపిటల్ భవనంలో పలు దఫాలుగా చర్చలు జరుపుతూనే ఉన్నారు. మాజీ అధ్యక్షుడు డొనాల్డ్‌ట్రంప్ కూడా మెక్‌కార్తీకి బహిరంగంగానే మద్దతు పలికారు. దేశ చరిత్రలో ఇంతటి దిగ్బంధం ఎప్పుడూ లేదని, అనిశ్చితి రాలేదని రిపబ్లికన్లు చెపుతున్నారు. అలాగే చరిత్రలో మొదటిసారి ఇద్దరు ఆఫ్రికన్ అమెరికన్ లను ప్రతినిదుల సభకు నామినేట్‌చేసారు.

# ఉత్తరాఖండ్‌లో వందలాది ఇళ్లకు పగుళ్లు భయాందోళనల్లో ప్రజలు



**జోషిమఠ్, జనవరి 5:** ఉత్తరాఖండ్‌లోని జోషిమఠ్ ప్రాంత ప్రజలు కొన్ని రోజులుగా ఊపిరిబిగపట్టుకొని జీవిస్తున్నారు. అక్కడి భూమి కుంగిపోవడంతో వందలాది ఇళ్లు పగుళ్లు పారాయి. దాంతో, వారు నిద్రలేని రాత్రులు గడుపుతున్నారు. దాదాపు 60 కుటుంబాలు ఇప్పటికే అక్కడి నుంచి ఖాళీ చేశాయి. 29 కుటుంబాలను సురక్షిత ప్రాంతాలకు తరలించినట్లు అధికారులు తెలిపారు. మరో 500 కుటుంబాలు ఎటూపోలేక బిక్కుబిక్కుమంటూ అక్కడే గడుపుతున్నాయి. ఇళ్లలోనే కాకుండా అక్కడి రహదారులపైనా పగుళ్లు కనిపిస్తున్నాయి. జోషిమఠ్‌లోని 9 వార్డుల్లో ఈ సమస్య ఉంది. మొత్తం 3000మందిపై ప్రభావం ఉన్నదని మున్సిపాల్టీ అధికారి తెలిపారు. కొన్నిచోట్ల భూమి లోపలి నుంచి నీళ్లు ఉబికివస్తున్నట్లు కూడా విపత్తు ప్రతిస్పందన విభాగం గుర్తించింది.

# షిర్డిలో క్యూలో భక్తులకు ఎసి సౌకర్యం

**ముంబయి, జనవరి5:** షిరిడీకి వచ్చే భక్తులకు శుభవార్త చెప్పింది శ్రీ సాయిబాబా సంస్థాన్ ట్రస్ట్. సాయి దర్శనం కోసం భక్తులు వేచి చూస్తే మార్గంలో ఎసి సదుపాయం కల్పించనున్నట్లు ట్రస్ట్ పేర్కొంది. రూ.109 కోట్ల వ్యయంతో భారీ కాంప్లెక్స్ నిర్మాణం సహా భక్తులకు ఉపయోగపడేలా ఇతర సౌకర్యాలు సైతం ఏర్పాటు చేస్తామని తెలిపింది. షిరిడీలోని ఆలయ ప్రాంగణంలో దర్శన కాంప్లెక్స్ నిర్మిస్తాం. రెండంతస్తుల్లో ఈ భవనం ఉంటుంది. ఈ దర్శన కాంప్లెక్స్‌లో 12 గదులు ఉంటాయి. దివ్యాంగులు, వృద్ధుల కోసం ప్రత్యేక ఏర్పాట్లు చేస్తాం. భద్రత కోసం 200 సిసి టివి కెమెరాలు అమర్చుతాం అని ట్రస్ట్ అధికారి రాహుల్ జాదవ్ తెలిపారు.

# రాజకీయాలకు కర్నాటక మాజీ సిఎం ఎస్ఎం కృష్ణ గుడ్‌బై



**బెంగళూర్, జనవరి 5:** కర్నాటక రాజకీయాల్లో సీనియర్ నేత, మాజీ సిఎం ఎస్ఎం కృష్ణ క్రియాశీలక రాజకీయాల నుంచి వైదొలుగుతున్నట్లు ప్రకటించారు. 90 ఏళ్ల వయసులో ఉన్న తాను 50 ఏళ్ల వ్యక్తిగా నటించలేనని ఈ సందర్భంగా ఆయన వ్యాఖ్యానించారు. తాను రాజకీయాల నుంచి తప్పుకోవాలని నిర్ణయించినందున తనను బిజెపి నిర్లక్ష్యం చేసిందనే ప్రశ్నే ఉండదని ఆయన అన్నారు. బెంగళూర్‌ను ఐటి హబ్‌గా మార్చడంలో కీలక పాత్ర నిర్వహించిన వ్యక్తిగా ఎస్ఎం కృష్ణకు పేరుంది. సుదీర్ఘకాలంపాటు కాంగ్రెస్ నేతగా వ్యవహరించిన ఎస్ఎం కృష్ణ, తనను ఆ పార్టీ నిర్లక్ష్యం చేసిందన్న భావనతో 2017లో బిజెపిలో చేరారు. కాంగ్రెస్ పార్టీకి ఆ రాష్ట్ర పిసిసి అధ్యక్షుడిగా పని చేసిన కృష్ణ 2004 వరకు ముఖ్యమంత్రిగా పని చేశారు.

# అర్ధరాత్రి మాటు వేసి మహిళా ఎస్సైపై దాడి



**భువనేశ్వర్, జనవరి5:** మహిళా సబ్ ఇన్స్‌పెక్టర్‌ను కొందరు గుర్తు తెలియని వ్యక్తులు కత్తితో వెంబడించారు. విధులు నిర్వహించుకుని పోలీస్‌స్టేషన్ నుంచి ఇంటికి వెళుతున్న క్రమంలో ఇలా జరిగింది. ఈ షాకింగ్ ఘటన ఒడిషాలో చోటుచేసుకుంది. ఈ మేరకు భువనేశ్వర్‌లోని సహీద్‌నగర్ పోలీస్‌స్టేషన్‌లో ఆమె ఫిర్యాదు చేశారు. భువనేశ్వర్‌లోని మహిళా పోలీస్‌స్టేషన్‌కు చెందిన ఎస్సై శుభశ్రీ నాయక్ (36) రాత్రి విధులు ముగించుకుని ఇంటికి తిరిగి వెళుతుండగా నగరంలోని రిజర్వు బ్యాంక్ సమీపంలో కొందరు దుండగులు ఆమెను వెంబడించారు. చేతిలో కత్తులు, తల్వార్లతో ఆమెను ఫాలో చేశారు. అనుచిత వ్యాఖ్యలు చేస్తూ అసభ్యకరంగా మాట్లాడారు. ఈ క్రమంలో వారి బారి నుంచి ఎస్సై తప్పించుకున్నారు. అనంతరం ఈ ఘటనపై భువనేశ్వర్ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. దీనిపై కేసు నమోదు చేసిన పోలీసులు నిందితులను గుర్తించేందుకు ఆ ప్రాంతంలోని సిసిటివి ఫుటేజిలను పరిశీలిస్తున్నారు. మరోవైపు ఎస్సై శుభశ్రీ డిపార్ట్‌మెంట్‌లో మంచి పేరుంది. అంతేకాకుండా కరోనా సమయంలో పలువురికి సాయం అందించారు. లాక్‌డౌన్ సమయంలో అవసరం ఉన్నవారికి భోజనం అందించారు. ఈ క్రమంలో మెగాస్టార్ చిరంజీవి సహా పలువురు ఆమెను అభినందించారు.

# ప్రజాస్వామ్యం అపహాస్యం! - జిఓ నంబర్ 1 తేవడంపై టిడిపి ఆగ్రహం



**తిరుపతి,జనవరి 5ప్రభాతవార్తప్రతినిధి:** ప్రజాస్వామ్య దేశంలో ఉన్న ఏరాజకీయ పార్టీఅయినా, పార్టీ నేతలైనా ర్యాలీలు, బహిరంగ సభలు జరుపుకునే స్వేచ్ఛ ఉందని, అయితే ఏకంగా రాష్ట్రంలో ప్రతిపక్షపార్టీలు ఇలాంటి కార్యక్రమాలు చేయకుండా అడ్డుకునేందుకు అధికార వైసిపి ప్రభుత్వం జిఓ నంబర్ 1 ఇవ్వడం దారుణమని తెలుగుదేశం పార్టీ శ్రేణులు ఆగ్రహం వ్యక్తం చేశాయి. ముఖ్యంగా ప్రధాన ప్రతిపక్షం తెలుగుదేశం పార్టీకి రాష్ట్ర ప్రజల నుంచి వస్తున్న ఆదరణ, స్పందన చూసి ఓర్వలేక, వైసిపి ప్రభుత్వం పతనం మొదలైందని జిఓ తీసుకురావడం జరిగిందని టిడిపి ఆరోపణలు గుప్పించింది. ప్రభుత్వం ఏ పనిచేపట్టినా, ప్రజల కోసం మంచి నిర్ణయాలు తీసుకున్నా ప్రతిపక్షాలు కూడా అభినందించే విధంగా ఉండాలన్నారు. చిత్తూరుజిల్లాలో తెలుగుదేశం అధినేత సొంత నియోజకవర్గం కుప్పం పర్య టనకు ముందు అర్ధరాత్రి చీకటి జిఓ తీసుకురావడం ఏమిటని ప్రశ్నించారు. ఈ జిఓను వెంటనే ఉపసంహరించుకోవాలని నినదిస్తూ గురువారం మధ్యాహ్నం తిరుపతిలోని అంబేద్కర్ విగ్రహం వద్ద టిడిపి రాష్ట్ర, జిల్లా నాయకులు సు గుణమ్మ, నర సింహ యాదవ్, సూరా సుధాకర్‌రెడ్డి, పుష్పావతియాదవ్ , ఆర్‌సి మునికృష్ణ, ఊకా విజయ కుమార్, సింగంశెట్టి సుబ్బరామయ్య, దంపూరి భాస్కర్, వట్టి కుంట చిన్నబాబు, కృష్ణయాదవ్, మహేష్‌యాదవ్, నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా జిఓ నంబర్ ప్రతులను దగ్ధం చేశారు.

# తులసీరావు భౌతికకాయానికి నివాళులర్పించిన సిఎం జగన్

## కుటుంబ సభ్యులకు ఓదార్పు



**యలమంచిలి, జనవరి 5 ప్రభాతవార్త** ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి విశాఖ డెయిరీ చైర్మన్ ఆడారి తులసీరావు భౌతికకాయానికి నివాళులర్పించి, కుటుంబ సభ్యులను ఓదార్చి ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. గురువారం తాడేపల్లిలోని క్యాంప్ కార్యాలయం నుంచి బయల్దేరి 12 గంటల ప్రాంతంలో యలమంచిలి ప్రభుత్వ కళాశాలలో ఏర్పాటు చేసిన హెలిప్యాడ్ వద్దకు చేరుకుని, అనంతరం రోడ్డు మార్గాన పార్టీ కార్యాలయం వద్ద గల ఏర్పాటు చేసిన స్థలంలో సందర్శనార్థం ఉంచిన ఆడారి తులసీరావు భౌతికకాయానికి ఆయన నివాళులర్పించి, కుటుంబ సభ్యులను పరామర్శించి ధైర్యాన్ని చెప్పారు. ఈ సందర్భంగా సిఎం వెంట మంత్రులు బొత్స సత్యనారాయణ, గుడివాడ అమర్నాథ్, బూడి ముత్యాలనాయుడు, టిటిడి చైర్మన్ వైవీ సుబ్బారెడ్డి, ప్రభుత్వ విప్, చోడవరం ఎమ్మెల్యే కరణం ధర్మశ్రీ, స్థానిక ఎమ్మెల్యే యూవి రమణమూర్తి రాజు (కన్నబాబు), పెందుర్తి ఎమ్మెల్యే అదీప్ రాజు తదితరులు ఉన్నారు. కాగా విశాఖ డెయిరీ చైర్మన్ ఆడారి తులసీరావు (85) బుధవారం సాయంత్రం కన్నుమూశారు. ఆయన కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతూ హైదరాబాద్‌లోని కిమ్స్ ఆస్పత్రిలో చికిత్స పొందారు. అయితే ఆరోగ్య పరిస్థితి విషమించి అక్కడే మృతి చెందారు. అనకాపల్లి జిల్లా యలమంచిలికి చెందిన తులసీరావు 30 ఏళ్లుగా విశాఖ డెయిరీ చైర్మన్‌గా ఉన్నారు. ఆయనకు భార్య, కుమార్తె ఇద్దరు కుమారులు ఉన్నారు. కుమార్తె పిల్లా రమాకుమారి యలమంచిలి మున్సిపల్ చైర్‌పర్సన్‌గా ఉండగా, కుమారుడు ఆనంద్ కుమార్ విశాఖ డెయిరీ వైస్ చైర్మన్‌గా, విశాఖ పశ్చిమ నియోజక వర్గం వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జ్‌గా కూడా ఉన్నారు. సాయంత్రం తులసీరావు ఇంటి నుంచి అంతిమ యాత్ర రథంలో భారీ ఊరేగింపుగా తీసుకువెళ్లి ఆయన వ్యవసాయ పొలంలో అంతిమ సంస్కారాలు నిర్వహించారు. నిబద్ధత కలిగిన నాయకుడు తులసీరావు : మంత్రి అమర్నాథ్ రాజకీయాల్లో నిబద్ధత కలిగిన నాయకుడు తులసీరావు అని రాష్ట్ర పరిశ్రమల శాఖా మంత్రి గుడివాడ అమర్నాథ్ అన్నారు. సీఎం జగన్‌మోహన్‌రెడ్డితో పాటు గురువారం తులసీరావు పార్థివదేహానికి గుడివాడ అమర్నాథ్ నివాళులర్పించారు. క్షీర విప్లవాన్ని దశ దిశలా వ్యాపింపజేసిన వ్యక్తి తులసీరావు : బొత్స సత్యనారాయణ 35 సంవత్సరాలు విశాఖ డెయిరీని విజయపథంలో నడిపించి, క్షీర విప్లవాన్ని దశ, దిశలా వ్యాపింపజేయడంతో పాటుగా రైతులను తమ కుటుంబ సభ్యులుగా చూసుకున్న వ్యక్తి తులసీరావు అని రాష్ట్ర విద్యాశాఖా మంత్రి బొత్స సత్యనారాయణ అన్నారు.

పాడె మోసి అభిమానాన్ని చాటుకున్న సీనియర్ టీడీపీ నాయకులు పప్పల చలపతిరావు ఆడారి తులసీరావు కృషికార్ లోకా పార్టీ, స్వతంత్ర పార్టీ, జనత, టిడిపిల్లో కీలకమైన పాత్ర పోషించిన సంగతి విధితమే. అయితే ఆయన మృతికి సంతాపంగా యలమంచిలి టిడిపికి చెందిన మాజీ ఎంపీ, ఎమ్మెల్యే, ఎమ్మెల్సీ అయిన పప్పల చలపతిరావు, తులసీరావు పార్థివ దేహానికి నివాళులర్పించడంతో పాటుగా పాడె కూడా మోసి తులసీరావుపై ఆయనకున్న అభిమానాన్ని చాటుకున్నారు.

# ఇన్‌ఫార్మర్ నెపంతో గిరిజనుడి దారుణ హత్య
## ఘటన స్థలంలో కె.టి.ఎ.కమిటి పేరుతో లేఖ




ఘటన స్థలంలో సుబ్బయ్య మృతదేహం మావోయిస్టుల పేరుతో దొరికిన లేఖ

**చింతూరు జనవరి 5 ప్రభాతవార్త:** ఇన్‌ఫార్మర్ నెపంతో సోయం సుబ్బయ్య(40) అనే గిరిజనుడిని బుధవారం అర్ధరాత్రి మావోయిస్టులు ధారుణంగా హతమార్చారు.ఈ ఘటన ఎయస్ఆర్ జిల్లా చింతూరు మండలం, జువ్విగూడెం గ్రామములో చోటుచేసుకుంది.మృతదేహం వద్ద మావోయిస్టులు సిపిఐ మావోయిస్టు, కుంట ఏరియా కమిటి పేరుతో హిందిలో ఉన్న లేఖను వదిలివెళ్ళారు.ఆ లేఖలో 2018సం॥లో సుబ్బయ్య ఇచ్చిన సమాచారంతో కామ్రేడ్ కామాను బూటకపు ఎన్‌కౌంటర్ చేశారని,అప్పడే సుబ్బయ్యను పద్దతి మార్చుకోవాలని హెచ్చరించినా మాట వినకపోవటంతో హతమార్చినట్టు మావోయిస్టులు లేఖలో పేర్కొన్నారు.మృతుడి భార్య గౌరమ్మ తెలిపిన వివరాల ప్రకారం బుధవారం అర్ధరాత్రి సమయంలో తుపాకులతో సుమారు 10 మంది తమ ఇంటి వద్దకు వచ్చి నిద్రిస్తున్న సుబ్బయ్యను లేపి బయటకు తీసుకొని వచ్చి ఆమెను(తనను) బయటకు రాకుండా ఇంటిలోపల పెట్టి గడియపెట్టారని,తమ ఇంటి సమీపంలో మామిడి చెట్ల వద్ద సుబ్బయ్యను చితకబాధి హతమార్చినట్టు ఆమె తెలిపింది.ఘటన స్థలంలో హత్యకు ఉపయోగించిన కర్రలు సైతం అక్కడే ఉన్నాయి.ఘటన స్థలం మామిడి చెట్ల వద్ద కావటంతో గురువారం తెల్లవారేకల్ల మామిడి చెట్ల మీద ఉండే చీమలు మృతదేహం నిండా అలుముకున్నాయి.గత కొంతకాలంగా స్థబ్దగా ఉన్న ప్రాంతంలో మావోయిస్టులు ఇన్‌ఫార్మర్ నెంపంతో గిరిజనుడిని హతమార్చటంతో సరిహద్దు ప్రాంతాల్లో మళ్ళీ భయానక వాతావరణం అలుముకున్నట్టే.

# రాష్ట్రంలో వేధింపుల పాలన కొనసాగుతోంది
## టిడిపి నేత అచ్చెన్నాయుడు

**మంగళగిరి, జనవరి 5, ప్రభాతవార్త :** ప్రతిపక్ష పార్టీనేతలను వేధించడంలో పోలీసులు, ప్రభుత్వం నిమగ్నమయ్యారు.కందుకూరు ఇన్‌చార్జీ ఇంటూరి నాగేశ్వరరావును అరెస్టు చేయడాన్ని ఖండిస్తున్నామని ఏపి టిడిపి అధ్య క్షులు కింజరాపు అచ్చెన్నాయుడు అన్నారు. బహిరంగ సభలు నిర్వహిస్తే హత్యాయత్నం కేసులు,ఎస్సీ ,ఎస్టీ అట్రాసిటి కేసులు పెట్టడం ప్రభుత్వ దుర్మార్గానికి పరాకాష్టగా మారింది.కనీసం ఎందుకు అరెస్టు చేస్తున్నారో చెప్పకుండా అదుపులోనికి తీసుకుంటున్నారు.ఏ అంశంలోనైనా ఒక వ్యక్తిని అరెస్టు చేసే ముందు 41(ఎ) నోటీసులు ఇవ్వాలని సుప్రీంకోర్టు స్పష్టంగా ఆదేశాలు ఇచ్చింది.కానీ జగన్‌రెడ్డి చేతిలో కీలుబొమ్మలుగా వ్యవహరిస్తున్న పోలీసులు..కోర్టులు ఇచ్చిన ఆదేశాలను తుంగలోతొక్కుతూ పదేపదే నిబంధనలు ఉల్లంఘిస్తున్నారు.కోర్టులు షోకాజ్ నోటీసులు ఇస్తున్నా కానీ పోలీసుల తీరు దున్నపోతు మీద వర్షం పడిన చందంగా ఉంది.జగన్‌రెడ్డి డైరెక్షన్‌లో డిజిపి కసిరెడ్డి రాజేంద్రనాద్‌రెడ్డి ఓవర్ యాక్షన్ చేస్తున్నారు.టిడిపి అధికారంలోనికి వచ్చాక మా రియాక్షన్ ఎంటో చూపిస్తాం,రానున్న రోజుల్లో మీరంతా కోర్టుబోనులో చేతులు కట్టుకోక తప్పదు,ఓటమి అంచున వేలాడుతున్న జగన్‌రెడ్డి పిచ్చి ప్రేలాపనలు ఇక సాగవన్నారు.

# ఇంటూరి నాగేశ్వరరావు, రాజేష్ అరెస్టు




**కందుకూరు(నెల్లూరు), జనవరి5 ,ప్రభాతవార్త:** శ్రీ పొట్టిశ్రీరాములు నెల్లూరు జిల్లాలోని కందుకూరు నియోజకవర్గ టిడిపి ఇన్‌చార్జి ఇంటూరి నాగేశ్వరరావు, నెల్లూరు పార్లమెంట్ టిడిపి ఉపాధ్యక్షులు ఇంటూరి రాజేష్ ను హైదరాబాద్‌లో గురువారం సాయంత్రం 5గంటల సమయంలో పోలీసులు అరెస్టు చేశారు.గత నెల 28న జాతీయ టిడిపి అధ్యక్షులు,మాజీ ముఖ్యమంత్రినారా చంద్రబాబునాయుడు కందుకూరుకు ఇదేంఖర్మ కార్యక్రమంలో భాగంగా పర్యటనకు వచ్చారు.రోడ్‌షో అనంత రం ఏరియా వైద్యశాల సమీపంలో చంద్రబాబునాయుడు సభలో మాట్లాడుతున్న సమయంలో జరిగిన దుర్ఘటనలో 8మంది మృతిచెందిన సంఘటనలో కేసులో ఆయనను విచారణ నిమిత్తం పోలీసులు అదుపులోకి తీసుకున్నారు.

# జైన ఆలయాల పవిత్రత కాపాడండి
## - జైన సమాజ భారీ నిరసన



**విజయవాడ, జనవరి 5, ప్రభాతవార్త :** ఝార్ఖండ్ రాష్ట్రంలో సమెట్ సిఖర్జి జిలా ్లలో వెలసి దేశంలోనే అత్యంత ప్రాచీన దేవాలయమైన సిఖర్జి ఆలయంలో అభివృద్ధి పేరిట సాగిస్తున్న అక్రమ కార్యకలాపాలకు సహకారం అందిస్తున్న ఝార్ఖండ్ ప్రభుత్వ వైఖరికి నిరసనగా జైనులు గురువారం భారీ నిరసన చేపట్టి తుమ్మలపల్లి కళాక్షేత్రం నుండి కలెక్టర్ కార్యాలయం వరకు ర్యాలీగా వెళ్లి జిల్లా కలెక్టర్ ఢిల్లీరావుకు మరియు ఇతర అధికారులకు వినతి పత్రాలు అందచేశారు. దేశం మొత్తంలో ఇప్పటికే అనేక ప్రాంతాల్లో నిరసన కార్యక్రమాలు నిర్వహిస్తున్నారని, అందుకు అనుగుణంగా విజయవాడలో గురువారం జైనుల ఆధ్వర్యంలో భారీ నిరసన కార్యమాలు చేపట్టామని జైన్ సమాజ్ నిరసన కార్యక్రమంలో రాజు సోలంకి తెలిపారు.

# రేణిగుంటలో ఎంబిబిఎస్ కళాశాలను ప్రారంభించిన గవర్నర్ బిశ్వభూషణ్ హరిచందన్



**రేణిగుంట, జనవరి 5 ప్రభాతవార్త:** శ్రీవారి ముఖ ద్వారమైన రేణిగుంట విమానాశ్రయంకి వెళ్లే మార్గంలో శ్రీ బాలాజీ మెడికల్ కాలేజీ, ఆస్పత్రి రీసెర్చ్ ఇన్‌స్టిట్యూట్ మొదటి సంవత్సరం ఎంబీబీఎస్ కాలేజీని రాష్ట్ర గవర్నర్ బిశ్వ భూషణ్ హరిచందన్ గురువారం ప్రారంభించారు. 2022-23 విద్యా సంవత్సరంలో మొదటి సంవత్సరం ఎంబీబీఎస్ విద్యార్థులకు స్వాగతం, శుభాభినందనలు తెలియజేశారు. ముందుగా గవర్నర్ శిలాఫలకాన్ని ఆవిష్కరించి జ్యోతి ప్రజ్వలన చేసి జాతీయ గీతాలాపన అనంతరం కార్యక్రమాలను ప్రారంభించారు. ఎంబీబీఎస్ విద్యార్థులనుద్దేశించి రాష్ట్ర గవర్నర్ మాట్లాడుతూ మానవసేవే మాధవ సేవ అన్న నినాదంతో వైద్య విద్యార్థులు ఆరోగ్యవంతమైన సమాజ నిర్మాణానికి కృషి చేయాలని పిలుపునిచ్చారు. సమాజంలోని మధ్య తరగతి పేద ప్రజలకు ఆరోగ్యం, విద్యను అందించే దృష్టితో ప్రతిష్టాత్మక సంస్థలు మూడు శ్రీ కాంచి కామకోటి ట్రస్టు సాయిరాం ఫౌండేషన్, ఒరిస్సాలో ఇప్పటికే సేవలందిస్తున్న విజ్ఞాన భారతి చారిటబుల్ ట్రస్టు సంయుక్తంగా ఆరోగ్య సంరక్షణ సౌకర్యాలను అందించడానికి ఈ ప్రాంత ప్రజల ఆకాంక్షలను నెరవేర్చడానికి కలసి వచ్చినందుకు సంస్థలను అభినందించారు. శ్రీ బాలాజీ మెడికల్ కాలేజీ, ఆస్పత్రి, రీసెర్చ్ ఇన్‌స్టిట్యూట్‌లో 2022-23 విద్యా సంవత్సరానికి 150 ఎంబీబీఎస్ విద్యార్థులకు నేటి నుంచి వైద్య విద్య అందించే కార్యకలాపాలను ప్రారంభం కావడం సంతోషంగా ఉందన్నారు. ఇక్కడ 350 పడకల ఆస్పత్రితో పాటు 62 ఐసీయూ పడకలు, 32 అత్యవసర పడకలు సౌకర్యంతో, 5 ప్రపంచ స్థాయి ఆపరేషన్ థియేటర్లు, 24 గంటలు అధునాతన ట్రామా కేర్ సదుపాయాలతో సెంట్రల్ ల్యాబ్, రేడియాలజీ సౌకర్యాలతో సమాజంలోని అన్ని వర్గాల ప్రజలకు వారి ఆర్థిక నేపథ్యంలో సంబంధం లేకుండా అధునాతన వైద్య, ఆరోగ్య సంరక్షణ మౌలిక సదుపాయాలకు ప్రాధాన్యత కల్పిస్తారని ఆశిస్తున్నా నన్నారు. రాష్ట్ర ముఖ్య మంత్రి, జిల్లా ఇన్‌చార్జి మంత్రి నారాయణస్వామి మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మో హన్‌రెడ్డి పేదల సంక్షేమానికి పెద్దపీట వేస్తున్నారన్నారు. మనుషుల్లో మహనీయుడుగా పేదల తలరాతలు మారుస్తూ రాష్ట్ర ముఖ్యమంత్రి నవరత్నాలు అమలు చేసి పేదలు ఆర్థికంగా ఎదగాలని విద్య, ఆరోగ్యం, ఇళ్లు అందించడంతో ఎన్నో సంక్షేమ పథకాలను అందిస్తున్నారని అన్నారు. కూలీలు, డాక్టర్లు, కలెక్టర్లు కావాలని, పేదరికాన్ని లేకుండా చేయడమే లక్ష్యంగా కులం, మతం చూడకుండా సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నారని తెలిపారు. రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి రజని మాట్లాడుతూ జగన్మోహన్‌రెడ్డి ముఖ్యమంత్రిగా ఒక్కొక్క ప్రాంతానికి ఒక్కొక్క వైద్య కళాశాలను అందించే దృక్పథంతో ఉన్నారన్నారు. వైద్య ఆరోగ్య రంగాన్ని నాడు-నేడుతో 1600 కోట్లు ఖర్చు చేసి ప్రభుత్వ ఆస్పత్రుల రపురేఖలు మార్చి పేదలకు వైద్య విద్య అందించాలని రూ.8500 కోట్లుతో కొత్తగా 17 ప్రభుత్వ కళాశాలు తీసుకురావడం మాములు విషయం కాదన్నారు. వీటిలో ఈ ఏడాదే 5 వైద్య కళాశాలలు ప్రారంభం కానున్నాయని ప్రస్తుతం ఉన్న 11 ప్రభుత్వ కళాశాలలో 2300 సీట్లకు అదనంగా మరో 750 అందుబాటులోకి రానున్నాయన్నారు. మంత్రి రోజా మాట్లాడుతూ ఊపిరి ఉన్నంత వరకు రోగులకు ఊపిరి పోయాలని అన్నారు. నేను డాక్టర్ కావాలని తిరుపతి పద్మావతి కళాశాలలో బైపీసీ తీసుకున్నానని డాక్టర్ కావాలనుకుని యాక్టర్ అయి పొలిటీసియన్‌గా మారనన్నారు. వైద్యో నారాయణో హరి అంటారు, మనం ఊపిరి పోసిన దేవునికి, ఊపిరి నిలిపే వైద్యునికి మాత్రమే దండం పెడతామన్నారు. శ్రీకాళహస్తి శాసన సభ్యులు బియ్యపు మధుసూదన్‌రెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి చొరవతో రేణిగుంట త్వరలో స్టడీ హబ్‌గా మారుతుందన్నారు. పేదలకు సేవలందించాలనే గొప్ప భావనతో నేడు మన రాష్ట్ర గవర్నర్ శ్రీ బాలాజీ మెడికల్ కాలేజీ, ఆస్పత్రి, రీసెర్చ్ ఇన్‌స్టిట్యూట్ ప్రారంభోత్సవం చేశారన్నారు. 2005లో దివంగత ముఖ్యమంత్రి రాజశేఖర్‌రెడ్డి శంకుస్థాపన చేసిన ఆస్పత్రికి ఆయన కొడుకు ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో ప్రారంభించడం సంతోషమన్నారు. అనేక రాష్ట్రాల పిల్లలు ఇక్కడ చదువుకోడానికి ఇక్కడికి రావడం సంతోషంగా ఉందని, ఇప్పటికే ఐఐటీ, ఐజర్ వంటి విద్యా సంస్థల వల్ల ఎడ్యుకేషన్ హబ్‌గా మారుతుందని దీమా వ్యక్తం చేశారు.

కార్యక్రమంలో కళాశాల డా. తిరుపతి ప్రాణిగ్రహి, చైర్మన్ సాయిప్రకాష్ లియోముత్తు, గవర్నర్ కార్యదర్శి ఆర్‌పీసిషోడియా, జిల్లా కలెక్టర్ వెంకటరమణారెడ్డి, తిరుపతి ఎస్పీ పరమేశ్వర్‌రెడ్డి, కళా శాల డీన్ సుధాకర్‌రెడ్డి, ప్రజాప్రతినిధులు వైద్య విద్యా ర్థులు వారి తల్లిదండ్రులు, అధికారులు పాల్గొన్నారు.

# నా పోరాటం రాష్ట్ర ప్రజల భవిష్యత్తుకే

## - రాష్ట్రంలో ప్రాణ రక్షణ ఎవరికి ఉంది, ఎపిలో ఎమర్జెన్సీ పరిస్థితులు! ప్రతిపక్ష నేత చంద్రబాబునాయుడు

**కుప్పం, జనవరి 5 ప్రభాతవార్త** తాను చేస్తున్న పోరాటం తన కోసం కాదని రాష్ట్ర ప్రజల భవిష్యత్తు, పిల్లల భవిత అంధకార ం కాకూడదనే పోరాట ం చేస్తున్నట్లు ప్రతిపక్ష నేత, మాజీ సిఎం నారా చంద్రబాబునాయుడు పేర్కొన్నారు. గురువారం చిత్తూరు జిల్లా కుప్పం ఆర్అండ్‌బి అతిథిగృహంలో ఆయన మీడియా సమావేశంలో మాట్లాడారు. రాజకీయ ముసుగులో ఉన్న నేరస్తులతో తాను పోరాటం చేస్తున్నానన్నారు. రాష్ట్రంలో తాను ఎక్కడా తిరగకూడదా? అని ప్రశ్నించారు. రాష్ట్రంలో ప్రాణ రక్షణ ఎవరికి ఉందని ప్రశ్నించారు. రాష్ట్రంలో పరిస్థితులు ఎమర్జెన్సీ ని తలపిస్తున్నాయన్నారు. ఇది పోలీసులు, ఉన్మాదుల రాజ్యమా అని ప్రశ్నించారు. రాష్ట్రంలో అభివృద్ధి బీహార్ కంటే దారుణంగా మారిందన్నారు. రాష్ట్రంలో కొందరు పోలీసులు ప్రజాస్వామ్యంను అపహాస్యం చేస్తున్నారని అలాంటి వారిపై చట్టాన్ని అతిక్రమించేవారిపై ప్రైవేట్ కేసులు పెడతామని చంద్రబాబు పేర్కొన్నారు. పోలీసుల కుట్రతోనే కందుకూరు, గుంటూరు సంఘటనలు జరిగాయని పేర్కొన్నారు. ఓ వ్యక్తి అరాచకశక్తిగా మారి ఉన్మాది, శాడిస్ట్, సైకోలా మారారన్నారు. తాను గతంలో సిఎంగా ఉన్నపుడు వైఎస్ రాజశేఖర్‌రెడ్డి, విజయమ్మ, షర్మిల, చివరకు జగన్‌రెడ్డి కూడా పాదయాత్రలు చేశారని ఆ సమయంలో తాము ఎవర్నీ అడ్డుకోలేదన్నారు.గతంలో తాను రాజధాని రైతుల వద్దకు వెళ్తే అప్పటి డిజిపి తనపై రాళ్లదాడి చేయించారన్నారు. తన ఇంటిపై, కార్యాలయంపై దాడి చేసిన వారికి మంత్రి పదవులు ఇచ్చారన్నారు. సిఎం జగన్‌రెడ్డి రాష్ట్రాన్ని ఉగ్రవాద రాష్ట్రంగా చేయాలనుకుంటున్నారా అని ప్రశ్నించారు. రఘురామను కొడితే సిఎం ఎంజాయ్ చేస్తారు : ఎం.పి. రఘురామకృష్ణంరాజును కొడితే సిఎం జగన్‌రెడ్డి ఎంజాయ్ చేస్తారని, అలాగే పవన్ కళ్యాణ్ సభకు స్థలం ఇస్తే పేదల ఇళ్లు కూల్చేస్తారని ప్రతిపక్ష నేత చంద్రబాబునాయుడు విమర్శించారు. తనను అసెంబ్లీలో



బాధితుడిని పరామర్శిస్తున్న చంద్రబాబు

బూతులు తిడితే తాను కౌరవసభనుంచి బయటకు వచ్చేశానన్నారు. సిఎం జగన్‌రెడ్డి ఊరికో సైకోను తయారు చేస్తున్నారన్నారు. రాష్ట్రం అంతా గంజాయి, డ్రగ్స్‌కు నిలయంగా మారిందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం కొత్తగా తెచ్చిన జిఓనెం 1 చట్టం దేశంలో ఎక్కడైనా ఉందా? అని ప్రశ్నించారు.సిఎం జగన్‌రెడ్డి విజ్ఞత కోల్పోయారని ఆయన ఇంటికెళ్లడం ఖరారైందన్నారు. వైకాపా నేతలు కూడా రాష్ట్రాన్ని కాపాడుకుంటారా లేదా అని ఆలోచించుకోవాలన్నారు. 5కోట్ల మంది ఓ పక్కనుంటే సిఎం జగన్‌రెడ్డి ఓ పక్క ఉన్నారన్నారు. కుప్పంలో ఏం జరిగిందో ప్రపంచం మొత్తం తెలుసుకున్నారన్నారు. గతేడాది సైతం కుప్పంలో 74మందిపై కేసులు పెట్టారన్నారు. అసెంబ్లీని అపహాస్యం చేశారని, జడ్జిలపై సోషియల్ మీడియాలో కామెంట్లు పెట్టారన్నారు. రాష్ట్రంలో ఏమిటీ అరాచకాలు అని ప్రశ్నించారు. గతంలో తాను 14 ఏళ్లు సిఎంగా, కేంద్రంలో ప్రభుత్వాల ఏర్పాటుచేశానన్నారు. తాను ఇచ్చిన నివేదికలు, ముందుచూపుతో టెక్నాలజీ, గ్రీన్‌ఫీల్డ్ ఎయిర్‌పోర్టులు, జాతీయ రహదారులు నేడు రూపుదిద్దుకుంటున్నాయన్నారు. హైదరాబాద్ నాలెడ్జ్ ఎకానమీగా మారిందన్నారు. ప్రపంచంలోనే ఇండియా అగ్రదేశం కావాలన్నది తన ఆశయమన్నారు. తెలుగుజాతి పవర్‌ఫుల్ కావాలన్నారు. తెలుగుదేశం పార్టీ రాష్ట్రం కోసం త్యాగాలు చేసిందన్నారు. రాష్ట్ర ప్రజలు కూడా జరుగుతున్న అరాచకాలు గుర్తించాలని విజ్ఞప్తి చేశారు. సమావేశంలో మాజీ మంత్రి అమర్‌నాథ్‌రెడ్డి, జిల్లా టిడిపి అధ్యక్షుడు పులివర్తినాని తదితరులు పాల్గొన్నారు.

# చంద్రబాబునాయుడు ఓ శవాలనాయుడు
## రాష్ట్ర పర్యాటకశాఖ మంత్రి ఆర్కే రోజా ధ్వజం



**తిరుపతిరూరల్, జనవరి 5 ప్రభాతవార్త:** రాష్ట్ర ప్రతిపక్ష నేత చంద్రబాబునాయుడు ఓ వీధి రౌడీలా వ్యవహరిస్తున్నాడని రాష్ట్ర పర్యాటకశాఖ మంత్రి ఆర్కే రోజా ధ్వజమెత్తారు. మనస్సున్న నాయకుడు, రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్.జగన్మోహన్‌రెడ్డిని సైకో, ఉన్మాది అనడం బాధాకరమన్నారు. వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ బలోపేతంపై పార్టీ పరిశీలకులు, ఎమ్మెల్యేల సమావేశంలో గురువారం తాజ్‌హోటల్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వైకాపా నాయకుడు మాజీ మంత్రి బాలినేని శ్రీనివాస్‌రెడ్డి, తిరుపతి జిల్లా అధ్యక్షుడు నేదురుమల్లి రామ్‌కుమార్‌రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి ఆర్కే రోజా మాట్లాడుతూ చంద్రబాబు లాంటి రాజకీయ ఉన్మాది దేశంలోనే లేడన్నారు. బాబు రాజకీయాల్లోకి వచ్చినప్పటి నుండి కూడా వెన్నుపోటు రాజకీయాలే అని పేర్కొన్నారు. వెన్నుపోటు రాజకీయాలకు కేరాఫ్ అడ్రస్‌గా చంద్రబాబునాయుడు నిలిచాడన్నారు. గతంలో గోదావరి పురస్కరాలలో 29మందిని పొట్టనపెట్టుకున్నారని, కందుకూరులో 8మందిని బలికొన్నారని ఆవేదన వ్యక్తం చేసారు. జనవరి 1న గుంటూరు ముగ్గురు మహిళల ప్రాణాలను తీసారన్నారు. చంద్రబాబునాయుడు పబ్లిసిటీ కోసం డిసెంబర్ 31న జనవరి 1న ప్రజల ప్రాణాలను బలికొన్నారని, ప్రజల ప్రాణ రక్షణ కోసమే జీవో నెంబర్ 1ను తీసుకురావడం జరిగిందన్నారు. 1861 పోలీసు చట్టాన్ని తీసురావడం జరిగిందన్నారు. కుప్పం నియోజకవర్గాన్ని అభివృద్ధి చేసిన ఘనత ముఖ్యమంత్రి వైయస్.జగన్మోహన్‌రెడ్డిదే అన్నారు. రాష్ట్రంలో ఏ ఎన్నికలు జరిగిన గెలుపు వైకాపాదే అన్నారు. 175 సీట్లకు 175 సీట్లు గెలుస్తామని ధీమా వ్యక్తం చేసారు. జనసేన అధినేత పవన్‌కు మానవత్వం లేదన్నారు. ఇప్పటంలో గోడలు తొలగిస్తేనే నానా హంగామా చేసి పవన్, కందుకూరులో 8మంది మృతిచెందిన, గంటూరు 3మహిళలు మృతి చెందితే కనీసం ఆ కుటుంబాలను పరామర్శించలేదన్నారు. పవన్‌కు చంద్రబాబునాయుడుకు తొత్తుగా వ్యవహరిస్తున్నాడని ఆరోపించారు. స్వంత జిల్లాలోనే ముగ్గురు అన్నదమ్ములు ఓడారని గుర్తు చేసారు. ప్రజా సమస్యలపై స్పందించని ప్రజలే రాజకీయ సమాధి కడతారన్నారు. ఈ సమావేశంలో వైకాపా ఎమ్మెల్యేలు బియ్యపు మధుసూదన్‌రెడ్డి, వరప్రసాద్, ఆదిమూలం, వైకాపా సీనియర్ నేత రెడ్డివారి చక్రపాణి రెడ్డి, నియోజకవర్గాల పరిశీలకులు పాల్గొన్నారు.

# అధికారం చేజారుతుందన్న భయంతోనే సిఎం జగన్ అరాచకపర్వం
## టిడిపి పొలిట్ బ్యూరో సభ్యుడు వర్ల రామయ్య

**మంగళగిరి, జనవరి 5, ప్రభాతవార్త :** అధికారం చేజారిపోతుందన్న భయంతోనే ముఖ్యమంత్రి జగన్ రాష్ట్రంలో అరాచకపర్వానికి తెరలేపారని,తన పాలనపై పెల్లుబికుతున్న ప్రజావ్యతిరేకతను కప్పిపుచ్చుకునేందుకే కుప్పంలో తెలుగుదేశం పార్టీ సీనియర్ నేతల నుండి కార్యకర్తల వరకు పోలీసులతో అణచివేత చర్యలకు పాల్పడుతున్నారని టిడిపి పొలిట్ బ్యూరో సభ్యులు వర్లరామయ్య పేర్కొన్నారు.జగన్ నియంతృత్వ పాలనను నిరసిస్తూ వేలాదిమంది ప్రజలు రోడ్లపైకి వచ్చారని,14సంవత్సరాలు ముఖ్యమంత్రిగా పనిచేసిన చంద్రబాబు నాయుడు జడ్ ప్లస్ కేటగిరిలో ఉన్న జాతీయస్థాయి ముఖ్యనేత 7సార్లుగా కుప్పం అసెంబ్లీ నియోజకవరా ్గనికి ప్రాతినిధ్యం వహిస్తున్నాని వివరించారు.కుప్పంలో నిన్నటి రోజున పోలీసుల ప్రవర ్తన రాజ్యాంగంలోని ఆర్టికల్ 19(2)కి విరుద్ధం,.పోలీసులు ఉద్దేశ్యపూర్వకంగానే ఏకపక్షంగా టిడిపి కేడర్‌పై దౌర్జన్యానికి దిగారు.టిడిపి నేతలతో పాటు తెలుగుదేశం పార్టీ నాయకులు,కార్యకర్తలపై 307కేసు నమోదు చేయడం పోలీసుల దిగజారుడు తనానికి నిదర్శనమన్నారు.పోలీసుల లాఠీచార్జిలో 20మంది టిడిపి కార్యకర్తలు,మహిళలకు గాయాలయ్యాయి.తోపులాట జరిగినప్పుడు చట్టప్రకారం ఐపిసి సెక్షన్ 353,332 వంటి సెక్షన్లు నమోదుచేసి విచారించే అవకాశముంది. అలాంటిది ఏకంగా అటెంప్టివ్ మర ్డర్ కేసు నమోదు చేయడం దిగజారుడు తనానికి పరాకాష్ఠ, టిడిపి నాయకులు, కార్యకర్తలకు సిఐ, పోలీసులను చంపేంత వైరం ఎందుకు ఉంటుంది. బ్రిటిష్‌పాలనలో కూడా ఇప్పటి మాదిరిగా నిర్భందాలు,ఆంక్షలు విధించిన దాఖలాలులేవు. 1861యాక్టు అమల్లో ఉన్నప్పటికీ గాంధీజీ దండియాత్ర,ఉప్పుసత్యాగ్రహం నిర్వహించారు. రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ మహాద్ సత్యాగ్రహం తోపాటు పలుమార్లు నిరసన చేపట్టిన సందర్భాలు ఉన్నాయి.ఆ సమయంలో కూడా జగన్ మాదిరి ఫాసిస్ట్ చర్యలకు పాల్పడలేదు.టిడిపి నాయకులు, కార్యకర్తలపై పోలీసులు బనాయించారు.

# పాపం.. పసికందు

**మాచర్ల, జనవరి 5 ప్రభాతవార్త:** పిల్లల కోసం ఆసుపత్రి చుట్టూ తిరగడం తెలిసిందే.. ఇందుకోసం లక్షలాది రూపాయలను కూడా వెనుకాడకుండా కొందరు ఖర్చు చేస్తున్నారు.. అంతేకాదు వైద్యుల

**-సుమారు రూ.లక్షల్లో వసూలు**
**-చేతి, కాలి వేళ్లు లేకుండా బిడ్డ**
**ఆసుపత్రి వద్ద బాధిత కుటుంబసభ్యుల ఆందోళన**

మీద భారంవేసి, వారిపైనమ్మకంతో సంతానం కోసం గంపెడాశలు పెట్టుకుంటే.. తీరా అవయవాల లోపంతో బిడ్డ జన్మిస్తే ఆ తల్లిదండ్రుల బాధ వర్ణణాతీతం.. మాచర్ల పట్టణంలో అటువంటి సంఘటన చోటుచేసుకుంది.. వివరాల్లోకి వెళ్తే..

బాధితుల కథనం ప్రకారం మాచర్ల పట్టణంలోని మున్సిపల్ బజారుకు చెందిన దంపతులు సంతానం కోసం స్థానికంగా ఓ ప్రైవేటు వైద్యశాలను ఆశ్రయించారు. వైద్యుల సూచనల మేరకు మందులు వాడారు. కొన్ని నెలల తరువాత వివాహిత గర్భవతి కావడంతో ఆ కుటుంబసభ్యుల ఆనందానికిఅవదుల్లేకుండా పోయాయి. నెలలు నిండే వరకు సదరు వైద్యశాలలోనే వైద్యుల సూచనలు తీసుకుంటూ ట్రీట్‌మెంట్ కొనసాగించారు. మూడు రోజుల క్రితం వైద్యులు ఆపరేషన్ చేసి ప్రసవం చేశారు. మగబిడ్డ పుట్టాడు. అయితే బిడ్డ ఆరోగ్య పరిస్థితి బాగలేదని చెప్తూ కనీసం బిడ్డను తల్లిదండ్రులు, కుటుంబసభ్యులకు చూపించకుండా అంబులెన్స్‌లో నరసరావుపేటలోని ఓ ప్రైవేటు ఆసుపత్రికి తీసుకెళ్లారు. బిడ్డ బరువు తక్కువగా ఉందని ట్రీట్‌మెంట్ అందిస్తున్నామని తెలిపి మూడు రోజుల తరువాత బిడ్డను తలిదండ్రులకు అప్పగించారు.

చేతివేళ్లు, కాలి వేళ్లు లేని ఆ బిడ్డను చూసి తల్లిదండ్రులు, కుటుంబసభ్యులు నిర్ఘాంతపోయారు. బోరున విలపిస్తూ కన్నీరు పెట్టుకున్నారు. అనంతరం వారు పట్టణంలో తాము చికిత్స



ఆందోళన చేస్తున్న బాధిత కుటుంబసభ్యులు

చూసుకున్న ఆసుపత్రికి చేరుకొని ఆందోళనకు దిగారు. కాగా స్కానింగ్ రిపోర్టులో సమస్య ఉండవచ్చని అంటూ వైద్యులు పొంతన లేని సమాధానం చెప్పడంతో చేసేది లేక ఆ కుటుంబ సభ్యులు ఆసుపత్రి వద్ద నుంచి వెనుదిరిగి వెళ్లారు.

# క్రోసూరులో నూతనంగా మంజూరైన పెన్షన్ల పంపిణీ

**: ఎమ్మెల్యే నంబూరు శంకరరావు**

**క్రోసూరు, జనవరి 5 ప్రభాతవార్త :** సంక్షేమ పథకాల అమలులో నాయకులకు దోచిపెట్టిన అవినీతి పాలన చంద్రబాబుది అని పెదకూరపాడు ఎమ్మెల్యే నంబూరు శంకరరావు అన్నారు. క్రోసూరు మండలంలో నూతనంగా మంజూరైన వారికి పెన్షన్ల పంపిణీ కార్యక్రమంలో ఎమ్మెల్యే పాల్గొన్నారు. ఎంపిడిఓ కార్యాలయం వద్ద మొదట సిఎం జగన్‌మోహన్‌రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహించారు. అనంతరం నూతనంగా మంజూరైన పెన్షన్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నంబూరు శంకరరావు మాట్లాడుతూ సంక్షేమ పథకాలు అందుకోవడానికి టిడిపి హయాంలో ప్రజలు ఎన్నో ఇబ్బందులు పడ్డారన్నారు. ఆ ఇబ్బందులను పాదయాత్రలో జగన్ విని అధికారం చేపట్టిన తర్వాత నేనున్నాననే భరోసా కల్పించారన్నారు. సిఎం జగన్



ప్రవేశపెట్టిన నవరత్నాలు పేదల కుటుంబాల్లో కొత్త వెలుగులు నింపుతున్నాయన్నారు. గత 30 ఏళ్ళలో పాలకులు కేవలం 39 లక్షల మందికి పెన్షన్లు ఇస్తే సిఎం జగన్ 64 లక్షల మందికి ఇస్తున్నారన్నారు. గతంలో పార్టీలు చూసి పథకాలు అందేవని కానీ మనం కులం, మతం, పార్టీ చూడకుండా పథకాలు అందిస్తున్నామన్నారు. పెన్షన్ల రూపంలో చంద్రబాబు నెలకు రూ.400 కోట్లు ఇస్తే సిఎం జగన్ రూ.1760 కోట్లు ఇస్తున్నారన్నారు. అది కూడా అవినీతి జరక్కుండా నేరుగా లబ్దిదారుల ఖాతాల్లో జమ చేస్తున్నారని చెప్పారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు ప్రతి ఏటా పెన్షన్లు పెంచుతూ సిఎం జగన్ ఎంతో మందికి ఆర్థిక భరోసా కల్పిస్తున్నారన్నారు. టిడిపి పాలనలో నియోజకవర్గంలో కేవలం రూ.6.14 కోట్లు పెన్షన్లు పంపిణీ చేశారన్నారు. కానీ తమ ప్రభుత్వ పాలనలో ప్రతి నెల రూ.10.58 కోట్లు అందజేస్తున్నామన్నారు. ప్రతి నెల ఠంచనుగా 1వతేదీ తెల్లవారకముందే వాలంటీర్లు ఇంటికి వచ్చి మరీ పెన్షన్లు అందజేస్తున్నారని చెప్పారు. గ్రామ సచివాలయాలు, వాలంటీర్ల రూపంలో పరిపాలన ఇంటికే తెచ్చిన ఘనత సిఎం జగన్‌దేనన్నారు. పెదకూరపాడు నియోజకవర్గంలో సిఎం జగన్ ఆశీస్సులతో ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టామన్నారు. విద్యకు రూ.260 కోట్లు, ఆసుపత్రులకు రూ.25 కోట్లు ఖర్చు చేశామన్నారు. నియోజకవర్గంలో ఎన్నడూ లేని విధంగా రోడ్లు బాగు చేశామన్నారు. నియోజకవర్గాన్ని అభివృద్ధి చేస్తున్న తనకు, రాష్ట్రాన్ని అభివృద్ధి చేస్తున్న సిఎం జగన్‌కు ప్రజల ఆశీర్వాదం కావాలని ఎమ్మెల్యే నంబూరు శంకరరావు కోరారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

**- అచ్చంపేటలో నూతనంగా మంజూరైన పెన్షన్లు పంపిణీ**

ప్రజలకు సంక్షేమ పథకాలు అందించడంలో దేశ చరిత్రలోనే ముందున్న వ్యక్తి సిఎం జగన్‌మోహన్‌రెడ్డి అని పెదకూరపాడు ఎమ్మెల్యే నంబూరు శంకరరావు అన్నారు. అచ్చంపేట ఎంపిడిఓ కార్యాలయం వద్ద నూతనంగా మంజూరైన పెన్షన్ల పంపిణీ కార్యక్రమంలో ఎమ్మెల్యే పాల్గొన్నారు. అచ్చంపేట మండలంలో నూతనంగా మంజూరైన 302 మందికి పెన్షన్లతో పాటు పెంచిన పెన్షన్లు అందజేశారు. అంతకముందు ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే శంకరరావు మాట్లాడుతూ ప్రజలకు మంచి చేయడం చేతకాని చంద్రబాబు సంక్షేమ పథకాలు అందించడంలో విఫలమయ్యారన్నారు. సిఎం జగన్ కరోనా విలయతాండవం చేసినా సంక్షేమ పథకాలు మాత్రం



ఆపలేదన్నారు. ఎన్నికల ముందు ఇచ్చిన హామీ మేరకు ప్రతి ఏటా పెన్షన్లు పెంచుతున్నారని చెప్పారు. మొదటి రూ.2 వేలు ఇచ్చిన సిఎం జగన్ ఇప్పుడు రూ.2750లు ఇస్తున్నారన్నారు. వచ్చే ఏడాది జనవరిలో రూ.3 వేలు పెన్షన్ ఇస్తామన్నారు. ప్రజలు చంద్రబాబు పాలనకు, సిఎం జగన్ పాలనకు వ్యత్యాసాన్ని గమనించాలని కోరారు. రుణమాఫీ చేస్తాం, జాబులు ఇస్తామని చంద్రబాబు ప్రగల్భాలు పలికారన్నారు. కానీ అమలు చేయలేక చేతులెత్తేశారన్నారు. సిఎం జగన్ సచివాలయ వ్యవస్థ, వాలంటీర్ వ్యవస్థ తెచ్చి లక్షలాది మందికి ఉద్యోగాలిచ్చారన్నారు. 2019 ఎన్నికలకు ముందు పెదకూరపాడు నియోజకవర్గంలో కేవలం 29,910 మందికి మాత్రమే పెన్షన్ల రూపంలో రూ.3.07 కోట్లు ఇచ్చారన్నారు. కానీ సిఎం జగన్ పాలనలో 38,344 మందికి పెన్షన్ల రూపంలో ప్రతి నెల రూ.10.59 కోట్లు అందిస్తున్నామన్నారు. సచివాలయ వ్యవస్థతో పాలనను, పథకాలను నిరాటంకంగా అమలు చేస్తున్నారన్నారు. నేరుగా లబ్దిదారుల ఖాతాల్లోకి సంక్షేమ సాయం అందిస్తున్నారన్నారు. ఇతర రాష్ట్రాల నాయకులు కూడా మన పథకాలను అమలు చేయడం చాలా గొప్ప విషయమని ఎమ్మెల్యే నంబూరు శంకరరావు అన్నారు.

# ప్రభుత్వ సంక్షేమ పథకాలు ప్రతి కుటుంబానికి అందేలా కృషి

**: ఎమ్మెల్యే పిన్నెల్లి**

**విజయపురిసౌత్, జనవరి 5 ప్రభాతవార్త :** విజయపురిసౌత్ బైరవునిపాడు గ్రామంలో గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో మాచర్ల ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ పిన్నెల్లి రామకృష్ణారెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పిన్నెల్లి రామకృష్ణారెడ్డికి గ్రామస్తులు ఘనంగా స్వాగతం పలికారు. పిన్నెల్లి ప్రతి గడపకు వెళ్ళి గడిచిన మూడేళ్ళ కాలంలో ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ పథకాలను వివరిస్తూ, ప్రభుత్వం ద్వారా వారికి అందిన సంక్షేమ పథకాల జాబితాను కరపత్రం రూపంలో అందించారు. అలాగే ఏమైనా సమస్యలు ఉన్నాయా అంటూ ఆప్యాయంగా పలకరిస్తూ అడిగి తెలుసుకున్నారు. అదే విధంగా కొత్త సంవత్సరంలో పెరిగిన పింఛన్లు రూ.2750లు



అందుతున్నాయా లేదా అని వృద్ధులను, వికలాంగులను, ఒంటరి మహిళలను అడిగారు. అందుకు వృద్ధులు, వికలాంగులు, ఒంటరి మహిళలు పింఛన్ ప్రతి నెల 1వతేదీన అందుతుందని ఆనందం వ్యక్తం చేస్తూ తెలియజేశారు. అనంతరం బైరవునిపాడు గ్రామంలో టిడిపికి చెందిన ముఖ్య నేతలు కొండపు సైదారెడ్డి, తిరుగూరి మట్టారెడ్డి, దేవిరెడ్డి జగన్‌మోహన్‌రెడ్డి, బోయ రామపున్నారెడ్డి, పంతంగి రామయ్యతో పాటు మరో 25 కుటుంబాల వారు తెలుగుదేశంపార్టీని వీడి వైకాపాలో చేరారు. పార్టీలో చేరిన వారికి ఎమ్మెల్యే పిన్నెల్లి పార్టీ కండువాలను కప్పి సాదరంగా ఆహ్వానించారు. అనంతరం గ్రామానికి చెందిన ఈదర లక్ష్మి తిరుపతమ్మ ఇటీవల అనారోగ్యంతో కన్నుమూశారు. వారి పిల్లల ఉన్నత చదువు నిమిత్తం రూ.లక్ష నగదును ఆర్థిక సహాయంగా అందించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఛైర్మన్ బోయ రఘురామిరెడ్డి, వ్యవసాయ సలహా మండలి సభ్యులు శౌరెడ్డి గోపిరెడ్డి, మండల నాయకులు బూడిద శ్రీను, మున్సిపల్ మాజీ ఛైర్మన్ తురక కిషోర్, సర్పంచ్‌లు జింకల వెంకటేశ్వర్లు, జూకురి వెంకట్రామయ్య, మద్దిగపు అచ్చిరెడ్డి, బోయ వీరారెడ్డి, మాధవరెడ్డి, మల్లయ్య, కొండ, మల్లారెడ్డి, గోవిందు, వాలంటీర్లు, వైకాపా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ప్రత్తిపాడులో మిన్నంటిన తెదేపా నేతల నిరసన

**జీఓ1ను రద్దుచేసేదాకా న్యాయ పోరాటం**

**ప్రత్తిపాడు, జనవరి 5, ప్రభాతవార్త:** తెదేపా జాతీయ అధ్యక్షుడు చంద్రబాబునాయుడు పిలుపు మేరకు గురువారం పత్తిపాడులో పార్టీనేతలు పెద్దఎత్తున ఆందోళన చేపట్టారు. నియోజకవర్గ తెదేపా కోఆర్డినేటర్ డాక్టర్‌మాకినేని పెదరత్తయ్య ఆదేశాలతో రాష్ట్రరైతు విభాగం మీడియా కోఆర్డినేటర్ గింజపల్లి వెంకటేశ్వరరావు ఆధ్వర్యంలో ఇక్కడి బస్టాండ్ సెంటర్‌లోని అంబేద్కర్ విగ్రహం విగ్రహం వద్ద నిరసన చేపట్టారు. రాష్ట్రంలో



రోడ్‌షోలు, ర్యాలీలు,పబ్లిక్ ప్రదేశాల్లో బహిరంగ సభలు జరపటానికి వీలులేదని రాష్ట్రప్రభుత్వం విడుదలచేసిన జీఓ1నురద్దుచేయాలని తెదేపా నేతలుడిమాండ్‌చేశారు. అనంతరం రైతు విభాగం మీడియా కోఆర్డినేటర్ వెంకటేశ్వరరావు మాట్లాడారు.. బ్రిటీష్ కాలంనాటి చట్టాలను తీసుకొచ్చి తెదేపాతోపాటురాష్ట్రంలోని ప్రతిపక్షపార్టీలు అన్నింటిని రాష్ట్రప్రభుత్వ వ్యతిరేక విధానాలపై పోరాటం చేయకుండా అడ్డుకోవాలని చూడటం సిఎం జగన్‌మోహన్‌రెడ్డి భ్రమే అవుతుందని అన్నారు.. ప్రజా వ్యతిరేక జీవోను రద్దుచేసేందతవరకు తెదేపా ఆధ్వర్యంలో వివిధ రూపాల్లో న్యాయపోరాటం కూడచేస్తామన్నారు.. కార్యక్రమంలో పార్టీ పార్లమెంటరీ నియోజకవర్గ పార్టీ మైనారిటీ ఉపాధ్యక్షుడు షేర్ మీరా సాహెబ్, నియోజకవర్గ ఎస్సీ సెల్ అధ్యక్షుడు డక్కుమల్ల భాగ్యారావు, బిసి నాయకులు మల్లం రామకృష్ణ, గింజపల్లి శివరాంప్రసాద్, ఇనగంటి సుధాకర్, వెలివెల్లిసుబ్బారావు, కాసుపెంటారెడ్డి, పార్టీ నాయకులు ,కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

# కాపు కల్యాణ మండపానికి 40 సెంట్లు స్థలం మంజూరు

**కారంపూడి, జనవరి 5 ప్రభాతవార్త:** కాపు సంఘీయులకు కమ్యూనిటీ హాలు నిర్మాణం కోసం ప్రభుత్వ విప్, మాచర్ల ఎమ్మెల్యే పిన్నెల్లి రామకృష్ణారెడ్డి, వైసీపీ యువజన విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పిన్నెల్లి వెంకటరామిరెడ్డిలు గురువారం 40 సెంట్ల స్థలాన్ని కేటాయించారు. కాపు సంఘీయులు వెంకటరామిరెడ్డిని కలుసుకొని స్థలం కేటాయించినందుకు ప్రత్యేక అభినందనలు తెలిపారు. కారంపూడిలో ఇప్పటి వరకు కాపులకు ఎలాంటి కమ్యూనిటీ స్థలం లేదని, ఇప్పటికైనా కాపులను గుర్తించుకొని కమ్యూనిటీ హాలుకు



స్థలం కేటాయించినందుకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా వెంకటరామిరెడ్డిని దుశ్శాలువలతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో వైసీపీ కారంపూడి పట్టణ కన్వీనర్ బొమ్మిన అల్లయ్య, బ్రహ్మం, మిర్యాల పాపారావు తదితరులు పాల్గొన్నారు.

# నిరాశ్రయుడికి పింఛన్ చేయూత

**గుంటూరు, జనవరి 5, ప్రభాతవార్త :** కుటుంబాన్ని కోల్పోయి ఎవరూ లేని ఆనాధగా రహదారినే నివాసంగా చేసుకొని జీవనం సాగిస్తున్న అభాగ్యుడికి పింఛన్ ఓ వరంలా మారింది.గంగిరెడ్డి శివ అనే వ్యక్తి గతంలో కూలి చేసుకుంటూ జీవనం సాగిస్తున్న నేపధ్యంలో రోడు ప్రమాద రూపంలో విధి వెక్కిరించింది.కుటుంబ సభ్యులు ఎవరూ లేకపోవడంతో 18వ డివిజన్‌లోని పట్నంబజార్ ప్రాంతంలో నిరాశ్రయుడిగానే రోడ్డు వెంబడి జీవనం సాగిస్తున్నాడు.తనకు వచ్చిన ఆపదను చూసి ఎవరైనా ఆదుకుంటారేమో ఎదురు చూశాడు.ఈ క్రమంలో స్థానిక 18వ డివిజన్ కార్పొరేటర్ నిమ్మల వెంకట రమణ ఆ అభాగ్యుడి దయనీయ పరిస్థితికి చలించిపోయి ఆయనకు నూతనంగా వైఎస్ జగనన్న



ప్రభుత్వం కల్పిస్తున్న ఫించన్‌కి దరఖాస్తు చేయించి ఫించన్ వచ్చేలా కృషిచేశారు.నిమ్మల రమణ ప్రభుత్వం కల్పించిన రూ.2750లు అందజేశారు.

# చారిత్రాత్మక చలనచిత్రం బింబిసార

**గుంటూరు, జనవరి 5, ప్రభాతవార్త :**

చారిత్రాత్మక చలనచిత్రం బింబిసార బుల్లితెర "జి" లో జనవరి 8,2023 సాయంత్రం 6గంటలకు ప్రసారం చేసు_ందని చలనచిత్ర విశ్లేషకులు ప్రసాద్ తెలిపారు.అలాంటి చలనచిత్రాలు బుల్లితెరలో ప్రసారం కావడం ఎంతైనా అభినందనీయమన్నారు.సినిమా కథ విషయానికి వస్తే...బింబిసారుడు మహాక్రూరుడు.అధికారమే పరమావధిగా త్రిగర్తల సామ్రాజ్యాన్ని పరిపాలిస్తుంటాడు చివరికి తన సొంత తమ్ముడైన దేవదత్తుడిని కూడా అధికారం కోసం చంపేయాలని చూస్తాడు.అతడి నుండి తప్పించుకుని బయటపడ్డ దేవదత్తుడు..తనకు అనుకోకుండా దొరికిన మాయఅద్దం సాయంతో తన సోదరుడి అడ్డు తొలగించుకొని తండ్రి ఆకాంక్షలకు అనుగుణంగా రాజ్యాన్ని పరిపాలించడం మొదలుపెడతాడు.ఇలాంటి చారిత్రాత్మక చలనచిత్రాల వలన చరిత్ర తెలుసు_ందని ప్రసాద్ పేర్కొన్నారు.

# 8న అవగాహన..లో ఆరోగ్యసభ

**గుంటూరు కల్చరల్, జనవరి 5, ప్రభాతవార్త :** అవగాహన సంస్థ క్రమం తప్పకుండా ప్రతి ఆదివారం నిర్వహిస్తున్న ఆరోగ్యసభలో భాగంగా ఈ వారం శాస్త్రీయ యోగాసన,ప్రాణామాయాలపై ఆరోగ్య అవగాహన కార్యక్రమం నిర్వహించబడనుందని సంస్థ కార్యదర్శి కొండా శివరామిరెడ్డి తెలిపారు.జనవరి 8వ తేది ఆదివారం ఉదయం 11గంటలకు సంస్థ కార్యాలయంలో నిర్వహించే ఆరోగ్యసభలో హైదరాబాద్‌కు చెందిన ప్రముఖ యోగా గురువులు జి.చంద్రకాంత్,వివి చలపతిరావులు ప్రధాన వక్తలుగా పాల్గొంటారన్నారు.ఆరోగ్యాభిలాషులందరూ ప్రత్యేకంగా యోగా,ప్రాణాయామం అభిమానులు,ఈ సభలో పాల్గొనవలసిందిగా అవగాహన సంస్థ విజ్ఞప్తి చేస్తుంది.

# జిల్లా అగ్నిమాపక అధికారిని కలసిన అప్సా నాయకులు

**గుంటూరు, జనవరి 5, ప్రభాతవార్త :** గుంటూరు జిల్లా అగ్నిమాపక అధికారి ఎన్.వేంకటేశ్వరరావు గురువారం ఆంధ్రప్రదేశ్ ప్రైవేట్ స్కూల్ అసోసియేషన్ సంఘం రాష్ట్ర నాయకులు మేకల రవీంద్రబాబు,జిల్లా అధ్యక్షులు చెరుకూరి శ్రీహరి,సురేష్ రాజేష్ జిల్లా కోశాధికారి వంగా శ్రీనివాసరావులు కలసి స్కూల్స్‌కు ఫైర్ ఎన్‌ఓసిల అంశంపై అభ్యర్థించారు.ఈ సందర్భంగా సంఘ నాయకులు నూతన సంవత్సర సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపారు.అనంతరం జిల్లా అగ్నిమాపక అధికారి ఎన్.వేంకటేశ్వరరావు మాట్లాడుతూ ఫైర్ ఎన్‌ఓసి లేని ప్రతి స్కూల్ కూడా అగ్నిమాపక శాఖ నిబంధలు మేరకు తగిన ఎన్‌ఓసి కలిగి ఉండాలని పేర్కొన్నారు.ఆన్‌లైన్ ద్వారా దరఖాస్తు చేసుకుంటే నూరుశాతం పారదర్శకతతో పాఠశాలలకు ఎన్‌ఓసి జారీ అవుతుందని ఆయన పేర్కొన్నారు.ప్రైవేట్ స్కూల్స్ సమస్యలు ఉంటే నా దృష్టికీ తెస్తే పరిష్కారానికి కృషిచేస్తానని ఈ సందర్భంగా అసోసియేషన్ నాయకులకు ఆయన హామీఇచ్చారు.అగ్నిమాపక అంశాలపై ప్రైవేటు స్కూల్ యాజమాన్యాలుకు అవగాహన సదస్సులు నిర్వహించాలని,నిరంతరం అప్రమత్తంగా ఉండాలని సూచించారు.మా ప్రైవేట్ స్కూల్స్ అన్ని కూడా అగ్నిమాపక శాఖ సూచనలు తప్పక పాటిస్తాయని అసోసియేషన్ నాయకులు అగ్నిమాపక శాఖ జిల్లా అధికారికి తెలిపారు.

# గుంటూరు సిటీ పరిధిలో 5,01,507మంది ఓటర్లు

**గుంటూరు నగరపాలకసంస్థ, జనవరి 5, ప్రభాతవార్త :**

ఎన్నికల కమీషన్ ఆదేశాల మేరకు స్పెషల్ సమ్మరి రివిజన్-2023అనంతరం గుంటూరు నగరపరిధిలోని తూర్పు,పశ్చిమ నియోజకవర్గాలకు సంబంధించి మొత్తం ఓటర్లు 5,01,507 మంది ఉన్నారని నగర కమీషనర్,తూర్పు నియోజకవర్గ ఎలక్ట్రోరల్ అధికారి కీర్తి చేకూరి గురువారం తెలిపారు.ఈ సందర్భంగా కమీషనర్ మాట్లాడుతూ ఎన్నికల కమీషన్ ఆదేశాల మేరకు సమ్మరి రివిజన్ ఓటర్ల తుది జాబితాను గురువారం నుండి ఎలక్షన్ బూత్‌లలో ప్రచురిస్తున్నామన్నారు.తూర్పు నియోజకవర్గంలో పురుషులు 1,15,130, స్త్రీలు 1,27,747,థర్డ్ జెండర్ 46మంది ఓటుహక్కు కల్గి ఉన్నారని,పశ్చిమ నియోజవర్గంలో పురుషులు 1,29,227, స్త్రీలు ,135,303, థర్డ్ జెండర్ 54మంది ఓటుహక్కు కల్గి ఉన్నారని పేర్కొన్నారు.2022నవంబర్ 9నుండి మొదలైన స్పెషల్ సమ్మరి రివిజన్ 2023లో భాగంగా గుంటూరు నగరపాలక సంస్థ పరిధిలో పశ్చిమ నియోజకవర్గంలో పురుషులు 2,276మంది, స్త్రీలు 2,663, థర్డ్ జెండర్ 2మంది,తూర్పు నియోజకవర్గంలో పురుషులు 2,620,స్త్రీలు 32,154, థర్డ్‌జెండర్ 2మంది నూతనంగా నమోదు అయ్యారని తెలిపారు.ఇందులో 18-19ఏళ్ళ వయస్సు గల యువతీయువకులు పశ్చిమ నియోజకవర్గంలో 2,320, తూర్పు నియోజకవర్గంలో 2,497మంది అనగా మొత్తం 4,817మంది నూతన ఓటర్లుగా నమోదయ్యారని తెలిపారు.

# పర్యావరణ హిత వాహనాలకు ప్రోత్సాహం

**గుంటూరు విద్య, జనవరి 5, ప్రభాతవార్త :** పర్యావరణ హితమైన విద్యుత్ వాహనాలకు మరింత ప్రోత్సాహం అవసరమని జిఎస్టీ అసిస్టెంట్ కమీషనర్ సెంట్రల్ సిహెచ్ విల్సన్‌బాబు,ఆర్‌టిఐ కమీషనర్ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ పి.సామ్యూల్ జోనాథన్,జనసేన పార్టీ రాష్ట్ర కార్యదర్శి షేక్ నాయబ్ కమాల్,విశ్రాంత కమర్షియల్ ట్యాక్స్ డిప్యూటీ కమీషనర్ డాక్టర టివిరావు,పరిశ్రమ శాఖ డిప్యూటీ డైరెక్టర్ ఎం సుధాకర్ తదితర అతిధులు పేర్కొన్నారు.గురువారం నగరంపాలెం రోడ్డులో ముఖ్య అతిధుల చేతుల



మీదుగా ఈ బైక్స్ షోరూంను ప్రారంభించారు.ఈ సందర్భంగా ముఖ్య అతిధులు మాట్లాడుతూ సహజ ఇందన వనరుల పొదుపుకు ప్రత్యామ్నాయంగా పర్యావరణ హిత విద్యుత్ వాహనాలను వినియోగంలోనికి మరింతగా తీసుకురావాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉందన్నారు.రాష్ట్ర ప్రభుత్వం కూడా ఇటీవల ప్రభుత్వ ఉద్యోగులకు వాయిదాల పద్దతిలోరుణాలు అందిస్తూ ఈ బైక్ కొనుగోలు మరింతగా ప్రోత్సహించడం అభినందించదగ్గ విషయమని వక్తలు పేర్కొన్నారు.

# 7నుంచి సీనియర్ టెన్నిస్ చాంపియన్‌షిప్, బ్యాడ్మింటన్ (షటిల్) టోర్నమెంట్

**గుంటూరు స్పోర్ట్స్, జనవరి 5, ప్రభాతవార్త :** ఆఫీసర్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఈనెల 7నుంచి 9వ తేది వరకు ఆఫీసర్స్ క్లబ్ టెన్నిస్ కోర్టులో సీనియర్ టెన్నిస్ చాంపియన్‌షిప్ అండ్ బ్యాడ్మింటన్ (షటిల్) టోర్నమెంట్ నిర్వహిస్తున్నట్లు క్లబ్ కార్యదర్శి మరియు టోర్నమెంట్ డైరెక్టర్,అసిస్టెంట కమిషనర్,సెంట్రల్ ట్యాక్స్ సిజిఎస్, గుంటూరు సిహెచ్ విల్సన్‌బాబు ఆఫీసర్స్ క్లబ్‌లో గురువారం ఏర్పాటుచేసి విలేకరుల సమావేశంలో తెలిపారు.టెన్నిస్‌పోటీలతోపాటు క్లబ్ ఆధ్వర్యంలో నూతనంగా ఏర్పాటు చేసిన భవన సముదాయాన్ని ప్రారంభిస్తారని తెలిపారు.టెన్నిస్ పోటీల్లో 131 ఎంట్రీలు వచ్చాయని,ఈ పోటీలు ఎన్టీఆర్ స్టేడియం,బి.ఆర్.స్టేడియం, ఎల్‌పిఎస్,నార్త్ క్లబ్‌లోని టెన్నిస్ కోర్టుల్లో జరుగుతాయని తెలిపారు.ఈ పోటీల్లో పాల్గొనే క్రీడాకారులకు ఉచిత



భోజన,వసతి సౌకర్యాలను ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు.పోటీల విజేతలకు రూ.1.25లక్షల ప్రైజ్‌మనీ 35+45+55+65మెన్ క్యాటగిరిలో అందజేస్తారని తెలిపారు.ఈ పోటీల ప్రారంభోత్సవ కార్యక్రమానికి ముఖ్యఅతిధిగా జిల్లా కలెక్టర్ ఎం.వేణుగోపాలరెడ్డి,ఎస్పీ ఆరీఫ్ హాఫీజ్,కమిషనర్ చేకూరి కీర్తి,ఎం.ఆర్.ఆర్.రెడ్డి,కమీషనర్ సిజిఎస్‌టి,పి.శామ్యూల్ జనార్ధన్,స్టేట్ కమీషనర్,టోర్నమెంట్‌లో పాల్గొంటారని తెలిపారు.

# విద్యార్థులు టీమ్ వర్క్‌తో మరిన్ని విజయాలు సాధిస్తారు.

**గుంటూరు, జనవరి 5, ప్రభాతవార్త : ఇంజనీరింగ్** విద్యార్థులు ప్రస్తుత ఆదునిక సాంకేతిక విద్యారంగంలో ప్రతి విద్యార్థి వ్యక్తిగత నైపుణ్యాలతో మాత్రమే విజయాలను సాధించేకంటే టీమ్ వర్క్ ద్వారా అత్యున్నత విజయాలను సాధించవచ్చని గుంటూరు రైల్వే డివిజనల్ మేనేజర్ ఎం.రామకృష్ణ అన్నారు.కళ్ళం హరనాధరెడ్డి ఇంజనీరింగ్ కళాశాలలో రెండు రోజుల పాటు జరిగే సంకల్ప-2023ఫెస్ట్ తొలిరోజు కార్యక్రమానికి ముఖ్యఅతిధిగా విచ్చేసిన రామకృష్ణ విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడారు.సాంకేతిక సదస్సుకు 2వేలమందికి పైగా ఇంజనీరింగ విద్యార్థులు హాజరు కావడం ఎంతైన అభినందనీయమన్నారు.ఈ సందర్భంగా జరిగిన ప్రాజెక్ట్ ఎక్స్‌పోలో పలువురు విద్యార్థులు



ప్రదర్శనకు ఉంచిన పలు ప్రాజెక్టులు విద్యార్థుల మేధోశక్తిని నిరూపిస్తున్నాయని ఆయన పేర్కొన్నారు.సంకల్ప్- 2023సదస్సులో కళాశాల ఛైర్మన్ కళ్ళం మోహన్‌రెడ్డి,వైస్ ఛైర్మన్ పి.వేంకటేశ్వరరెడ్డి,ప్రిన్సిపాల్ డాక్టర్ బి.ఎస్.బి.రెడ్డి,పరిపాలనాధికారి కళ్ళం నవ్య,పరిశ్రమల రిలేషన్ విభాగాధిపతి డాక్టర్ పి.ఎల్.మాదవరావు,సదసున కన్వీనర్ జి.రామచంద్రయ్య,వివిధ విభాగాల అధిపతులు పాల్గొన్నారు.సాంకేతిక,మేనేజ్‌మెంట్ విభాగాల్లో ప్రతిభ చూపిన విజేతలకు ముఖ్యఅతిధుల చేతుల మీదుగా రూ.2లక్షల విలువైన బహుమతులను అందజేశారు.

# అవ్వా, తాతల మోముల్లో ఆనందం చూసేందుకే పెన్షన్ పెంపు

**ఎమ్మెల్యే రామకృష్ణారెడ్డి**

**వెల్దుర్తి, జనవరి 5 ప్రభాతవార్త:** రాష్ట్రంలోని అవ్వా,తాతల మోముల్లో ఆనందం చూసేందుకే ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పెన్షన్ పెంపుదల చేశారని ప్రభుత్వ విప్, వైసీపీ జిల్లా అధ్యక్షుడు, మాచర్ల శాసనసభ్యుడు పిన్నెల్లి రామకృష్ణారెడ్డి అన్నారు. గురువారం మండల కేంద్రమైన వెల్దుర్తి మండల పరిషత్ కార్యాలయంలో నిర్వహించిన నూతన పెన్షన్ల పంపిణీ



కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ఈనెల 1వ తేదీ నుంచి పెన్షను రూ. 250 పెంచి మొత్తంగా రూ. 2750 అందిస్తున్నామన్నారు. మండల పరిధిలో 239 మందికి నూతనంగా పెన్షన్లు మంజూరయ్యాయన్నారు. వీరికి పెన్షన్లు అందించిన అనంతరం 3619 స్వయం సహాయక సంఘ సభ్యులకు రూ. 19.46 లక్షల విలువైన చెక్కులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో వైసీపీ నేతలు పాల్గొన్నారు.

# రేపు ముగ్గుల పోటీలు

**మాచర్ల, జనవరి 5 ప్రభాతవార్త:**

సంక్రాంతి పండుగను పురస్కరించుకొని పట్టణంలోని 13వ వార్డులో శనివారం ముగ్గుల పోటీలు నిర్వహించనున్నారు. ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులు అందించనున్నారు.

# ప్రజాస్వామ్యాన్ని కాలరాస్తున్న జగన్ సర్కారు

**చీకటి జీవో రద్దు చేయాలని టీడీపీ నేతలు ర్యాలీ**

**గురజాల, జనవరి 5 ప్రభాతవార్త:** జగన్ ప్రభుత్వం ప్రజాస్వామ్యాన్ని కాలరాస్తోందని, చీకటి జీవోను రద్దు చేయాలని టీడీపీ సీనియర్ నేత పులుకూరి కాంతారావు అన్నారు. వైసీపీ ప్రభుత్వం తీసుకొచ్చిన జీవోను రద్దు చేయాలని గురువారం టీడీపీ నేతలు పట్టణంలో ర్యాలీ నిర్వహించారు.



టీడీపీ నేతలు మాట్లాడుతూ చంద్రబాబునాయుడు సభలకు వస్తున్న జనాన్ని చూసి ఓర్వలేక వైసీపీ ప్రభుత్వం చీకటి జీవోను తీసుకొచ్చిందన్నారు. వెంటనే జీవోను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ఉమ్మడి రాష్ట్ర ముఖ్యమంత్రిగా తొమ్మిదేళ్ల బాధ్యతలు నిర్వహించి తనకంటు ముద్రవేసుకున్న చంద్రబాబును తన సొంత నియోజకవర్గంలో తిరగకుండా చేయాలని కుప్పంలో అడ్డుకోవడం దుర్మార్గమన్నారు. పోలీసులను అడ్డుపెట్టుకొని ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ మండల కన్వీనర్ జమ్మిగుంపుల లక్ష్మీనారాయణ, పట్టణ కన్వీనర్ అడపా శ్రీనివాసరావు, మద్దినేని లక్ష్మీనారాయణ, చాగంటి శ్రీను, కొట్టే శ్రీనివాసరావు, పాతూరి శివనాగు, జాస్తిప్రకాష్, పోటు నాగేశ్వరరావు, చావా రామారావు, యాగంటి రామారావు, చింతకాయల దానయ్య, వంశీ, పేరుపోగు మరియదాసు, రాంబాబు, కత్తి ప్రసంగి, జినగా దావీదు, కుక్కమూడి కల్యాణ్ తదితరులు పాల్గొన్నారు.

**టీడీపీలో చేరిక: -** పట్టణంలోని ఎస్సీ కాలనీకి చెందిన 15 కుటుంబాలు గురువారం మాజీ ఎమ్మెల్యే యరపతినేని శ్రీనివాసరావు సమక్షంలో టీడీపీలో చేరాయి. వీరికి పార్టీ కండువాలను కప్పి యరపతినేని సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు.

## తండ్రి కట్టించిన స్టేడియంలోనే
# అభిమన్యు సెంచరీ

**డెహ్రాడూన్:** క్రికెట్‌పై ఉన్న వీరాభిమానంతో తన సొంతడబ్బుతో భూమిని కొని క్రికెట్ అకాడమి స్టేడియం కట్టించి తన అభిమానం చాటుకున్నాడు యువ క్రికెటర్ అభిమన్యు ఈశ్వరన్‌తండ్రి రంగనాథన్‌పరమేశ్వరన్. అంతే కాకుండా తర్వాత జన్మించిన తన కొడుక్కి స్టేడియంపేరు అభిమన్యు పేరునే పెట్టుకున్నాడు. తీరా తండ్రి కట్టించిన స్టేడియంలోనే రంజీమ్యాచ్ ఆడి సెంచరీచేసి తండ్రిపేరు నిలబెట్టాడు. తమిళనాడుకు చెందిన రంగనాథన్ ఛార్టర్డ్ అకౌంటెంట్. క్రికెట్ తాను ఆడలేకపోయినా కొడుకును తీర్చిదిద్దాలని భావించి తానే సొంతంగా అకాడమీ, స్టేడియంలు నిర్మించాడు. అదేస్టేడియంలో రంజీ ఆడేస్థాయికి అభిమన్యు ఎదిగాడు. బెంగాల్ రంజీ జట్టులోకీలకభ్యుడిగా మారాడు.



బంగ్లాదేశ్‌తో వన్డేసిరీస్ ఆడకముందే ఇండియా ఏ తరఫున బంగ్లాలోపర్యటించాడు. రెండుసెంచరీలుచేసి సత్తాచాపించాడు. బెంగాల్‌తరఫున రంజీ ఆడుతున్న అభిమన్యు ఉత్తరాఖండ్ మ్యాచ్‌లో సెంచరీచేసాడు. తాను కట్టించిన స్టేడియంలో తన కొడుకు సెంచరీ చేయడం రంగనాథన్‌కు ఎంతో ఆనందం కలిగించింది. అభిమన్యు పుట్టిపెరిగింది డెహ్రాడూన్‌లో. పదేళ్ల వయసులోనే క్రికెటర్‌గా రాణించడానికి కోల్‌కత్తాకు మకాం మార్చాడు. తర్వాత అభిమన్యును అందలంఎక్కించెలా తీర్చిదిద్దాడు. తనపేరిటనిర్మించిన స్టేడియంలోసెంచరీ చేయడం ఒక్కటేకాదు అభిమన్యు ఫ్యామిలీ ఫ్రెండ్ ప్రభోజీతింగ్ మ్యాచ్‌కు ఒక్కరోజు ముందే గుండెపోటుతో చనిపోయాడు. సింగ్‌ను అభిమన్యు మామా అని పిలుస్తాడు. తన స్నేహితుడి అంత్యక్రియలరోజే సెంచరీచేసిన కొడుకు ఈ సెంచరీని తన మామూకి అంకితం ఇచ్చాడని రంగనాథన్ తెలిపాడు. మొత్తంగా తాను సాకారంచేసుకోలేని కలను తన కొడుకురూపంలో నెరవేర్చుకునేందుకు ఏకంగా కోట్లు ఖర్చుపెట్టిన తండ్రిగా రంగనాథన్ పేరు ఇపుడు వైరల్ అవుతోంది.




# రెండో టి20లో పోరాడి ఓడిన భారత్

## 17 పరుగుల తేడాతో శ్రీలంక గెలుపు

**పుణె:** శ్రీలంకతో జరిగిన రెండో వన్డేలో భారత్ చివరివరకూ పోరాడి ఓడింది. దీనితో టి20 మూడుమ్యాచ్‌ల సిరీస్ సమం అయింది. గురువారం పుణె మ్యాచ్‌లో 207 పరుగుల లక్ష్యంతో బరిలోకి దిగిన టీమిండియా 20 ఓవర్లలో ఎనిమిది వికెట్ల నష్టానికి 190 పరుగులకే పరిమితం అయింది. ఒకదశలో 9.1ఓవర్లలో 57 పరుగులకే ఐదు వికెట్లు కోల్పోయి పీకల్లోతు కష్టాల్లో పడిన టీమిండియాను అక్షర్‌పటేల్ 31 బంతుల్లో 65, సూర్యకుమార్ యాదవ్ 36 బంతుల్లో 51 పరుగులతో ఆదుకున్నారు. లంక బౌలర్లపై ఎదురుదాడికి దిగిన వీరిద్దరూ 40 బంతుల్లోనే 91 పరుగులుజోడించడంతో భారత్‌రేసులోకి వచ్చింది. సూర్య ఔట్ అయ్యే సమయానికి భారత్ 15.5 ఓవర్లలో 148/6తో నిలిచింది. యువ ఆటగాడు శివమ్‌మావి 18వ ఓవర్‌లో 6.4.6బాదడంతో చివరి రెండు ఓవర్లలో భారత్ విజయానికి 33 పరుగులు అవసరం అయ్యాయి. 19వ ఓవర్‌లో రజిత 12 పరుగులు ఇవ్వడంతో చివరి ఓవర్‌లో టీమిండియా విజయానికి 21 పరుగులు అవసరం అయ్యాయి. 19 ఓవర్ల ముగిసేసరికే భారత్‌తోపాటు ఎలంక కూడా 186/6గా నిలిచింది. చివరి ఓవర్‌లో అక్షర్‌పటేల్ సిక్సర్‌కు యత్నించి ఔట్‌కావడంతో భారత విజయానికి 17 పరుగుల దూరంలో నిలిచింది. భారీ లక్ష్యంతో బరిలోకి దిగిన భారత్‌కు పేలవ ఆరంభం లభించింది. ఇన్నింగ్స్ రెండో ఓవర్ తొలి బంతికే ఇషాన్‌కిషన్‌ను ఔట్‌చేసిన కసున్‌రజిత చివరి బంతికి శుభ్‌మన్‌గిల్ పెవిలియన్‌చేర్చాడు. తర్వాత బంతికే రాహుల్‌త్రిపాఠి రిని మధుశంక ఔట్‌చేయడంతో భారత్ 21పరుగులకే మూడు వికెట్లు నష్టపోయింది. ఈ దశలో హార్దిక్ పాండ్య (12) సూర్యకుమార్ యాదవ్‌తోకలిసి ఇన్నింగ్స్‌ను చక్కదిద్దేప్రయత్నంచేసాడు. కానీ ఐదో ఓవర్‌లో కీపర్‌కు క్యాచ్ ఇచ్చి హార్దిక్ ఔట్ అయ్యాడు. దీనితో పవర్‌ప్లే ముగిసేనాటికి భారత్ 39 పరుగులకే నాలుగు వికెట్లుకోల్పోయి కష్టాల్లోపడింది. దీపక్ హుడా 12 బంతుల్లో 9 మాత్రమేచేయగలిగాడు. సగానికిపైగా వికెట్లను 9.1 ఓవర్లకే నష్టపోయింది. ఈదశలో అక్షర్‌పటేల్, సూర్యకుమార్ యాదవ్ శ్రీలంకబౌలర్లపై ఎదురుదాడికి దిగారు. అక్షర్‌పటేల్ సిక్సర్లతోనే చీల్చేసాడు. హసరంగవేసిన ఇన్నింగ్స్ 14వ ఓవర్‌లో అక్షర్‌పటేల్ హ్యాట్రిక్‌సిక్స్‌లబాదాడు. సూర్యకుమార్ యాదవ్‌కూడా ఓ సిక్స్ బాదడంతో ఆ ఓవర్‌లో 26 పరుగులువచ్చాయి. ఇదే దూకుడు సాగించిన అక్షర్ 20 బంతుల్లోనే అర్ధసెంచరీపూర్తిచేసుకున్నాడు. దీంతో 11:15 ఓవర్లమధ్యభారత్ 75 పరుగులుబాదుబట్టడంతో మ్యాచ్ ఆసక్తిని పెంచింది. మరో ఎండ్‌లో బ్యాటింగ్‌చేసిన సూర్యకూడా అక్షర్‌తోపాటు దూకుడుపెంచాడు. 15.1 ఓవర్‌లో సిక్స్‌బాది 33 బంతుల్లో అర్ధసెంచరీపూర్తిచేసాడు. అదే ఓవర్‌లో మరోసిక్స్‌కు యత్నించి ఔట్ అయ్యాడు. సూర్యస్థానంలో బ్యాటింగ్‌కు వచ్చిన శివమ్‌మావి 26 పరుగులుచేసాడు. దీనితో ఓవర్‌వరకూ భారత్ పోరాడింది. టాస్‌ఓడి ముందు బ్యాటింగ్‌చేసిన శ్రీలంక 20 ఓవర్లలో ఆరువికెట్లనష్టానికి 206 పరుగులుచేసింది. ఓపెనర్లు నిస్సిక, కుశాల్‌మెండిస్‌లు 52 తొలివికెట్‌కు 8.1 ఓవర్లలోనే 80 పరుగులుచేసారు. మెండిస్‌ను చాహల్‌భారత్‌కు బ్రేక్ ఇవ్వడాడు. కాసేపటికే రాజపక్సేను ఉమ్రాన్ బౌల్డ్‌చేసాడు. ధనంజయ డిసిల్వా నిరాశపరిచాడు. కాని అసలంక 19 బంతుల్లో 37 పరుగులుచేసి దూకుడుగా ఆడాడు. చివరలో కెప్టెన్ షనక 22 బంతుల్లో 56 నాటౌట్‌గా నిలిచాడు. దీనితో శ్రీలంక 200 పరుగులు దాటేసింది. షనక విధ్వంసంతో చివరి మూడు ఓవర్లలోనే లంక 59 పరుగులుబాదాడింది. 2010 జనవరి తర్వాత శ్రీలంక భారత్‌పై టి20ల్లో 200కిపైగా పరుగులుచేయడం ఇదే తొలిసారి. ఈ మ్యాచ్‌లో భారత బౌలర్లు ఏడు నోబాల్స్‌వేయడం పెద్దమైనస్‌గా నిలిచింది.

# రెండేళ్ల 'ఆసియాకప్' క్యాలెండర్

## ప్రణాళిక విడుదల చేసిన ఎసిసి ఛైర్మన్ జైషా

**న్యూఢిల్లీ:** టి20 ప్రపంచకప్ 2021లో భారత్‌పాక్ మధ్య జరిగిన హై ఓల్టేజి మ్యాచ్‌టోర్నీ మొత్తానికి హైలైట్‌గా నిలిచింది. చివరిలో విరాట్‌కోహ్లీకొట్టిన రెండు సిక్స్‌లను క్రికెట్ అభిమానులు ఎవ్వరూ మరిచిపోలేరు. టీమిండియా ప్రపంచకప్ ఫైనల్‌చేరితో మరోసారి భారత్‌పాక్‌పోరును చూడవచ్చని ఆశించిన అభిమానులకు నిరాశే ఎదురయింది. ఈ ఏడాది మరోసారి దాయాదులమధ్య మ్యాచ్ జరుగనున్నది.



2023 సెప్టెంబరులో ఆసియాకప్ నిర్వహణకు అంతా సిద్ధంచేస్తున్నారు. 50 ఓవర్ల ఫార్మాట్‌లో టోర్నీ ఉంటుందని ఎసియన్ క్రికెట్ కౌన్సిల్‌ప్రకటించింది. ఈ టోర్నీ తేదీలను ప్రకటించాల్సి ఉండగా మ్యాచ్‌లను ఎక్కడ నిర్వహిస్తారనే విషయంలో ఇంకా స్పష్టత రాలేదు. లవాస్తవానికి పాకిస్థాన్ ఆతిథ్యం ఇవ్వాల్సి ఉండగా ఇరుదేశాలమధ్య ఉద్రిక్తతలనేపథ్యంలో పాక్‌లో ఆడేందుకు బిసిసిఐ సుముఖంగా లేదు. దీనితో ఆసియాకప్‌ను తటస్థ వేదికకకు మార్చే అవకాశం ఉంది. అసలు విషయం ఏంటంటే ఆసియాకప్ 2023లో భారత్, పాకిస్థాన్‌లు ఒకే గ్రూప్‌లో ఉన్నాయి. అంటే మరోసారి దాయాదుల సమరం ఖాయం. ఇరుజట్లు సెమీస్‌లో మరోసారి పోటీపడతాయి. కుదిరితే ఫైనల్‌లోనూ ఇరుజట్లు పోటీపడే ఛాన్స్ ఉంది. తర్వాత వన్డే వరల్డ్‌కప్‌లోనూ దాయాదుల మధ్యపోరు జరుగుతుంది. ఈఏడాది భారత్ పాకిస్థాన్‌లు కనీసం రెండుసార్లు గరిష్టంగా ఐదారుసార్లు ముఖాముఖి తలపడుతున్నాయి. రెండుగ్రూపులుగా తలపడతాయి. భారత్ పాక్‌తోపాటు క్వాలిఫయర్ వన్ నఒకగ్రూప్‌లో ఉండగా డిఫెండింగ్ ఛాంపియన్ శ్రీలంక బంగ్లాదేశ్, ఆఫ్ఘనిస్తాన్‌లు మరోగ్రూపులో ఉన్నాయి. ఆసియాకప్ 2023లో 13 మ్యాచ్‌లుంటాయి. ఇందుకు సంబంధించి రెండేళ్ల క్యాలెండర్‌ను ఎసిసి అధ్యక్షుడు జైషా విడుదలచేసారు. పురుషుల ఛాలెంజర్స్ కప్‌తో 2023 ప్రారంభం అవుతుంది. ఇందులో పది జట్లు పాల్గొంటాయి. వాటిలో ఎనిమిది జట్లు బహ్రెయిన్, సౌదీ అరేబియా, భూటాన్, చైనా మైన్మార్, మాల్దీవులు, థాయిలాండ్, ఇరాన్‌లుకాగా మరో రెండు జట్లను ప్రకటించాల్సి ఉంటుంది.మార్చినెలలో పురుషుల అండర్16 రీజినల్‌టోర్నమెంట్ జరుగుతుంది. వీటిలో ఎనిమిది జట్లు ఉంటాయి. తర్వాత పురుషుల ప్రీమియర్‌కప్‌నిర్వహిస్తారు. జూన్‌లో మహిళల టి20 ఎమర్జింగ్‌టీమ్‌ల ఆసియకప్‌నిర్వహిస్తారు. ఇందులో ఇండియా ఎ, పాకిస్థాన్ ఎ, థాయిలాండ్, హాంకాంగ్, శ్రీలంక, బంగ్లాదేశ్, యుఎఇ, మలేసియా జట్లు ఉంటాయి. తర్వాల పురుషుల ఎమర్జింగ్ టీమ్స్‌లో ఆసియాకప్ గ్రూప్‌లో భారత్‌ఎ, పాకిస్థాన్ ఎ, శ్రీలంక ఎ, క్వాలిఫయర్ వన్‌లు ఉంటాయి. రెండోగ్రూపులో ఆఫ్ఘనిస్తాన్‌ఎ, బంగ్లాదేశ్‌ఎ, క్వాలిఫర్2, క్వాలిఫయర్3లు ఉంటాయి. ఆసియాకప్‌లో భారత్ పాకిస్థాన్‌తోపాటు ప్రీమియర్‌కప్‌లో తొలిస్థానంలో నిలిచిన జట్టు ఒకగ్రూపులో ఉంటాయి. 2024 సెప్టెంబరులో మహిళల టి20 ఆసియాకప్, అక్టోబరులో పురుషుల అండర్19 ఆసియాకప్‌లుంటాయి.

# వార్నర్‌కు ఢిల్లీ కేపిటల్స్ కెప్టెన్సీ!

**న్యూఢిల్లీ:** రోడ్డుప్రమాదంలో తీవ్రంగా గాయపడి ముంబయి ఆసుపత్రిలో చికిత్సపొందుతున్న ఢిల్లీకేపిటల్స్ కెప్టెన్ రిషబ్‌పంత్‌స్థానంలో ఆస్ట్రేలియా స్టార్‌క్రికెటర్ డేవిడ్ వార్నర్‌కు అవకాశాలు మెండుగా ఉన్నాయి. కెపెన్సీ ప్రతిపాదనను ఢిల్లీ ఫ్రాంచైజీ వార్నర్‌ముందుంచబోతున్నట్లు ప్రచారం. సన్‌రైజర్స్‌కు కెప్టెన్‌గా పనిచేసిన వార్నర్‌కు కెప్టెన్సీ అనుభవం ఉంది. ఆజట్టుకు ఐపిఎల్‌ట్రోఫీనికూడా తెచ్చాడు. దీనితో ఆతడికే నాయకత్వం అప్పగించేందుకు నిర్ణయించింది. 2015 నుంచి 2017వరకూ సన్‌రైజర్స్ కెప్టెన్‌గా వ్యవహరించిన డేవిడ్ వార్నర్ బాల్ ల్యాంపరింగ్‌వివాదంకారణంగా 2018లో ఐపిఎల్‌కుదూరం అయ్యాడు. 2019, 2018 సీజన్లలో కేన్ విలియమ్సన్ సన్‌రైజర్స్‌కు కెప్టెన్‌గా వ్యవహరించాడు. 2020లో తిరిగి వార్నర్‌కు నాయకత్వ బాధ్యతలు అప్పగించిన ఆరెంజ్ ఆర్మీ 2021 సీజన్‌మధ్యలో ఆతడిని కెప్టెన్సీనుంచి తప్పించింది. రెండో భాగంలో తుదిజట్టులోనూ ఆతడికి చోటు దక్కలేదు. కేన్‌విలియమ్సన్; ఉమ్రాన్‌మాలిక్, అబ్దుల్‌సమద్‌లను రిటైన్‌చేసుకున్న వార్నర్‌ను వేలానికి వదిలేసింది. దీనితో ఢిల్లీకేపిటల్స్ ఆతడిని కొనుగోలుచేసింది. పంత్ ఈ సీజన్‌కు దూరం అయితే ఢిల్లీకేపిటల్స్‌కు పెద్దదెబ్బే. పంత్‌కెప్టెన్‌మాత్రమే కాదు. ఫస్ట్‌ఛాయిస్ వికెట్‌కీపర్ కూడా. మిడిలార్డర్‌లో పంత్‌లాంటి ఆటగాడు అవసరమని ఢిల్లీకేపిటల్స్ భావిస్తోంది. జట్టులో సమతూకంకోసం సర్ఫరాజ్‌ఖాన్‌ను వికెట్‌కీపర్‌గా వ్యవహరించాలని నిర్ణయించే ఛాన్స్ ఉంది. ఇంగ్లండ్ ఆటగాడు ఫిల్‌సాల్ట్‌కూడా జట్టులో ఉన్నాడు. కానీ గరిష్టంగా నలుగురు విదేశీయులుమాత్రమే 11 ప్లేయర్స్‌లో ఉండాలన్న నిబంధన కారణంగా తుదిజట్టులోకి తీసుకోడం సాధ్యంకాదు. జట్టుకాంబినేషన్‌కోసం సర్ఫరాజ్‌ఖాన్‌కు కీపర్‌బాధ్యతలు ఇచ్చే అవకాశం ఉంది. జట్టుప్రస్తుతం దేశీయ వికెట్‌కీపర్ లేదా బలమైన బ్యాటర్‌కోసంచూస్తోందని డిసి యాజమాన్యంనుంచే వినిపిస్తోంది. ఇక ఢిల్లీకేపిటల్స్‌లో డేవిడ్‌వార్నర్, అన్రిచ్‌నోకియా, మిచెల్‌మార్ష్‌లున్నారు. ముస్తాఫిజుర్ రెహ్మాన్, రోవ్‌మన్‌పావెల్‌సైతం ఆకట్టుకుంటున్నారు. దీనితో సాల్ట్‌కు తుది జట్టులోరావాలంటే ఇతరుల ఫామ్‌పై ఆధారపడి ఉంటుంది.



# సిడ్నీగ్రౌండ్‌లో మహిళాక్రికెటర్ విగ్రహం ఆవిష్కరణ

**సిడ్నీ:** ప్రపంచ ప్రఖ్యాత సిడ్నీ క్రికెట్‌గ్రౌండ్ (ఎస్‌సిజి)లో ఒక మహిళా క్రికెటర్ నిలువెత్తు విగ్రహాన్ని ఏర్పాటుచేసి ఆమెపై అభిమానులు తమ అభిమానం చాటుకున్నారు. ఆస్ట్రేలియా మాజీ సారథి, జట్టుకు రెండుప్రపంచకప్‌లు అందించిన బెలిండా క్లార్క్ విగ్రహాన్ని ఎస్‌సిజిలో గురువారం ఆవిష్కరించారు. ప్రస్తుతం ఆస్ట్రేలియా, సౌతాఫ్రికా జట్లమధ్య టెస్టుమ్యాచ్‌జరుగుతోంది. ఈ మ్యాచ్‌రెండోరోజు ఆటమొదలవడానికిముందే ఈ విగ్రహాన్ని ఆవిష్కరించారు. ఆస్ట్రేలియా తరఫున ఎన్నో మరపురాని ఇన్నింగ్స్ ఆడిన బెలిండా 1997, 2005లో ఆ జట్టుకు ప్రపంచకప్‌లు అందించింది. మహిళల క్రికెట్‌లో మొట్టమొదటి డబుల్‌సెంచరీ సాధించిన క్రికెటర్‌కూడా ఆమే. అందుకే ఆమెను గౌరవించాలని 2021లోనే అనుకున్నారట. అప్పుడే ఎస్‌సిజిలోప్రముఖ క్రికెటర్ విగ్రహం ఏర్పాటుచేస్తామనిప్రకటించారు. ముందురోజువరకూ ఆ విగ్రహం ఎవరిదన్న అంశం వెల్లడికాలేదు. ఇప్పటివరకూ 73 మంది పురుష క్రికెటర్ల విగ్రహాలు ఏర్పాటుచేసారు. బెలిండా విగ్రహంతో మొట్టమొదటిసారి ఆసీస్‌లో మహిళా క్రికెటర్లకు గౌరవం దక్కింది. ఆసీస్‌గ్రౌండ్‌లో ఫ్రెడ్ స్పోఫోర్త్, రిచీ బెనాడ్; స్టాన్ మెక్‌కేబ్, స్టీవ్ తదితరుల విగ్రహాల సరసన బెలిండా విగ్రహం ఏర్పాటుచేసారు. క్రికెట్ ఆస్ట్రేలియా చీఫ్ నిక్‌హాక్లీ మాట్లాడుతూ అరుదైన ఘట్టంగా వెల్లడించారు. ప్రస్తుతంతరం ఆటతీరుకు ఆమె స్ఫూర్తిని రగిలిస్తారని ఆశాభావం వ్యక్తంచేసారు.



# ఈక్విటీ సూచీలపై ఫెడ్‌రిజర్వు ఎఫెక్ట్

## రెండోరోజూ సెన్సెక్స్, నిఫ్టీలకు నష్టాలే

**ముంబై, జనవరి 5:** దేశీయ స్టాక్ మార్కెట్లు వరుసగా రెండో రోజూ నష్టాల్లో ముగిసాయి. గురువారం ఉదయం లాభాలతో ప్రారంభమైన సూచీలు కాసేపటికే నష్టాల్లోకి మళ్లాయి. చివరి గంటలో కొంత కోలుకున్నప్పటికీ లాభాల్లోకి మాత్రం రాలేకపోయాయి. ద్రవ్యోల్బణం తగ్గే వరకు రేట్లపెంపు కొనసాగుతుందని అమెరికా ఫెడరల్ రిజర్వ్ చేసిన ప్రటకన మార్కెట్లకు ప్రతికూలంగా మారింది. మరోవైపు బజాజ్ జంట షేర్లు, ఐసిఐసిఐ బ్యాంకు, హెచ్‌డి ఎఫ్‌సి బ్యాంకు, రిలయన్స్ వంటి దిగ్గజ షేర్లు భారీగా నష్టపోవడం సూచీల సెంటిమెంటును దెబ్బ తీసింది. చివరికి సెన్సెక్స్ 304.18 పాయింట్లు క్షీణించి 60,353.27 పాయింట్ల వద్ద నిలిచింది. నిఫ్టీ కూడా 50.80 పాయింట్లు క్షీణించి 17,992.15 పాయింట్ల వద్ద నిలిచింది. డాలరుతో మారకంలో రూపాయి విలువ రూ.82.46 వద్ద నిలిచింది. ఐటిసి, హిందుస్థాన్ యూనిలీవర్, మహీంద్రా అండ్ మహీంద్రా, ఎన్‌టిపిసి, నెస్లే ఇండియా, సన్‌ఫార్మా, ఎల్‌అండ్‌టి, టాటా స్టీల్, హెచ్‌సిఎల్ టెక్నాలజీ వంటి షేర్లు అత్యధికంగా పుంజుకున్నాయి. బజాజ్ ఫైనాన్స్, బజాజ్ ఫిన్‌సర్వ్, ఐసిఐసిఐ బ్యాంకు, ఇన్ఫోసిస్, టైటాన్ కంపెనీ, యాక్సిస్ బ్యాంకు, విప్రో, హెచ్‌డిఎఫ్‌సి బ్యాంకు, టెక్ మహీంద్రా వంటి షేర్లు నష్టపోయాయి. జనరల్ అటామిక్స్‌తో భారత్ ఫోర్జ్ నాన్–బైండింగ్ అవగాహనా ఒప్పందాన్ని కుదుర్చుకొంది. దీంతో భారత్ ఫోర్జ్ షేర్లు గురువారం 1.54శాతం పెరిగి రూ.874 వద్ద నిలిచింది. లిఖితాఇన్‌ఫ్రాకు రూ.457.39 కోట్లు విలువ చేసే ఆర్డర్ అందిన నేపథ్యంలో కంపెనీ షేరు గురువారం ఇంట్రాడేలో 5శాతం పుంజుకుంది. చివరికి 3.57 శాతం పెరిగి రూ.242.50 వద్ద నిలిచింది. న్యూట్రిషన్‌ల్యాబ్‌లో 19.8 శాతం వాటాల కొనుగోలును హిందుస్థాన్ యూనిలీవర్ పూర్తిచేసింది. దీంతో కంపెనీ షేరు రూ.30 పెరిగి రూ.2566.85 వద్ద నిలిచింది.



# అంబానీ ఆధిపత్యానికి అదానీ చెక్..రివర్స్ గేర్ ప్లాన్

**ముంబై, జనవరి 5:** కొత్త సంవత్సరం అంబానీకి ఝలక్ ఇచ్చే పనిలో పడ్డారు అదానీ. దీనికి తోడు ఈ రెండు వ్యాపార సామ్రాజ్యాలు డబుల్ ఇంజిన్ స్పీడ్‌తో తమ వ్యాపార విస్తరణ ప్రణాళికలను రచిస్తున్నాయి. అలా కొన్ని రంగంలో రెండు నేరుగా పోటీపడాల్సి వస్తోంది. ఈ సారి అదానీ వేస్తున్న రివర్స్‌గేర్ ప్లాన్ మాత్రం అంబానీకి పెద్ద షాక్ అనే చెప్పుకోవాలి. 5జి స్పెక్ట్రమ్ వేలంలో అదానీ గ్రూప్ పాల్గొన్న విషయం విదితమే. అప్పట్లో ఆయన కూడా టెలికం రంగంలోకి అడుగుపెట్టడానికి ఈ చర్యకు పాల్పడ్డారని అందరూ భావించారు. అయితే వీటికి చెక్ పెడుతూ తమ కంపెనీల అవసరాల కోసమే కొనుగోలు చేస్తున్నట్లు అదానీ గ్రూప్ వివరణ ఇచ్చింది. అయితే కంపెనీ మాత్రం దేశంలో టెలికం వ్యాపారాన్ని ప్రారంభించడానికి వీలైన లైసెన్సును కేంద్రం నుంచి పొందింది. అయితే కొత్త సంవత్సరంలో అదానీ గ్రూప్ చైర్మన్ గౌతమ్ అదానీ ఎంటర్‌ప్రైజ్, వినియోగదారుల మొబైల్ 5జి సేవలు, వినియోగదారు యాప్‌లను విడుదల చేయాలని యోచిస్తున్నట్లు తెలిసింది. ఈ నిర్ణయం టెలికం పరిశ్రమను ఆశ్చర్యానికి గురిచేస్తోంది. ఇది పూర్తిస్థాయి అమలు, విస్తరణ జరిగితే టెలికం రంగంలో మరింత వేడిని, పోటీని పెంచుతుంది. పైగా ఈ రంగంలో దాదాపుగా ఏకచత్రాధిపత్యం వహిస్తున్న అంబానీ రిలయన్స్ జియో గట్టి పోటీని ఎదుర్కోవాల్సి ఉంటుంది. గత సంవత్సరం 5జి స్పెక్ట్రమ్ వేలం సమయంలో అదానీ, రిలయన్స్ జియో తరపున సహచర బిలియనీర్ ముఖేష్ అంబానీ ముఖాముఖీ తలపడ్డారు. అయితే ప్రస్తుతం మారుతున్న పరిస్థితులపై అంతర్జాతీయ రేటింగ్ సంస్థ గోల్డ్‌మన్ సాచ్ స్పందించింది. అదానీ టెలికం రంగంలోకి రారనే వాదనలపై సందేహాన్ని వ్యక్తం చేశారు. వినియోగదారు మొబైల్ సేవల్లోకి అదానీ ప్రవేశానికి ఇది తలుపులు తెరుస్తుందని తెలిపింది. కేవలం 5జి సేవలతో కొత్త నెట్‌వర్క్‌ను ప్రారంభించడం అదానీకి లాభదాయకంగా ఉండదని, ప్రస్తుతం 5జి సాంకేతిక టెలికం సేవలను ప్రజలకు చేరువ చేయడంలో అంబానీ జియో తలమునకలై ఉంది. పైగా అధిక విలువైన 5జి సేవలను అందించడానికి కంపెనీలు సిద్ధంగా ఉన్నా, అందుకు అవసరమైన కస్టమర్లకు పొందడంలో జియోతో సహా అన్ని టెలికం కంపెనీలు కష్టపడుతున్నాయి. ప్రస్తుతం అదానీ గ్రూప్ ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ అండ్ మెషిన్ లెర్నింగ్ సాంకేతికతలపై భారీగా పెట్టుబడులు పెడుతోంది. దీనికి తోడు ఇండస్ట్రియల్ క్లౌడ్ సామర్థ్యాలను నిర్మించడానికి డేటా సెంటర్లను విస్తరించాలని ప్రణాళికలు వేసింది.



# అమెజాన్‌లో 18వేల మందికి ఉద్వాసన!

**వాషింగ్టన్, జనవరి 5:** అంతర్జాతీయంగా ఆర్థిక అనిశ్చితి, మరోవైపు ఆర్థికమాంద్యం భయాలు వెరసి కంపెనీలకు కునుకులేకుండా చేస్తోంది. దీంతో దిగ్గజ సంస్థలు కూడా లేఆఫ్‌ల మంత్రం అనుసరిస్తున్నాయి. ఇప్పటికే చాలా కంపెనీలు ఖర్చులు తగ్గించుకునే చర్యల్లో భాగంగా తమ సిబ్బందిని తగ్గించుకుంటూ పోతున్నాయి. ఈ జాబితాలో ప్రముఖ ఇ–కామర్స్ సంస్థ అమెజాన్ కూడా చేరింది. ప్రపంచవ్యాప్తంగా జరుగుతున్న పరిణామాలు, కంపెనీ నష్టాలను తగ్గించుకునేందుకు సంస్థలోని 18వేల మది ఉద్యోగులను తొలగించనున్నట్లు అమెజాన్ ప్రకటించింది. గతంలో కూడా ఈ దిగ్గజ ఇ–కామర్స్ సంస్థ ఉద్యోగులను ఇంటికి సాగనంపిన సంగతి విదితమే. ఉద్యోగుల తొలగింపులు ఉంటాయని మేము నవంబర్‌లోనే ప్రకటించాము. ప్రస్తుతం 18వేల సిబ్బందిని తొలగించాలని ప్లాన్ చేస్తున్నామని సిఇఒ ఆండీ జాస్సీ ఒక ప్రకటనలో తెలిపారు. జాస్సీ మాట్లాడుతూ, ఈ ఉద్యోగాల తొలగింపు చాలా మందిని ప్రభావితం చేస్తాయని తెలుసు, కానీ కంపెనీ భవిష్యత్తును దృష్టిలో పెట్టుకుని ఈ నిర్ణయం తీసుకున్నట్లు చెప్పారు. ఈ లేఆఫ్‌లు వల్ల ప్రభావితమైన వారికి సపోర్ట్ ఇచ్చేందుకు కంపెనీ సహకరిస్తుందన్నారు. వారి చెల్లింపులు, ఆరోగ్య బీమా ప్రయోజనాలు, వేరే కంపెనీలో ఉద్యోగం కోసం కావాల్సిన సపోర్ట్ వంటి ప్యాకేజీలను అందిస్తున్నామని చెప్పారు.

# వాణిజ్యం

## ఉద్యోగార్థులకు బైడెన్ ప్రభుత్వం షాక్

**వాషింగ్టన్, జనవరి 5:** అమెరికాలో ఉద్యోగాలు చేయాలనుకునే వారికి బైడెన్ ప్రభుత్వం షాక్ ఇచ్చింది. హెచ్1బి, ఎల్1ఎ, ఎల్1బి వంటి నాన్ ఇమ్మిగ్రెంట్ వీసాల పిటిషన్లు, అప్లికేషన్ల ఫీజులను భారీగా పెంచింది. ఈ మేరకు వీసా ఛార్జీల పెంపు ప్రతిపాదనను బైడెన్ ప్రభుత్వం విడుదల చేసింది. హెచ్1బి ప్రీ రిజిస్ట్రేషన్ ఫీజులు 10 డాలర్ల నుంచి ఏకంగా 215 డాలర్లకు పెరిగింది. హెచ్–1 వీసాలపై 460 డాలర్లుగా ఉన్న ఫీజ్‌ని 780 డాలర్లకు పెంచింది. ఇక ఎల్ వీసాల రుసుముని 460 డాలర్ల నుంచి 1,385 డాలర్లకు పెంచింది. ఇతరత్రా స్కిల్ బేస్డ్ ఉద్యోగాలు చేసే వారికి ఇచ్చే 0 కేటగిరీ వీసాలపైనా 129% మేర ఫీజు పెంచేసింది. అమెరికాలో పెట్టుబడులు పెట్టే వారికి ఇచ్చే ఈబీ–5 వీసా ఫీజును ఏకంగా 204 శాతం పెంచుతూ ప్రతిపాదించింది. పెంచిన ఫీజులపై ప్రజాభిప్రాయం కోసం 60 రోజుల గడువు ఇచ్చింది అక్కడి ప్రభుత్వం. అయితే కార్యకలాపాలు కొనసాగించాలంటే, నిర్వహణ ఖర్చులు భరించాలంటే ఈ మాత్రం ఫీజు పెంచకతప్పదని యుఎస్ సిటిజన్ షిప్ అండ్ ఇమ్మిగ్రేషన్ సర్వీస్ ఏజెన్సీ పేర్కొంది. 2016 నుంచి ఈ ఛార్జీలను పెంచలేదని, చాలా రోజుల తర్వాత ధరల సమీక్ష అనంతరం ఈ ప్రతిపాదనలు చేసినట్లు ఏజెన్సీ పేర్కొంది. యుఎస్‌సిఐఎస్ కార్యకలాపాలకు అవసరమైన నిధుల్లో 96శాతం ఈ ఫీజుల ద్వారానే వస్తాయి. అయితే కరోనా కారణంగా గత మూడేళ్లలో ఈ ఆదాయం బాగా పడిపోయింది. తాజాగా ఫీజుల ప్రతిపాదన పెంపు వెనుక ఇది కూడా ఓ కారణంగా తెలుస్తోంది. పెంచిన ఫీజులన్నీ తమ ఉద్యోగులకు అమెరికాకు పంపే కంపెనీలు, యజమాన్యాలు భరించేవే. అయితే వీసా ఫీజుల పెరుగుదలతో కంపెనీలు వాటి యజమానులు యుఎస్‌కు పంపే వారి విషయంలో ఆలోచన చేస్తాయని ఫలితంగా ఆ ఎఫెక్ట్ ఉద్యోగుల మీద పడే ఛాన్స్ ఉందనే అభిప్రాయాలు వినిపిస్తున్నాయి.



# బిర్యానీని టిఫిన్‌గా పేర్కొన్న చాట్‌జిపిటి..

## నాదెళ్ల అభ్యంతరంతో సారీ!

**బెంగళూరు, జనవరి 5:** కృత్రిమ మేధతో చాట్‌బాట్ చాట్‌జిపిటి మరోసారి వార్తల్లోకెక్కింది. మైక్రోసాఫ్ట్ సిఇఒ, ఎగ్జిక్యూటివ్ చైర్మన్ సత్య నాదెళ్ల అడిగిన ఓ ప్రశ్నకు తప్పున సమాచారం ఇవ్వడం, దానిపట్ల ఆయన అభ్యంతరం చెప్పడంతో చివరికి సారీ చెప్పింది. అయితే చాట్‌జిపిటితో సంభాషణలో భాగంగా నాదెళ్ల దక్షిణ భారత్‌కు చెందిన ప్రముఖ అల్పాహారం గురించి ప్రశ్నించగా, ఇడ్లీ, దోశ వంటి పదార్థాలను చూపిస్తుందని ఆయన భావించారు. అయితే చాట్‌జిపిటి అనూహ్యంగా బిర్యానీని టిఫిన్గఆ పేర్కొనడంతో నాదెళ్ల అవాక్కయ్యారు. బిర్యానీని టిఫిన్‌గా పేర్కొనడం ద్వారా హైదరాబాద్‌కు చెందిన తన తెలివితేటలను అవమానించొద్దంటూ చాట్‌జిపిటికి నాదెళ్ల సూచించారు. ఆ తర్వాత ఈ విషయమై చాట్‌జిపిటి తనకు సారీ చెప్పినట్లు తెలిపారు. అనంతరం తన సంభాషణను కొనసాగించారు. ప్రస్తుతం భారత్ పర్యటనలో ఉన్న నాదెళ్ల బెంగళూరులో నిర్వహించిన టెక్నాలజీ సమ్మిట్‌లో మాట్లాడారు. ఈ సందర్భంగా ఎఐ, క్లౌడ్‌పై మాట్లాడుతూ చాట్‌జిపిటిని ప్రస్తావించారు. భారత్‌లో పెట్టుబడులకు మైక్రోసాఫ్ట్ కట్టుబడి ఉందని తెలిపారు.



# రూ.లక్ష కోట్లకు టైర్ల పరిశ్రమ టర్నోవర్

**న్యూఢిల్లీ, జనవరి 5:** రాబోయే మూడేళ్లలో భారత టైర్ల పరిశ్రమ రూ.లక్షల కోట్ల టర్నోవర్‌ను అధిగమిస్తుందని, ఇటీవల పరిశ్రమకు అందించిన కొత్త సామర్థ్యాల ద్వారా ఇది సాధ్యమవుతుందని ఆటోమోటివ్ టైర్ మానుఫాక్చరర్స్ అసోసియేషన్ తెలిపింది. గత మూడేళ్ల కాలంలో పరిశ్రమ రూ.35వేల కోట్ల పెట్టుబడులు పెట్టింది. ఈ నేపథ్యంలో పరిశ్రమ ప్రస్తుతం ఉన్న రూ.75 వేల కోట్ల టర్నోవర్ నుంచి మూడేళ్లలో రూ.లక్షల కోట్లకు చేరుకుంటుందని ఎటిఎంఎ చైర్మన్ సతీశ్ శర్మ అన్నారు. దేశీయ వాహన పరిశ్రమలో ఇప్పటికే టైర్ల డిమాండ్ కరోనా ముందు స్థాయికి చేరుకుంది. ఇటీవల ఎస్‌యువి అమ్మకాలు ఊపందుకోవడంతో పరిశ్రమలో ప్రీమియ మైజేషన్ వేగంగా జరుగుతోందని ఆయన వెల్లడించారు. రాబోయే సంవత్సరాల్లో అత్యంత వేగంగా అభివృద్ధి చెందనున్న ఆర్థిక వ్యవస్థలో పెరుగుతున్న డిమాండ్‌ను తీర్చేందుకు పరిశ్రమ కొత్త సామర్థ్యాలను జోడించనున్నట్లు పరిశ్రమ అసోసియేషన్ వెల్లడించింది. దేశంలో పుంజుకుంటున్న ఆర్థిక కార్యకలాపాలు, మౌలిక సదుపాయాల ద్వారా డిమాండ్ గణనీయంగా పెరుగుతుందని ఎటిఎంఎ అంచనా వేస్తోంది.



# ఆటోమొబైల్ రిటైల్ సేల్స్ అదుర్స్

**న్యూఢిల్లీ, జనవరి 5:** గతేడాది డిసెంబర్‌లో భారత వాహన పరిశ్రమ రిటైల్ విక్రయాలు 5శాతం క్షీణించాయని డీలర్ల సమాఖ్య ఫాడా గురువారం ప్రకటనలో తెలిపింది. యేడాదిప్రాతిపదికన మాత్రం రిటైల్ అమ్మకాలు పెరిగాయి. తాజా డేటాప్రకారం, గత నెలలో మొత్తం 16.2లక్షల యూనిట్ల అమ్మకాలు జరగ్గా, 2022 యేడాది మొత్తం అమ్మకాలు 15.28 శాతం పెరిగి 2.11 కోట్ల యూనిట్లకు చేరుకున్నాయని ఫెడరేషన్ ఆఫ్ ఆటోమొబైల్ డీలర్స్ అసోసియేషన్స్(ఫాడా) వెల్లడించింది. అంతకుముందు 2021లో మొత్తం 1.83 కోట్ల వాహనాలు విక్రయించబడ్డాయి. అయితే మొత్తం వాహనాల అమ్మకాలు కరోనా ముందు నాటి కంటే 10 శాతం తక్కువగానే ఉన్నాయని ఫాడా అధ్యక్షుడు మనీష్ రాజ్ అన్నారు. అధిక ద్రవ్యోల్బణం, యాజమాన్య ఖర్చులు పెరగడం, గ్రామీణ మార్కెట్ ఇంకా కోలుకోకపోవడం, ఈవీ అమ్మకాలు పెరగడం వల్ల 2022లో పరిశ్రమ ఎక్కువ సవాళ్లను ఎదుర్కొన్నదని ఆయన అభిప్రాయపడ్డారు. ద్విచక్ర వాహనాల రిటైల్ అమ్మకాలు 1.53 కోట్ల యూనిట్లతో 13.37 శాతం వృద్ధి చెందాయి. ప్యాసింజర్ వాహనాలు 16.35 శాతం పెరిగి 34,31,497 యూనిట్లతో ఇప్పటి వరకు అత్యధిక రిటైల్ అమ్మకాలను సాధించాయి. కమర్షియల్ వాహనాలు 31.97శాతం వృద్ధితో 8.65 లక్షల యూనిట్లు, ఈ విభాగంలో లైట్ సివి, భారీ సివి, బస్సులు, నిర్మాణ సామగ్రిత డిమాండ్‌తో పాటు ప్రభుత్వం మౌలిక రంగ అభివృద్ధికి మద్దతివ్వడంతో అధిక వృద్ధిని నమోదు చేసింది. త్రీవీలర్ వాహనాలు 71.47 శాతం పెరిగాయి.



Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., and printed at Sy No.658/A , NH-5, Ankireddy Palem, Guntur Dist-522005. Ph:2355939, 2512322(0863), 9848812526. RNI No : APTEL / 2004 / 13725, Editor : *Damerla Sai Baba, Postal Licence/AP/Vj/GTR/57/08-10 *Responsible for selection of News under the PRBAct. Regd.: No.H/SD/337/12-14